# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 22 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 224 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:36 AM , సూర్యాస్తమయం : 06:00 PM. దిన ఆనందాది యోగము : చత్ర యోగము, ఫలితము: స్త్రీ లాభము, మర్యాద మన్ననలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## పరస్పర విశ్వాసంపైనే భార్యాభర్తల బంధం

### సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,డిసెంబర్21(ప్రజాజ్యోతి): వివాహ బంధంపై సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. భార్యాభర్తల బంధం అనేది పరస్పర విశ్వాసంపై ఆధారపడి ఉంటుందని పేర్కొంది. తనకు విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్

మిగతా1 2లో..

## అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ షాక్

- ఎక్సైజ్ పాలసీలో కొత్తట్విస్ట్
- కేజ్రీవాల్ విచారణకు ఈడికి గవర్నర్‌కు అనుమతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ

మిగతా 2లో..

# మళ్లీ జీఎస్టీ బాదుడు..

## యూజ్డ్ కార్లపై జీఎస్టీ పెంపు!

- పాత కార్ల అమ్మకాలపై 18శాతం జీఎస్టీ బాదుడు
- పాప్‌కార్న్‌పై కొత్త పన్ను రేట్లు..!
- 1,500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ
- 1,500 నుండి రూ.10,000 వరకు వస్త్రాలపై 18% జీఎస్టీ
- 10,000 కంటే ఎక్కువ విలువైన బట్టలపై 28% జీఎస్టీ
- షూస్, వాచీలపై పన్ను రేటు 28%కి పెంచాలని సిఫార్సు
- ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ పై 5%కి జీఎస్టీ తగ్గించె యోచన
- సైకిళ్లు, క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీ 5%కి తగ్గించాలని సిఫార్సు
- ఈ ప్రొడక్ట్స్ పై పన్నుల్లో మార్పులు
- 148 పదార్థాలపై ప్రతిపాదిత మార్పులు
- పలు వస్తువులపై పెరగనున్న జీఎస్టీ
- బడ్జెట్‌పై కేంద్రం కసరత్తు..
- 2025-26 సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పన
- రాజస్థాన్‌లో నిర్మలా సీతారామన్ అధ్యక్షతన సమావేశం

న్యూఢిల్లీ,డిసెంబర్ 21(ప్రజాజ్యోతి): రాజస్థాన్‌లోని జైసల్మేర్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో బీమా ఉత్పత్తులకు జీఎస్టీ కి సంబంధించిన నిర్ణయంపై చర్చను వాయిదా వేశారు. అనంతరం పన్నుల ఫ్రేమ్ వర్క్ కు పలు అప్ డేట్స్ ను ప్రవేశపెట్టారు. 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో వివిధ రంగాలలో పన్ను రేట్లను సర్దుబాటు చేశారు. యూజ్డ్ కార్లు, ఎలక్ట్రిక్ వాహనాలపై చిన్న పెట్రోల్/డీజిల్ వాహనాలు, ఎలక్ట్రిక్ వాహనాలతో సహా పాత, ఉపయోగించిన కార్ల అమ్మకాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 18 శాతానికి పెంచడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది ఉప్పు, మసాలాలతో కూడిన పాప్ కార్న్ (అన్ ప్యాకేజ్డ్ అయితే) 5% జీఎస్టీని, ప్రీ-ప్యాకేజ్డ్ పాప్ కార్న్ పై 12% జీఎస్టీ,

మిగతా 12లో..





# ఆర్థిక విధ్వంసంతో అభివృద్ధికి పాతర

## పదేళ్ల పాలనలో వెయ్యేళ్ల సంపాదన

- అప్పలతో రాష్ట్రాన్ని దివాళాతీయించిన కేసీఆర్
- అబద్దాలతో ప్రజలను మోసం చేసిన కుటుంబం
- కాళేశ్వరం పేరుతో కూలేశ్వరం కట్టారు
- తెలంగాణ అభివృద్ధికి బిఆర్ఎస్ మోకాలడ్డు
- కొడంగల్‌ను అభివృద్ధి చేయడం తప్పా
- విద్య,వైద్య సౌకర్యాలు వారికి వద్దా
- రైతుభరోసాపై చర్చలో బిఆర్ఎస్‌ను కడిగేసిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్21(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా కొనసాగుతున్నాయి. రైతుబంధుపై చర్చ సందర్భంగా సిఎం రేవంత్ సహా, మంత్రులు, ఎమ్మెల్యేలు విపక్ష బిఆర్ఎస్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. పదేళ్ల పాలనతో బిఆర్ఎస్ తెలంగాణను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. తెలంగాణలో ఆర్థిక విధ్వంసం సృష్టించి,అభివృద్ధిని అడ్డుకున్న బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై సిఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఎందరో బలిదానాలతో ఇచ్చిన తెలంగాణను అప్పులకుప్పగా

మిగతా 12లో..

## రైతుబంధుపై వాడీవేడీ చర్చ

- కేటీఆర్ తీరుపై విరుచుకుపడ్డ అధికార ఎమ్మెల్యేలు
- పాలమూరును ఎండబెట్టిన ఘనులని జూపల్లి విమర్శలు
- అభివృద్ధి నిరూపిస్తే రాజానామాకు సిద్ధమని సవాల్
- రైతుబంధు ఇస్తే... అసలు చర్చఎందుకు..?
- గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది
- కొర్రీలతో రైతులకు కాంగ్రెస్ ఎగమానం పెట్టే కుట్ర
- రైతుబంధుపై అసత్య ప్రచారాలు
- రైతులు పచ్చబడుతుంటే.. కొందరి కళ్లు ఎర్రబారుతున్నయ్
- 24 గంటలు ఉచిత కరెంట్ ఇస్తే రాజీనామా చేస్తా
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్21(ప్రజాజ్యోతి): పాలమూరు ప్రాజెక్టులపై గత బిఆర్ఎస్ అబద్దాలుచెబుతోందని, ఒక్కరాకు నీరందించినట్లు నిరూపించినా రాజకీయ సన్యాసం తీసుకుంటానని మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు. అబద్దాలు చెప్పడంలో బిఆర్ఎస్ నేతలు ఆరితేరారరని మండిపడ్డారు. నిజాలు చెప్పడానికి ధైర్యం కావాలన్నారు. పాలమూరును ఎండబెట్టి ఇవ్వాళ్ల నీతులు చెబుతున్నారని అన్నారు. దమ్ముంటే నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని అన్నారు. రైతులను మోసం చేసి వారి గురించి మాట్లాడుతున్నారని అదికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా కెటిఆర్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు.

మిగతా 12లో..

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- అర్హులైన భూమి ఉన్న వారికే రైతుభరోసా
- సంక్రాంతి తరవాత రైతుభరోసా అమలుచేస్తాం
- గతంలోలా రాళ్లురప్పలకు, రోడ్లకు ఇవ్వలేం
- బిఆర్ఎస్ హయాంలో 22,600కోట్లు అనర్హులకు చెల్లింపు
- అసెంబ్లీలో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి
- రైతుభరోసాపై తుది నిర్ణయం తీసుకోలేదు
- స్వల్పకాలిక చర్చలో మంత్రి తుమ్మల వెల్లడి

## కువైట్.. ఓ మినీ ఇండియా

### ప్రవాస భారతీయుల సమావేశంలో ప్రధాని మోడీ

కువైట్,డిసెంబర్21(ప్రజాజ్యోతి): పశ్చిమాసియా దేశమైన కువైట్ లో ఇంత మంది భారతీయులను చూడటం చాలా ఆనందంగా ఉందని, ఇదో 'మినీ ఇండియా' లా కనిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. రెండు రోజుల కువైట్ పర్యటనకు వెళ్లిన ప్రధాని.. అక్కడి ప్రవాస భారతీయులతో నిర్వహించిన 'హలా మోదీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ అందరికీ భారత్ నుంచి ఇక్కడికి రావడానికి 4 గంటల సమయం పడితే.. ఓ భారత ప్రధాని ఇక్కడికి రావడానికి 4 దశాబ్దాల సమయం

మిగతా 12లో..



## ఇకముందు బెనిఫిట్ షోలు రద్దు

- టిక్కెట్ల పెంపు ప్రతిపాదనలు ఉపసంహరణ
- రేవతి కుటుంబాన్ని ఆదుకోని అల్లు అర్జున్
- ఆ కుటుంబానికి 25 ఆర్థికసాయం ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్,డిసెంబర్21 (ప్రజాజ్యోతి): సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.25 లక్షలు

మిగతా 2లో..

## రైతులపై మొసలికన్నీళ్లు ఆపాలి

- నిజంగానే వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి
- కేటీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ పాయల శంకర్

హైదరాబాద్,డిసెంబర్21(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కౌంటర్ ఇచ్చారు. బీజేపీ అంటే ఏమనుకుంటున్నావ్ కేటీఆర్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ గురించి మాట్లాడితే ఏమైందో తెలుసు కదా? అని వార్నింగ్ ఇచ్చారు. రైతు భరోసా

మిగతా 2లో..

## నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం

- తనపై ఆరోపణలన్నీ సత్యదూరం
- థియేటర్ నాకు గుడి లాంటిది
- అక్కడ ప్రమాదం జరగడం బాధగా ఉంది
- ఆరోజు జరిగిన ఘటన తెల్లారి తెలిసింది
- బాధిత కుటుంబానికి అండగా ఉన్నాం
- మీడియా సమావేశంలో అల్లు అర్జున్ వివరణ



హైదరాబాద్,డిసెంబర్21(ప్రజాజ్యోతి): థియేటర్ తనకు గుడిలాంటిదని, అక్కడ ప్రమాదం జరగడం నిజంగా బాధగా ఉందని సినీ నటుడు అల్లు అర్జున్ అన్నారు. పోలీసులు, అధికారులు అందరూ కష్టపడి పనిచేసినా, సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. అయితే ఈఘటనతో కుంగిపోయి, బాధిత కుటుంబానికి అండగా నిలిచినా.. తన వ్యక్తిత్వంపై దాడి జరిగిందని, అసత్య ప్రచారాలు సాగుతున్నాయని బాధను వ్యక్తం చేశారు. సిఎం అసెంబ్లీలో ప్రకటన చేసిన అనంతరం అల్లు అర్జున్ వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేశారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. అయితే తనపై చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవని తెలిపారు.

మిగతా 2లో..

## పుష్పా-2 ఘటన ఎంతో కలిచివేసింది

- సమాజం ఎటువైపు పోతుంది
- కనీసం మానవత్వం చూపని సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు
- హీరోలంటే తెరపైన కాదు.. నిజజీవితంలో చూపాలి
- హీరోలను అరెస్టు చేయకుండా ఏమైనా చట్టాలు ఉన్నాయా..?
- ఉంటే చెప్పండి.. అలా నడుచుకుంటాం
- తల్లి చనిపోయి.. కుమారుడు ఆస్పత్రిలో ఉంటే ఒక్కరూ చూడలేదు
- అసెంబ్లీలో భావోద్వేగానికి గురైన సీఎం రేవంత్‌రెడ్డి



నల్లగొండ, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి): కొన్నికొన్ని సంఘటనలు చూస్తే మనసు చలించిపోతుందని, అసలు సమాజం ఎటువైపు పోతుందని బాధేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి శనివారం జరిగిన అసెంబ్లీలో సమావేశంలో తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. అసెంబ్లీ సమావేశంలో భాగంగా పుష్పా-2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో జరిగిన ప్రస్తావన సందర్భంగా సీఎం

మిగతా 2లో..




# సంపాదకీయం

## ఇవిఎంలు కాదు.. అసలు సమస్య తెలుసుకోవాలి

ఇ.వి.ఎంలపై సుప్రీంకోర్టులో మరో వ్యాజ్యం దాఖలయింది. దీనిపై జనవరి 20వ తేదీతో ప్రారం భమయ్యే వారంలో విచారణ జరగనుంది. న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా ఆధ్వర్యంలోని బెంచ్ విచారణ జరుపుతుందని శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల ధర్మాసనం ప్రకటించింది. ఇదే తరహా ఉపశమనం కోరుతూ దాఖలైన పిటిషన్‌లను కోర్టు గతంలో తిరస్కరించిన విషయం తెలిసిందే. ఎన్నికల్లో తిరిగి బ్యాలెట్ పత్రాలను ప్రవేశపెట్టాలన్న పిటిషన్‌ను జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ఏప్రిల్‌లో తిరస్కరించిన సంగతి కూడా తెలిసిందే. మరోవైపు, ఎన్నికల విధానాలు, ఈవీఎంల స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రోసీజర్లలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు ఆరోపిస్తున్నాయి. వాస్తవానికి, ఎన్నికల్లో ఓడిపోయిన ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ ఈ అంశాన్ని తెరమీదకు తెస్తోంది. ఇటీవల హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా పరాజయం పాలైన తర్వాత కూడా అదే జరుగుతోంది. ఇ.వి.ఎం గురించి తన ఆందోళనా స్వరాన్ని పెంచింది. అయితే, ఎన్నికల సమగ్రతకు సంబంధించి ఈవీఎం అంశం ఒక్కటే లేదు. ఇంకా చాలా అంశాలున్నాయని కాంగ్రెస్ తెలుసుకోవాలి. వాటి పట్ల భారత ఎన్నికల సంఘం స్వచ్ఛంగా వుండాల్సిన అవసరముంది. వీటిపై మాట్లాడాల్సిన అవసరం చాలా ఉంది. వాస్తవానికి ఇ.వి.ఎం లను ఎలక్ట్రానిక్ ట్యాంపరింగ్ చేసే ముప్పు ఈ జాబితాలోకి రాదు. కాంగ్రెస్ ఓ తప్పుడు అంశంపై గొంతెత్తుతోంది. అది కూడా ఎంపిక చేసుకున్న అంశాలపైనే, అందులోనూ ఓడిపోయిన వాటిపైనే మాట్లాడుతోంది. ఇ.వి.ఎం లకు సంబంధించి అవకతవకల ముప్పు వుందని సూచించేలా పరోక్షంగా లేదా ముందుగానే ప్రోగ్రామింగ్ చేయడం ద్వారా ట్యాంపరింగ్ జరిగి వుంటుందన దానికి ఎలాంటి ఆధారాలు లేవని కాంగ్రెస్ నేతలే కొందరు బహిరంగంగా అభిప్రాయపడ్డారు. ఇద్దరు ప్రతిపక్ష నేతలు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ కూడా ఈ ఆరోపణలతో తమకు సంబంధం లేదని విడగొట్టుకున్నారు. ఇ.వి.ఎం లలో చాలా కచ్చితంగా, తెలివిగా అవకతవకలకు పాల్పడ్డారని భావించేందుకు వీల్లేదు. ఎందుకంటే, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించింది, మరికొన్ని రాష్ట్రాల్లో ఓడిపోయింది. కాబట్టి ఇక్కడ ఆ లాజిక్ పని చేయడం లేదు. ఇదంతా కాకపోయినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజారిటీని సాధించలేకపోయింది. పైగా, ఈ ఫలితాలన్నీ మరీ ముఖ్యంగా హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు సామాజిక, రాజకీయ సమీకరణలు ఎలా పనిచేసినవో సరిగానే వివరించాయి. ఇ.వి.ఎం లలో అవకతవకల గురించి పదే పదే లేవనెత్తడం ద్వారా ఎన్నికల సమగ్రతకు సంబంధించిన నిజమైన, తీవ్రమైన అంశాలు వెనక్కి పోతున్నాయి. ప్రతిపక్షాల పోలింగ్ ఏజెంట్లు లేని పోలింగ్ బూత్‌లలో, ఒక పార్టీ ఆధిపత్యమే వున్న చోట ఇ.వి.ఎం లను ఎత్తుకుపోవడానికి గల అవకాశాలనేవి వాటిలో ఒకటి. పోలింగ్ ముగిసే సమయంలో చాలా చోట్ల పెద్ద ఎత్తున ఓటింగ్ శాతం నమోదు కావడంపై ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో ఇది సందర్భోచితమైన అంశంగా వుంది. ఈ ధోరణిని ఎన్నికల కమిషన్ సంతృప్తికరమైన రీతిలో వివరించడం లేదు. దీనికి తోడు పెద్ద ఎత్తున ఓటర్ల పేర్లు నమోదు కావడం, తొలగించడమనేది కూడా ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోన్న ధోరణిగా వుంది. ఎన్నికల కమిషన్ దీన్ని పెద్దగా పట్టించుకోనట్లు కనిపిస్తోంది. ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్న ఢిల్లీలో, ముస్లిం ఓటర్ల పేర్లను ఎంపిక చేసి మరీ తొలగించినట్లు ఆరోపణలున్నాయి. యు.పి ఉప ఎన్నికల్లో, బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేస్తారని ఊహించిన ఓటర్లను నిలువరించేందుకు పోలీసులు పక్షపాతంతో వ్యవహరించడం వివాదాస్పదమైంది. ఇక ఎన్నికల షెడ్యూలు అనేది మరో తీవ్రమైన అంశం. ఎన్నికల కమిషన్ దీనిపై పారదర్శకంగా వ్యవహరించడం లేదు. దేశంలో, రాష్ట్రాల్లో ఒకేసారి ఎన్నికలను నిర్వహించేందుకు సమాయత్తమవుతున్న దేశం ఇటీవల మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను రెండు విడతలుగా నిర్వహించింది. దీనివల్ల లబ్ది పొందింది బిజెపి మాత్రమే. ఈ అంశాల్లో కొన్ని స్థానికమైనవి, మరికొన్ని బిజెపి, ప్రతిపక్షం మధ్య గల సామర్థ్య అంతరం భారీగా వుండడానికి సంబంధించినవి. మరికొన్ని ఎన్నికల కమిషన్ కోర్టులో వున్నవి. ఎన్నికల సమగ్రతకు సంబంధించిన వాస్తవిక అంశాలపై ప్రతిపక్షం దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం వుంది. అంతేకానీ ఇ.వి.ఎం లపై భయాలు ఈ వాస్తవిక అంశాలను మరుగుపరిచేవిగా వుండకూడదు.

# పుష్పా-2 ఘటన ఎంతో కలిచివేసింది

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడారు. పుష్పా-2కు సంబంధించి టిక్కెట ధరలు విషయంలో, బెన్‌ఫిట్ షోకు సంబంధించి ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని సీఎం గుర్తు చేశారు. కానీ బెన్‌ఫిట్ షోకు వస్తే జనం కిక్కిరిసి ఉంటారని, కనీసం జ్ఞానం లేకుండా లేకుండా, పోలీసులకు సరైన సమాచారం ఇవ్వకుండా థియేటర్‌కు రావడంతో ఒక మహిళ చనిపోవడంతోపాటు ఆమె కుమారుడు అపస్మార స్థితిలో ఉన్నాడని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా కనీసం చలనం కూడా లేకుండా అక్కడ ఉండి సినిమా చూస్తా అనడం దేనికి సంకేతమని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇంకా అక్కడే ఉంటే మరింత ప్రమాదం జరుగుతుందని సినీహీరో అల్లుఅర్జున్‌కు చెప్పిన పోలీసులు ఇప్పటికే ఒకరు చనిపోయారు, ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని చెప్పినా కూడా వెళ్లకుండా ఉండటంతో మీరు ఇక్కడే ఉంటే అరెస్టు చేయాల్సి వస్తుందని అనడంతో అప్పుడు వెళ్లిపోయారన్నారు. అది కూడా వెళ్లే సమయంలో ఓపెన్‌టాప్ జీపులో చేతులు బయటకు ఊపుతూ కనీసం ఎవరూ చనిపోయారు, ఎవరూ గాయాలు పాలయ్యారు అని చూడకుండా ఉండటం ఎంత వరకు సబబు అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.



ఇప్పటికీ ప్రమాదంలో గాయపడిన బాబు పరిస్థితి ఆందోళన కరంగా ఉందని కనీసం సినీ పెద్దలు కానీ, రాజకీయ ప్రముఖులు కానీ వెళ్ల లేదని ఇదా అధ్యక్ష మానవత్వం అంటే అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక్కరోజు జైలులో ఉన్నందుకు అల్లుఅర్జున్‌కు పదుల సంఖ్యలో పరామర్శలు, ప్రభుత్వంపైన విమర్శలు చేస్తున్నారని, అల్లుఅర్జున్ ఏమైనా గాయపడ్డారా..? ఏమైనా జరిగిందా..? అని నిలదీశారు. ఒక్క రోజు జైలులో ఉంటేనే మీకు అలా ఉంటే అక్కడ ఒకరి ప్రాణం పోవటంతో, ఏమీన తెలియని చిన్నారి కోమాలోకి వెళ్లిపోతే బాధ కలగదా అని అన్నారు. అల్లుఅర్జున్‌ను కావాలనే ప్రభుత్వం అరెస్టు చేసిందని పదేళ్లు పాలించిన ఒక నాయకుడు ట్విటర్‌లో ఇష్టం వచ్చినట్లు కామెంట్లు పెడుతున్నారని, సమాజం ఎటువైపు పోతుందని ఆయనకు కనీస మానవత్వం కూడా లేదా అని ప్రశ్నించారు. అదే మన ఇంట్లో ఇలాంటి ఘటన జరిగితే మనం ఊరుకుంటామా అని అన్నారు. మరీ అలాంటప్పుడు సినీ హీరోలను అరెస్టు చేయవద్దని ఏమైనా చట్టాలు ఉన్నాయా.. లేకపోతే చేయండి అధ్యక్షా.. అలానే చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఒకింత అసహనానికి లోనయ్యారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన చట్టం ప్రకారం పోలీసులు నడుచుకుంటారని వారు రాజకీయ నాయకులా.. సినీ హీరోలా అని చూడరని అన్నారు. నిజంగా హీరోలంటే తెరపైన కాదు.. నిజజీవితంలో ఎలా ఉండాలో చూపిస్తే వారిని ప్రేమిస్తే అభిమానులకు మేలు జరుగుతుందని ఆయన హితవు పలికారు. ఇప్పటికైనా అర్థంపర్థంలేని కామెంట్లు చేయకుండా కనీస మానవత్వాన్ని చాటుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

**ఇలాంటి ఘటనలు ఎవరూ హర్షించరు : అక్బరుద్దీన్**

సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనను మానవత్వం ఉన్న ఎవరూ హర్షించరని, దానికి బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ అన్నారు. మనకు పిల్లలు ఉన్నారని, ఇలాంటి ఘటనను తీవ్రంగా వ్యతిరేకించాల్సిందేనని అన్నారు. ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలుడు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని కోరుకున్నట్లు చెప్పారు. సినీ ప్రముఖులు కూడా ఆ బాలుడిని పరామర్శించకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఇంకా ఘటనకు బాధ్యులైన వారికే సానుభూతి పలకడం ఎంత వరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో ఎటువంటి సందేహాలు అవసరం లేదని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం

మొదటిపేజీ తరువాయి..

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై శనివారం సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా మాట్లాడారు. అల్లు అర్జున్‌ను థియేటర్‌కు రావొద్దని పోలీసులు చెప్పినా వినకుండా వచ్చారని అన్నారు. బాధిత కుటుంబాన్ని కనీసం ఏ ఒక్క సినీ ప్రముఖుడూ పరామర్శించలేదని మండిపడ్డారు. సీఎం వ్యాఖ్యల నేపథ్యంలో అల్లు అర్జున్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తన వ్యవహారశైలిపై వచ్చిన వార్తలను అల్లు అర్జున్ ఖండించారు. తన క్యారెక్టర్‌ను తక్కువ చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు.'నాపై చేసినవన్నీ తప్పుడు ఆరోపణలే. నేను ఎలాంటి ర్యాలీ చేయలేదు. థియేటర్‌కు కొద్ది దూరంలో నా కారు ఆగిపోయింది. కారు ముందుకు కదల్లేదు. చేయి చూపిస్తూ ముందుకు కదలండని పోలీసులు అంటేనే నేను బయటకు వచ్చి, చేతులు ఊపాను. థియేటర్ లోపలికి వచ్చిన తర్వాత ఏ పోలీస్ లోపలికి వచ్చిన జరిగిన సంఘటన గురించి చెప్పలేదు. థియేటర్ యాజమాన్యం వచ్చి, జనాలు ఎక్కువగా ఉన్నారని చెబితే, బయటకు వచ్చేశాను. తొక్కిసలాటలో మహిళ చనిపోయిన విషయం మరుసటి రోజు వరకూ తెలియదన్నారు. మహిళ చనిపోయిన ఘటన తెలిసి కూడా ఎలా వెళ్లిపోతాను? నాకూ పిల్లలు ఉన్నారు కదా. మరుసటి రోజు విషయం తెలిసిన తర్వాత బన్నీ వాసుకు ఫోన్ చేసి, ఆస్పత్రికి వెళ్లమని చెప్పాను. నేను కూడా బయలుదేరదామని సిద్ధమయ్యా. కానీ, నాపై కేసు నమోదు చేశారని బన్నీ వాసు చెప్పాడు. నా లీగల్ టీమ్ కూడా వద్దని వారించింది. అందుకే నేను ఆస్పత్రికి వెళ్లలేదని అన్నారు. గతంలో పలువురి హీరోల అభిమానులు చనిపోతే పరామర్శించడానికి వెళ్లాను. నా సొంత అభిమానులు చనిపోతే, వెళ్లి కలవనా? జరిగిన ఘటన విషయం తెలిసి షాక్‌లో ఉన్నా. అందుకే ఆలస్యంగా వీడియో పెట్టా. డబ్బులు అనేది ఇక్కడ విషయమే కాదు. చాలా ఈవెంట్లు పెట్టాలని అనుకున్నాం. ఈ ఘటన తర్వాత అన్నింటినీ రద్దు చేశాం. ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి స్పెషల్ అనుమతి తీసుకుని, మా నాన్నను వెళ్లమని చెప్పాను. అదీ కుదరదని అన్నారు. కుదిరితే సుకుమార్‌గారిని వెళ్లమని చెప్పారు. అదీ కాదన్నారు. నేను ఆ కుటుంబాన్ని పట్టించుకోవడం లేదని అందరూ ఆరోపిస్తున్నారు. కానీ, నా క్యారెక్టర్‌ను చాలా తక్కువ చేసి మాట్లాడుతున్నారు. ఇది మాత్రం మనసుకు తీసుకోలేకపోతున్నా. మీరు థియేటర్‌కు వచ్చి ఎంజాయ్ చేయాలని నేను సినిమాలు చేస్తున్నా. ఈ ఘటన విషయంలో బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి పెద్ద అమౌంట్ ఫిక్స్‌డ్ చేయాలని అనుకున్నాం. అవసరమైతే ఫిజియో థెరపీ చేయించాలని అనుకున్నాం. తెలుగువారు గర్వపడేలా సినిమా చేశానని అనుకుంటుంటే, మనల్ని మనం కిందకు లాక్కుంటున్నాం' 'నేనెవరినీ నిందించడానికి ఈ ప్రెస్ మీట్ పెట్టలేదు. మా సినిమాకు ప్రభుత్వం అన్ని రకాలుగా సపోర్ట్ చేసింది. అందుకు ధన్యవాదాలు. కానీ, నాపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారు. నా వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారు. 22 ఏళ్లుగా కష్టపడి సాధించిన నమ్మకం, గౌరవం ఒక రాత్రిలో పోగొట్టారు. అందుకు బాధగా ఉంది. అంతేగానీ, నాకు ఎవరిపైనా వ్యక్తిగతంగా కోపాలు లేవు. నాకు మానవత్వం లేదనడం సరికాదు. మళ్లీ మళ్లీ చెబుతున్నా, నా వ్యక్తిత్వంపై చేసిన ఆరోపణలన్నీ 100 శాతం అబద్ధం. ప్రస్తుతం న్యాయపరమైన చిక్కులు ఉన్నందున మీ ప్రశ్నలన్నింటికీ త్వరలోనే సమాధానం చెబుతా' అని అల్లు అర్జున్ అన్నారు. 'దయచేసి అర్థం చేసుకోండి. న్యాయపరమైన సమస్యలు ఎదురవుతాయనే ఉద్దేశంతోనే మీ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా అల్లు అర్జున్ వెళ్లిపోయారు. తాను చేసిన పాన్ ఇండియా మూవీని థియేటర్‌లో చూసుకుందామనే వెళ్లాడు. థియేటర్ వద్ద జరిగిన ఘటన తర్వాత మా ఇంట్లో పార్కులో ఓ మూలన కూర్చొని అదే ఆలోచనలో ఉన్నాడు. పలువురు సక్సెస్ సెలబ్రేషన్ చేస్తామని చెబుతున్నా, ఎక్కడికీ వెళ్లడం లేదు. ఒక అభిమాని కుటుంబం ఇలా అయిపోయిందని బాధపడుతున్నాడు. 22 సంవత్సరాలు కష్టపడి ఈ పేరు సంపాదించుకున్నదంతా ఒక రాత్రి, ఒక సినిమా, ఒక ప్రెస్‌మీట్‌లో రాలేదు. మూడు తరాలుగా మా కుటుంబం గురించి తెలుసు అన్నారు. అసెంబ్లీలో సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై హాట్ హాట్‌గా చర్చలు నడిచాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంధ్య థియేటర్ ఘటనలో అసలు ఏం జరిగిందనేది.. అసెంబ్లీలో వివరణ ఇచ్చారు. అంతేకాదు, సంధ్య థియేటర్ వద్ద అంత పెద్ద ఘటన జరిగి, ఓ తల్లి చనిపోయి, ఆ తల్లి కొడుకు హాస్పిటల్ ఉంటే ఒక్కరంటే ఒక్కరైనా పరామర్శకు రాలేదు. అల్లు అర్జున్ జైలు నుండి విడుదలగానే టాలీవుడ్ ఇండస్ట్రీ మొత్తం ఆయన ఇంట్లో వాలిపోయింది అంటూ సినిమా వాళ్లపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సినిమా వాళ్లు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు తీసుకుని వారి వ్యాపారాలు చేసుకోవచ్చు. కానీ ప్రేక్షకుల, అభిమానుల ప్రాణాలతో చెలగాటం ఆడితే మాత్రం సహించం అంటూ.. సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చిన నేపథ్యంలో.. అల్లు అర్జున్ మీడియా ముందుకు వచ్చారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- అర్హులైన భూమి ఉన్న వారికే రైతుభరోసా
- సంక్రాంతి తరవాత రైతుభరోసా అమలుచేస్తాం
- గతంలోలా రాళ్లూరప్పలకు, రోడ్లకు ఇవ్వలేం
- బిఆర్ఎస్ హయాంలో 22,600కోట్లు అనర్హులకు చెల్లింపు
- అసెంబ్లీలో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి
- రైతుభరోసాపై తుది నిర్ణయం తీసుకోలేదు
- **స్వల్పకాలిక చర్చలో మంత్రి తుమ్మల వెల్లడి**



హైదరాబాద్,డిసెంబర్21(ప్రజాజ్యోతి): రైతులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. గతంలో మాదిరిగా కాకుండా అర్హులైన రైతులందరికీ భరోసా కల్పిస్తామని ప్రకటించారు. రైతు భరోసా అమలు విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు వద్దన్నారు. రైతు భరోసా అంశంపై అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో ప్రేమ ఉందన్నారు. భూమి చుట్టూనే రైతు జీవితం, వారి కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్నారు. భూమినే నమ్ముకుని.. భూమినే అమ్మగా భావించి జీవనాధారం సాగిస్తున్నారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పెట్టుబడి సాయం కింద రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతోనే రైతు భరోసా తెస్తున్నామన్నారు. గత ప్రభుత్వం.. బీఆర్ఎస్ పార్టీ హయాంలో... సాగులో లేని భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రాళ్లు, రప్పలు, జాతీయ రహదారుల కింద పోయిన భూములు.. పరిశ్రమల్లోని భూములు ఇలాంటి వాటన్నింటికీ రైతు బంధు కింద.. అనర్హులకు కూడా డబ్బులు ఇచ్చారన్నారు. కేసీఆర్ హయాంలో 72 వేల కోట్లు రైతు బంధు కింద చెల్లిస్తే.. అందులో 22 వేల 606 కోట్ల రూపాయలు అనర్హులకే చెల్లించారన్నారు. ఈ 22 వేల 606 కోట్ల రూపాయలు బీఆర్ఎస్ పార్టీ నేతలు దోచుకున్నారన్నారు. ఇలాంటి తప్పిదాలు అన్నింటినీ సవరించి.. కొత్త విధానాలు రూపొందించి.. అర్హులకే రైతు బంధు సాయం అందించే విధంగా ప్రణాళిక రచిస్తున్నామన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత.. 2025 జనవరి నెలలో కొత్త విధివిధానాలతో రైతు బంధు నిధులు విడుదల చేస్తామన్నారు. నిజమైన రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. హైదరాబాద్ లో అసలు వ్యవసాయమే లేదని.. ఇలాంటి హైదరాబాద్ సిటీలోనూ రైతు బంధు కింద డబ్బులు దోచుకుని తిన్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులను ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.రైతు భరోసాపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని స్పష్టం చేశారు. 'రైతు సమాజాన్ని ఆదుకునేందుకు మా ప్రభుత్వం ముందు ఉంటుంది. గత ప్రభుత్వం రైతు బంధు అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చేందుకు ఈ పథకాన్ని తెచ్చారు. సాగులో లేని భూములకూ రైతుబంధు ఇచ్చారు. దీని ద్వారా రూ.22,600 కోట్ల ఆయాచిత లబ్ది చేకూర్చారు. రియల్ ఎస్టేట్, పారిశ్రామికవేత్తలకూ ఇచ్చారు. రాళ్లకు, గుట్టలకూ రైతుబంధు ఇద్దామా..?' అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రైతు భరోసా అమలు చేయడానికి సభ్యులంతా సలహాలు ఇవ్వాలని సీఎం కోరారు.

గత ప్రభుత్వం రైతు బంధు అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చేందుకు ఈ పథకాన్ని తెచ్చారు. సాగులో లేని భూములకూ రైతుబంధు ఇచ్చారు. దీని ద్వారా రూ.22,600 కోట్ల ఆయాచిత లబ్ది చేకూర్చారు. రియల్ ఎస్టేట్, పారిశ్రామికవేత్తలకూ ఇచ్చారు. రాళ్లకు, గుట్టలకూ రైతుబంధు ఇద్దామా..?' అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రైతు భరోసా అమలు చేయడానికి సభ్యులంతా సలహాలు ఇవ్వాలని సీఎం కోరారు.'జమీందార్లు, భూస్వాములకు రైతు బంధు ఇవ్వాలా..? మీరు ఇచ్చారు కాబట్టి.. మమ్మల్నీ రాళ్లు, గుట్టలకు రైతు బంధు ఇవ్వాలంటున్నారు. భారాసను ఆదర్శంగా తీసుకోవాలని అంటున్నారు. వారిని ఆదర్శంగా తీసుకుంటే మేం కూడా ప్రతిపక్షంలోనే ఉండేవాళ్లం. 2023లో అధికారం.. 2024లో డిపాజిట్లు కోల్పోయిన మీరు మాకు ఆదర్శం కాదు. నిజమైన లబ్ధిదారులకే అన్యాయం జరగకూడదు' అని సీఎం అన్నారు.రైతుల ఆత్మహత్యల్లో మహారాష్ట్ర తొలి స్థానంలో ఉంది. తెలంగాణ రెండో స్థానంలో ఉంది. భారాస పాలనలో 3 వేల మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల ఆత్మహత్యలు తగ్గించామని చెబుతున్నారు. అబద్దాలు చెప్పే సంఘానికి అధ్యక్షుడు అసెంబ్లీకి రాలేదు. ఆ సంఘానికి ఉపాధ్యక్షుడు అసెంబ్లీకి వచ్చారు' అని సీఎం ఎద్దేవా చేశారు. రైతు భరోసా పథకంపై వివిధ అంశాలను ఆయన వెల్లడించారు. రైతు భరోసా పై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని, ఇందిరాగాంధీకి ఉన్న చరిత్ర అందరికీ తెలుసునని అన్నారు. రైతు బందు ఉద్దేశం వ్యవసాయ పెట్టుబడికి సహాయం చేయడమని ఆయన అన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు పథకం కింద రూ. 72 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. అయితే, ఈ పథకంలో అనేక అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం కొనసాగించారు. కేసీఆర్ అనుభవం, నాయకత్వాన్ని మేము అంగీకరిస్తున్నాం.

కానీ, కొన్ని ముఖ్యమైన అంశాలను తెలుసుకోవాలని.. కేవలం గొప్పగా మాట్లాడటం కాదు, పేద రైతు వరకు ప్రభుత్వ పథకాలు అందించాలని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి తన నాయకత్వంలో రైతుల రుణమాఫీ చేయడం విధానాన్ని తెలిపారు. మేము రైతుల రుణమాఫీకి ముందుగానే చర్యలు తీసుకున్నామని, రైతులపై వడ్డీ భారం ఉండకూడదు కాబట్టి మేము ముందుగానే పని చేశామని ఆయన అన్నారు. ఆ తరువాత స్విస్ బ్యాంకులోని బిల్లులపై విమర్శలు గుప్పించిన ఆయన, రాజకీయ నాయకులు స్విస్ బ్యాంకుకు కూడా అప్పు ఇచ్చే స్థాయిలో ఉన్నారు. 8 వేల కోట్లు కూడా లేవని కేసీఆర్ సభలోనే చెప్పారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చివరగా, తెలంగాణ రాష్ట్రం ఆర్థిక పరిస్థితిపై కూడా మాట్లాడారు. రూ. 72 వేల కోట్లు అప్పులు చేసిన 16 మంది ముఖ్యమంత్రులు వాటి మీద పద్ధతి లేకుండా మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. 'మేం ఇచ్చిన నోట్‌లో రైతు భరోసాపై ఏమీ చెప్పలేదు. గత ప్రభుత్వంలో జరిగిన విధివిధానాలే సభ ముందు ఉంచాం. భారాస ఏది చెబితే.. అది అమలు చేయాలనే ఆలోచన వారికి ఉంది. ఏ పంటకు ఎంత ఇస్తామనేది ఇంకా నిర్ణయించలేదు. సభలో సభ్యుల సూచనల తర్వాతే నిర్ణయిస్తాం. పత్తి, చెరకుకు ఏం చేయాలనేది సభ్యులు చెబితే.. చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రైతుబంధులో కోతలు విధిస్తామని మేం చెప్పలేదు. ప్రజలు, సభ్యుల అభిప్రాయం ప్రకారం విధివిధానాలు నిర్ణయిస్తాం' అని తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు 7వరోజు ప్రారంభమయ్యాయి. ఉదయం శాసనసభ ప్రారంభం కాగా స్పీకర్ అనుమతితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చను ప్రారంభించారు.

రైతు భరోసా పక్రియపై సభ్యులు సలహాలు ఇవ్వాలని మంత్రి తుమ్మల కోరారు. రైతు భరోసాకు సంబంధించిన విధివిధానాలను సంక్రాంతి పండుగ నాటికి ఖరారు చేసి అనంతరం రైతు భరోసా చెల్లింపులు జరుపుతామని మంత్రి ప్రకటించారు. ఈ చర్చలో భాగంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ గత ప్రభుత్వం 2017-18లో రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చి సీజన్‌కు ఎకరాకు రూ.4వేలు రైతుల ఖాతాల్లో జమ చేసిందని, 2018-19లో ఈ మొత్తాన్ని రూ.5వేలకు పెంచామన్నారు. ఈ పథకంలో పేర్కొన్నట్లు భూమిని సాగుచేసే రైతులకు మాత్రమే ఇవ్వాలని, అయితే ఈ పథకం అమలులో చాలా తేడా ఉందన్నారు. దీనిని సక్రమంగా అమలు చేసేందుకు వివిధ నిధులను నిర్ణయించేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. పలువురు నిపుణులు, రైతుల సలహాలు, సూచనలు తీసుకుని ఈ కమిటీ విధివిధానాలను సిద్ధం చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం జనవరిలో అమలు చేయాలని భావించిన ఈ పథకానికి సంబంధించి సభలోని సభ్యుల అభిప్రాయాలను కూడా సేకరించి.. వీటన్నింటిని క్రోడీకరించి తుది విధివిధానాలు ఖరారు చేసి ప్రభుత్వం సిద్ధమైంది. రైతు బీమాను సంక్రాంతి నుంచి అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# కార్గిల్‌లో చొరబాట్లు గుర్తించిన గొర్రెల కాపరి

## పాక్ సైన్యాన్ని గుర్తించి ఆర్మీకి ఉప్పందించిన దేశభక్తుడు

## హఠాన్మరణం చెందిన గొర్రెల కాపారి తాషి నామ్‌గ్యాల్

శ్రీనగర్,డిసెంబర్21(ప్రజాజ్యోతి): కార్గిల్ యుద్ధానికి కారణమైన పాక్ చొరబాట్లను గుర్తించిన ఓ సామాన్య గొర్రెల కాపరి మృతి చెందాడు. సరిగ్గా పాతికేళ్ల క్రితం భారత్, పాకిస్థాన్ మధ్య భీకర యుద్ధం జరిగిన సంగతి తెలిసిందే. 1999లో జమ్మూకశ్మీర్‌లోని కార్గిల్ ఆక్రమణ కోసం పాక్ పన్నిన కుట్రను భారత సైన్యం భగ్నం చేసింది. మన దేశంలోకి చొచ్చుకొచ్చిన పాక్ బలగాలను చిత్తుగా ఓడించి తరిమికొట్టింది. ఈ యుద్ధంలో శత్రువుల చొరబాటును ముందుగా పసిగట్టి మన జవాన్లను అప్రమత్తం చేసిన సామాన్య గొర్రెల కాపారి తాషి నామ్‌గ్యాల్ కన్నుమూశారు. ఈ విషయాన్ని లేహ్‌లోని ఫైర్ అండ్ ఫ్యూరీ కార్ప్స్ వెల్లడించింది. 58 ఏళ్ల తాషి నామ్‌గ్యాల్ లద్దాఖ్‌లోని ఆర్యన్ వ్యాలీలో హఠాన్మరణం చెందినట్లు తెలిపింది. ఆయన మృతికి గల కారణాలు తెలియరాలేదు.

ఈ ఏడాది ఆరంభంలో కార్గిల్ విజయ్ దివస్‌కు 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ద్రాస్‌లో నిర్వహించిన వేడుకలకు తాషి హాజరయ్యారు. ఆయన మృతిపై సైన్యం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. 'ఓ దేశ భక్తుడిని కోల్పోయాం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి. 1999 ఆపరేషన్ విజయ్ సమయంలో ఆయన అందించిన సహకారం చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించి ఉంటుంది. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం' అని ్ ÷ర్ అండ్ ఫ్యూరీ కార్ప్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. 1999 మే 3వ తేదీన తాషి నామ్‌గ్యాల్ గొర్రెలు కాస్తుండగా ఓ గొర్రె తప్పిపోయింది. దాన్ని వెతుక్కుంటూ వెళ్లగా బటాలిక్ పర్వత ప్రాంతాల్లో చొరబాటుదారులు కన్పించారు. దీంతో వెంటనే ఆయన భారత సైన్యానికి ఉప్పందించారు. దీంతో అసలు వాళ్లెవరో తెలుసుకొనేందుకు భారత్ సైన్యం కెప్టెన్ సౌరభ్ కాలియా నేతృత్వంలోని ఓ పెట్రోలింగ్ పార్టీని మే5న అక్కడికి పంపింది. ఆ తర్వాత వేర్వేరు మార్గాల నుంచి ఆక్రమణదారులకు సమాచారం అందడం మొదలైంది. తొలుత భారత సైన్యం వారిని ఉగ్రవాదులుగా భావించింది. కానీ, వారు వాడుతున్న ఆయుధాలు, పోరాడుతున్న తీరు చూసి పాక్ సైనికులేనని ధ్రువీకరించుకున్నారు. అలా యుద్ధం మొదలైంది. కొన్ని నెలల పాటు కొనసాగిన ఈ యుద్ధంలో దాయాది చిత్తుగా ఓడిపోయింది. జులై 26న పాక్ సైన్యాన్ని తరిమికొట్టినట్లు ఇండియన్ ఆర్మీ ప్రకటించింది. దీంతో ఆ రోజును కార్గిల్ విజయ్ దివస్‌గా చేసుకుంటున్నాం.

# పరస్పర విశ్వాసంపైనే భార్యాభర్తల బంధం

మొదటిపేజీ తరువాయి..

చేస్తూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ జంట దాదాపు 20 ఏళ్లుగా దూరంగా ఉంటోంది. గతంలో వీరిద్దరికి విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ తీర్పు వెలువరించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించింది. తాజాగా ఈ కేసును పరిశీలించిన అత్యున్నత న్యాయస్థానం.. హైకోర్టు ఆదేశాలను సమర్థించింది. 'వివాహ బంధం అనేది పరస్పర విశ్వాసం, సహచర్యం, భాగస్వామ్య అనుభవాల పునాదులపై నిర్మితమై ఉంటుంది. ఈ కేసులో దంపతులు ఇవేమీ లేకుండా చాలా కాలంగా వేర్వేరుగా ఉంటున్నారు. ఇద్దరి మధ్య విరోధాలు కనిపిస్తున్న నేపథ్యంలో బంధాన్ని పునరుద్ధరించే అవకాశం లేదనేది స్పష్టమవుతోంది' అని పేర్కొంది.

# అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ షాక్

మొదటిపేజీ తరువాయి..

షాక్ తగిలింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీని విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అనుమతి ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసులో డిసెంబర్ 5న మాజీ సీఎంను విచారించేందుకు ఈడీ అనుమతి కోరగా.. అందుకు ఎల్జీ తాజాగా పర్మిషన్ ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ మేరకు ఎల్జీ కార్యాలయం శనివారం ప్రకటన విడుదల చేసినట్లు సదరు వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మార్చి 21న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఆయనను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం మే 10 నుంచి జూన్ 1 వరకు ఆయనకు తాత్కాలిక బెయిల్ మంజూరైంది. జూన్ 2న ఆయన మళ్లీ జైలులో లొంగిపోగా, జూన్ 20న ట్రయల్ కోర్టులో బెయిల్ దక్కింది. బెయిల్‌ను ఈడీ సవాల్ చేయడంతో జూన్ 25న హైకోర్టు బెయిల్ ఉత్తర్వులపై స్టే ఇచ్చింది. జూన్ 26న ఇదే కేసులో కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసింది. జులై 12న ఈడీ కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ సీబీఐ అప్పటికే అరెస్టు చేయడం వల్ల ఆయన జైలులోనే ఉండాల్సి వచ్చింది. ఇక సెప్టెంబర్ 13న సీబీఐ కేసులోనూ కేజ్రీకి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ దక్కడంతో ఆరునెలల పాటు జైలుజీవితం గడిపిన ఆయన చివరికి సెప్టెంబర్ 14వ తేదీన తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులోనే ఈడీ మరోసారి కేజ్రీవాల్‌ను విచారించేందుకు సిద్ధమవుతోంది.

# ఇకముందు బెనిఫిట్ షోలు రద్దు

మొదటిపేజీ తరువాయి..

అందించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ఇకపై సినిమా విడుదలకు ముందు రోజు ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవని స్పష్టం చేశారు. అలాంటివాటికి అనుమతులు ఇవ్వబోమని అన్నారు. టికెట్ల రేట్ల పెంపునకూ అనుమతివ్వబోమని పేర్కొన్నారు. తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి కుటుంబానికి పరిహారం ఇస్తామన్న హామీని అల్లు అర్జున్ నిలబెట్టుకోలేదన్నారు. శ్రీతేజ్ వైద్య చికిత్స కోసం అయ్యే ఖర్చును ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై విపక్ష ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ ప్రస్తావించగా సిఎం రేవంత్ తీవ్రంగా స్పందించారు.

# రైతులపై మొసలికన్నీళ్లు ఆపాలి

మొదటిపేజీ తరువాయి..

చర్చలో బీజేపీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. కో-ఆపరేటివ్ బ్యాంకులలో 65 నుంచి 70శాతం రుణమాఫీ కాలేదన్నారు. రెండు లక్షల రుణమాఫీ ఎప్పటి వరకు పూర్తి చేస్తుందీ స్పష్టం చేయాలన్నారు. రైతుల కాంగ్రెస్ పార్టీని నమ్మారు కాబట్టి అధికారం కట్టబెట్టారన్నారు. పది ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు రైతు బంధు ఇవ్వనంటే బాధేస్తుందన్నారు. 25 ఎకరాల కంటే ఎక్కువ ఉన్న రైతులు ఎక్కువగా ఉండరని తెలిపారు. నాయకులకు ఫామ్ హౌస్ లు ఉన్నాయన్నారు. చివరకు బీజేపీ వాళ్ల కూడా మాట్లాడుతున్నారని కేటీఆర్ అంటున్నారు. ఉమ్మడి పది జిల్లాలను పాలించిన మీకే అంత ఉంటే 750 జిల్లాలను పాలిస్తున్న మాకెంత ఉండాలి అని ప్రశ్నించారు. సభలో చిన్నచూపు చూసి మాట్లాడడం బాధ కలిగిస్తుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాటలు 2014కంటే ముందు ఈ రాష్ట్రంలో వ్యవసాయం, రైతులు లేనట్లుందన్నారు. భూమి శిస్తు మీదనే ఆధారపడి ఆ నాడు పాలన సాగేదన్నారు. రైతులకు కాంగ్రెస్, బీఆర్ఎస్ తాము చేసినం అంటే తాము చేసినమని చెప్పుకుంటున్నాయని తెలిపారు. రైతులకు కేంద్రం ఇచ్చిన సహాయాన్ని గత ప్రభుత్వం చెప్పలేదని అన్నారు. తెలంగాణలో కోటి ఇరువై లక్షల పత్తి కేంద్రం కొనుగోలు చేయకపోతే వేలాది మంది రైతులు ఇబ్బంది పడేవారన్నారు. రూ.8 లక్షల 50వేల సోయాబిన్ ను కేంద్రమే కొంటుందని తెలిపారు. జనవరిలో రైతు భరోసా ఇస్తామనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు ఉంది సంతోషం అన్నారు. హోటల్ లో టిఫిన్ చేస్తే టిప్పు ఇస్తాం.. రైతు పండించిన టమాటా కిలో పదిహేను అంటే పదికి ఇవ్వమని అడుగుతున్నామన్నారు. రైతులను అవమానిస్తున్నామన్నారు. రైతు బిడ్డలకు కార్పొరేట్ విద్యా సంస్థల్లో 90శాతం సబ్సిడీ ఇవ్వాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రిలో రైతులకు 90శాతం సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఆరోగ్య శ్రీ అంటే కార్పొరేట్ ఆసుపత్రులు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. వ్యవసాయ పొలాలకు రోడ్లు వేయండి అన్నారు. వర్షాకాలం లో పొలాలకు వెళ్లే పరిస్థితి లేదన్నారు. వ్యవసాయ పొలాలకు రోడ్లు వేసేందుకు వచ్చే బ్జడెట్ లో నిధులు కేటాయించాలని తెలిపారు. పది లక్షలతో రైతులు ఇళ్లు కట్టుకుంటామంటే బ్యాంకులకు గ్యారంటీ ఇచ్చే అవకాశం లేకుండా చూడాలన్నారు.

## గురుస్వామికి శాలువాతో సన్మానం...

బెజ్జూర్ డిసెంబర్ 21(ప్రజాజ్యోతి): మండలకేంద్రంలోశనివారం మిర్యాయల వెంకటరణమణ వారి యొక్క నివాసంలో జిల్లాల సుధాకర్ స్వామి18వసారిఅయ్యప్ప



మాల ధారణదరించినందుకు శాలువాతో సత్కరించారు . అయ్యప్పస్వామి కరుణాకటాక్షాలు అందరికి అందాలని గురుస్వామి కోరారు . అయ్యప్ప మాల వేయడం అంటే ఎన్నోజన్మల పణ్య ఫలితం అని అన్నారు.

## సైన్స్ ఎగ్జిబిషన్ నీ సందర్శించిన బిఆర్ఎస్ మైనార్టీ ప్రెసిడెంట్ అలీ భాయ్

బెల్లంపల్లి, డిసెంబర్ 21(ప్రజాజ్యోతి)



బెల్లంపల్లి పట్టణంలోని లోటస్ స్కూల్లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ని బిఆర్ఎస్ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అలీ భాయ్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు ఇలాంటి మంచి కార్యక్రమాలు పెట్టడం ఎంతో సంతోష కరమైన విషయం అని,వీటితో వాళ్లకి జనరల్ నాలెడ్జ్ తో,పాటు పలు విషయాలు తెలుస్తాయని,ఇలాంటి మంచి కార్యక్రమాలు విద్యార్థులకు నిర్వహించడం అభినందనీయమని తెలియజేశారు.వారి తో పాటు లోటస్ ప్రిన్సిపాల్ శేషు పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమాజానికి ఆదర్శ ప్రాయులు గాడగే బాబా, బీమాబాయి

వాంకిడి, డిసెంబర్21( ప్రజా జ్యోతి) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని సంత గాడగే బాబా, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తల్లి బీమా బాయి,వర్తమాన సమాజానికి కూడా ఎంతో ఆదర్శ ప్రాయులనీ భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు.శుక్రవారం వాంకిడి జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వించిన గడగె బాబా 68వ, బీమా భాయ్ య్ 128 వ వర్ధంతి సందర్భంగా పాల్గొని మాట్లాడారు. భారత సైన్యంలో సర్దార్ గ కొనసాగిన సత్పాల్ రాంజీ భార్య తన 14 వ సంతానం అంబేద్కర్ గా నీ భారతదేశానికి అందించిన గొప్ప తల్లి అని అన్నారు అదేవిధంగా తను బిక్ష యాటన చేస్తూ కూడా వర్యమాన సమాజం విద్యాభివృద్ధి చెందాలని ఆకాంక్షించి తను కూడా కట్టిన డబ్బులతో విద్యాలయాలను కట్టించిన మహనీయుడని పేర్కొన్నారు. రమేష్ డో%శీ%గడే చే పంచ శిల్



వందన సమర్పణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు హంసరాజ్ దుర్గే ,సమాజ అధ్యక్షులు విలాస్ కోబ్రగడే ,రాజేంద్రప్రసాద్, సిద్దార్థ యువజన సంఘం అధ్యక్షులు మహేష్,నాయకులు రా%శీ%టెంకే ప్రతాప్, జైపాల్ , సురేష్, దుర్గం మనోజ్,వివేక్,లడ్డు,స్వాగత్,జాడె రమేష్,పోచాలు,లాహను,అరుణ్ మహుల్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో మత్తు ప దార్థాలను పూర్తిగా అంతం చే యాలి

ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 21, (ప్రజా జ్యోతి) అదిలాబాద్ జిల్లాలోగంజాయి, తదితర నార్కోటిక్ మత్తు పదార్థాలను పూర్తిగా అంతం చేసే లా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబ ర్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఆధ్వ ర్యంలో సంబంధిత అధికారు లతో నార్కోటిక్-కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స మావేశంలో గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల బారిన ప్రజలు పడకుండా ప్రజల్లో అవ గాహన కార్యక్రమాలు చేపట్టా లని, సారథి కళాకారుల చే గ్రా మ గ్రామాన గంజాయి, పొగా కు, తదితర వాటి పైక్షేత్రస్థాయి లో విస్తృతంగా ప్రచారం చే యాలని అన్నారు. ఆయా శా ఖల కనుగుణంగా ప్రజల్లో సా రధి కళాకారులచే అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలి పారు. రవాణా, క్రయ విక్రయాలను నివారించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలన్నారు. ప్రభు త్వ, ప్రైవేట్ పాఠశాలల్లో డ్రగ్స్ నివారణ విషయం మీద వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహిం చి బహుమతులు అందజే యడం జరుగుతుందని, తరగ తుల వారీగా యాంటీ డ్రగ్స్ క మిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. బడికి రాని, బడి మానేసిన పిల్లల వివరాలు సేక రించి డ్రగ్స్ బారిన పడకుండా పిల్లలకు, తల్లిదండ్రులకు కౌన్సె లింగ్ ఇవ్వాలని, వ్యవసాయ క్షేత్రాల్లో గంజాయి పెంచకుండా రైతులకు అవగాహన కల్పించా లని, పాఠశాలల పరిసర ప్రాం తాల్లో మత్తు చాక్లెట్లు, ఇతర త్రా పదార్థాల రూపంలో డ్రగ్స్ విక్రయాలు జరగకుండా జాగ్ర త్తలు తీసుకోవాలని అన్నారు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం మాట్లా డుతూ జిల్లాలో గంజాయి అనే పదం వినపడకుండా గంజాయి పై ఉక్కు పాదం మోపాలని, అందుకు సంబంధిత అధికారు లు సమన్వయంతో జిల్లాలో గంజాయి ని అరికట్టేందుకు త మ వంతు కృషి చేయాలని ఆ న్నారు. ఈ సందర్భంగా ఈ ఏడాది 75 కేసులు నమోద య్యాయని, ఇప్పటి వరకు 987.425 కిలోల గాంజా పట్టు కొని, సుమారు 2 కోట్ల 31 లక్ష ల 31 వేల 750 విలువ గల గాంజ కేసులు నమోదు చేయ డం జరిగిందని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్ట ర్ శ్యామలా దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్, ట్రైనీ కలె క్టర్ అభిగ్యాన్, ఆర్ డి ఓ వినో ద్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మన బడిలో తెలంగాణ ఆహారోత్సవం

బెల్లంపల్లి, డిసెంబర్ 21(ప్రజాజ్యోతి)

ఆకేనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈ నెల శనివారం రోజున తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం సందర్భంగా నిర్వహిస్తున్న తెలంగాణ ఆహారోత్సవం లో పాల్గొన రండి అని పిల్లల తల్లితండ్రులను సమావేశానికి ప్రధానోపాధ్యాయురాలు ఆహ్వానించారు అనంతరం మీరు పిల్లల కోసం చేసే వంటకాలు పది మందితో పంచుకునే అవకాశం ఇది అని ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. మరియు పిల్లలకు పోషక విలువలతో కూడిన ఒక వంటకాన్ని తయారుచేసి పాఠశాలకు తీసుకురండి అని ముందు రోజునే ప్రధానోపాధ్యాయురాలు సమాచారం అందజేశారు అలాగే పిల్లలు తినే ఆహారంలో పౌష్టిక ఆహారం గురించి మాట్లాడండి తెలుసుకోండి అంటూ పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు.

పిల్లలకు పౌష్టిక ఆహార ప్రాముఖ్యత పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంలో గల ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు. ముందు రోజుగానే విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల చేత పలు రకాల పౌష్టికాహారాన్ని పాఠశాలకు తీసుకురమ్మని తెలిపారు మరియు ఈ పౌష్టికాహారంతో కూడిన పిండి పదార్థాలు ఫలాలు



చిరుధాన్యాలు పప్పుధాన్యాలు మరియు విటమిన్ ఏ అధికంగా ఉండే పండ్లు కూరగాయలు ఆకుకూరలు, ఎండిన పండ్లు మరియు విత్తనాలు, పాలు మరియు పాల ఉత్పత్తులు మాంసాహారం కోడిగుడ్లు సమతుల్య ఆహారంతో కూడిన తిను పదార్థాల కోసం పిల్లల యొక్క తల్లిదండ్రులకు సమావేశం ఏర్పాటు చేసి వారందరికీ వాటిలో ఉండే పోషకాల కోసం పిల్లలకు తల్లిదండ్రులకు తెలియజేశారు.

పలు రకాల వంటలతో పాఠశాలకు అనంతరం పలు రకాల వంటలతో కూడిన వంటకాలను విద్యార్థుల తల్లిదండ్రులతో తెప్పించి వాటిలో ఉండే పౌష్టిక పదార్థాల కోసం పిల్లల తల్లిదండ్రులతో చర్చించారు పౌష్టికాహారంతో కూడిన పదార్థాలు తినడం వల్ల పిల్లలలో ఎదుగుదలతో పాటు జ్ఞాపకశక్తి, అధికంగా ఉండి



పిల్లలు చురుకుగా తయారవుతారు అని తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జేరిపోతుల రాజేశ్వరి, ఉపాధ్యాయురాలు జ్యోతి, అంగన్వాడీ టీచర్ సాన పద్మ, ఆయా నరిగే శంకరమ్మ, తల్లిదండ్రులు లింగంపెల్లి లతిక రాజేష్, తోకల శ్యామల, తోటపల్లి సుజాత, కంపెల శ్వేత, సిద్ధం సత్యమ్మ, కుంటం బానక్క, అజ్గర్భీ, ఏల్పుల మల్లు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో ఘనంగా ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు

మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్ 21(ప్రజా జ్యోతి)

శ్రీనివాస రామానుజన్ సేవలు చాలా విశిష్టమైనవని భారతదేశ గర్వించదగ్గ గొప్ప గణిత శాస్త్రవేత్త అని పాఠశాల నిర్వాహకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. జిల్లాలోని స్థానిక బైపాస్ రోడ్ లో గల అల్ఫోర్స్ హై స్కూల్ (సీబీఎస్ఇ)) వేడుకగా శనివారం నిర్వహించినటువంటి జాతీయ గణిత దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు గణిత శాస్త్రం చాలా ముఖ్యమైనదని మరియు గణిత శాస్త్రం ద్వారా వారు వివిధ పోటీ పరీక్షలలో విజయాన్ని చాలా సులభంగా సాధించగలిగే అవకాశం ఉంటుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. ప్రతి విద్యార్థి గణిత శాస్త్రంలోని ప్రతి విషయాన్ని సమగ్రంగా, విశ్లేషణాత్మకంగా గ్రహించి సాధన చేసి, పట్టు సాధించి, విజయవకాశాలను మెరుగుపరచుకొని సమాజంలో అగ్రగామిగా కొనసాగాలని చెప్పారు.



చిన్ననాటి నుండే శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రం పట్ల మక్కువ పెంచుకోవడమే కాకుండా వాటిలో నైపుణ్యం పొంది అనేక మార్గదర్శక సూత్రాలను రూపొందించి నేటికీ ప్రపంచంలో వారి సూత్రాలను అమలుపరచడం వారి కృషికి నిదర్శనమని చెప్పారు. భారతదేశ ప్రభుత్వం వారు సేవలను గుర్తించి డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించి వారి సేవలకు గుర్తింపు ఇచ్చారని కొనియాడుతూ ప్రతి విద్యార్థి రామానుజన్ అడుగుజాడల్లో పయనించి ప్రతిభను



కనబరిచి అగ్రగామిగా ఉండాలని ఆకాంక్షించారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు చాలా ఆలోచింపచేసాయి. అదే విధంగా గణిత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏజిపి గా నియమితులైన అసిఫ్ అలీ ని ఘనంగా సన్మానం

నిర్మల్ అర్బన్ డిసెంబర్ 21 ( ప్రజాజ్యోతి ) ఖానాపూర్ కోర్టు ఏజిపి గా నియమితులైన



న్యాయవాది ఆసిఫ్ అలీ హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ ను కలుసుకుని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పటేల్ అసిఫ్ అలీ ని సన్మానించి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బాధ్యతలు పూర్తి బాధ్యతా యుతంగా నిర్వహించాలని తెలిపారు. ఇందులో న్యాయవాది కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ ఖాజా ఉన్నారు

## వార్షిక తనిఖీల్లో భాగంగా నేన్నాల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏసిపి

### రిసెప్షన్ రికార్డ్స్, స్టేషన్ పరిసరాలు పరిశీలన

బెల్లంపల్లి, డిసెంబర్ 21(ప్రజాజ్యోతి)

రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని నెన్నాల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన బెల్లంపల్లి ఏసిపి ఎ.రవికుమార్ , బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ తో కలిసి సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న ఏసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సిబ్బంది తో మాట్లాడివారు చేసే విధులు మరియు ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం జరిగింది. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ఈ ప్రాంతం ఉన్న మావోయిస్టుల, కుటుంబ సభ్యుల వివరాలు, సానుభూతి పరుల వివరాలు, ఇక్కడ ఉండే ప్రజల గురించి, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి లా అండ్ ఆర్డర్, పొలిటికల్ సమస్యలు, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీట్స్ వివరాలు ఎస్ఐ గారిని అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల సంబందించి ఎస్ఐ, సిబ్బంది గ్రామాలను సందర్శించి సమస్యాత్మక గ్రామాలు, ట్రబుల్ మంగర్స్ గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలి . పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి గ్రామాలలోని ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుంది అదేవిదంగా ప్రజల తో మంచి సత్సంబంధాలు ఏర్పరచుకుని ప్రతిష్ట మైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం జరిగింది అన్నారు. అధికారులు మరియు సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని, అక్రమ రవాణా పై పూర్తి నిఘా ఉంచి నియంత్రించాలని, ప్రతి గ్రామం



సందర్శించాలి, విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలి సూచించారు.

ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్, ఎస్ఐ ప్రసాద్ మరియు సిబ్బంది ఉన్నారు.ఖ

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన మార్కెట్ కమిటీ పాల కవర్గ కమిటీ కి సన్మానం

ఇచ్చోడ రూరల్ డిసెంబర్ 21, (ప్రజా జ్యోతి) నూతనంగా నియమించబడిన పిచ్చోడా మార్కెట్ కమిటీ పా లకవర్గం సభ్యులను శనివారం ఇచ్చోడ లోని కాంగ్రెస్ పార్టీ కా ర్యాలయంలో నాయకులు శా లువాలతో ఘనంగా సన్మానిం చారు.ఇచ్చోడ మండల కాంగ్రె స్ పార్టీ కార్యాలయం లో నూ తనంగా ప్రమాణ స్వీకారం చేసి న మా ర్కెట్ కమిటీ చైర్మన్ స త్యవతి కోటేశ్వర్, వైస్ చైర్మన్ చౌహన్ శేష రావు,డైరెక్టర్లు బైరి లచ్చన్న తుడసం గోవింద్ శ్యా మ్ రావు, సిడాం జ్యోతి రామ్, కొడప మారుతి, సిడాం గంగా ప్రసాద్, రాథోడ్ దూదిరామ్, పెందూర్ సుమలత,పురుక జంగుబాపు, అత్రం గంగారాం లను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘణంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఇచ్చోడ బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెం ట్ మైముద్ ఖాన్, రాష్ట్ర ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కొమరం కో టేష్, ఇచ్చోడ మండల అధ్య క్షులు కళ్లెం నారాయణ రెడ్డి, గుడిహత్నూర్ మండల అధ్య క్షులు కరుణాకర్, బోథ్ నియో జకవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తా ఫా, బోథ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరి లక్ష్మణ్, మైనార్టీ మండల చైర్మన్ అబ్దు ల్ రషీద్, ఇచ్చోడ టౌన్ అధ్య క్షులు విజయ్ సింగ్, మాజీ ఉ పసర్పంచ్ షేక్ మహబూబ్, శివ కాంత్, మునేశ్వర్ కోటేష్, లక్ష్మన్న, శంకర్,ఈశ్వర్, జహీర్ మిశ్రం రెడ్డి, తదితరులు పాల్గొ న్నారు.



## అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి.

నిర్మల్ అర్బన్ డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి )

ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

శనివారం కలెక్టరేట్ తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి ఆమె రెవెన్యూ, భూగర్భ జల, మైనింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతాలలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక త్రవ్వకాలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తహసీల్దారులు ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నూతన ఇండ్ల నిర్మాణ అనుమతులు పంచాయతీ కార్యదర్శుల ద్వారా మంజూరు చేసి ఆ నిర్మాణాలకు అవసరమగు ఇసుకకు పంచాయతీ కార్యదర్శుల ద్వారా అనుమతులు ఇప్పించాలన్నారు. ఇసుక



అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారులంతా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నీఘా ఉంచాలని తెలిపారు. రెవెన్యూ అధికారులు పోలీసు శాఖ వారి సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని తెలిపారు. ఇసుకతోపాటు మొరం అక్రమ రవాణా నూ పూర్తిస్థాయిలో



నిర్మూలించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో ఏడి మైన్స్ రవీందర్, డిపిఓ శ్రీనివాస్, నిర్మల్, బైంసా ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి లు, తహసిల్దార్ లు, భూగర్భ జల, మైనింగ్ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అమిత్ షా వ్యా ఖ్యలు బిజెపి నేతల అహం కా రంకు నిదర్శనం

### కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 21,( ప్రజా జ్యోతి)

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బీజేపీ నేతల అహంకారానికి నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రె స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బో రంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ పై అమిత్ షా చేసి న వ్యాఖ్యలు పై ఆదిలాబాద్ పార్లమెంటు ని యోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అత్రం సుగుణక్క, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీ వల రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసన గా ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అ మిత్ షా వ్యాఖ్యలను నిరసి స్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మా ట్లాడుతూ ఒక దేశ హోంమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి ఇలా మా



ట్లాడడం దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ ప్రజల మనోభావా లు తీవ్రంగా దెబ్బతీసినట్లేనని అన్నారు. దేశ చరిత్రలో భారత రాజ్యాంగానికి ఇది ఘోర అవ మానంగా నిలిచిపోతుందని అన్నారు. ఈ చేష్టతో మన రా జ్యాంగం మీద, మన జాతీయ జెండా మీద బీజేపీకి గౌరవం లే దని మరోసారి నిరూపితం అ య్యిందని అన్నారు. కేవలం పార్లమెంటులో అనుకోకుండా చేయి తాకినందుకే



రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు పెట్టి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభు త్వం అణిచివేసే ప్రయత్నం చే సిన ఇలాంటి చర్యలపై ప్రజలు రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. అంబే ద్కర్ నుఅవమానించినందుకు అమిత్ షా వెంటనే క్షమాపణ లు చెప్పాలని,మంత్రి పదవికి తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్య క్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్, మావ ల మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్, అంబేద్కర్ అసోసియే షన్ జిల్లా అధ్యక్షుడు భీం వా గ్మరే, శోభబాయి, యూత్ కాం గ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగరా జు, ముభారక్, నలిమెల నవీ న్, ఇర్ఫాన్, భరత్ వాగ్మరే, నా రాయణ షిండే, ఫెరోజ్ ఖాన్, నరసింహా చారి, అలీం, ఫైయా జ్, వాసీం, రంజిత్ , కిరణ్, వి శాల్, పరమేశ్వర్, అబ్దుల్లా, సంగీత్, ఖమర్, జుబేదా, సనా బాయి,సర్దార్,పొచ్చిరాం,ఫారుఖ్, జమిల్, షాను, అఫ్సర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ధర్నా

**అడ్డాకుల డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి).** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా శనివారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్



మండల అధ్యక్షులు మునగాల హనుమంతు కే. వి.పీ.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మునగాల బాలరాజు ఆధ్వర్యంలో అడ్డాకుల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామన్న, అంజన్ కుమార్, మోహన్, సురేష్ కుమార్, రామాంజనేయులు, నాగరాజు, వెంకటేష్, నాగరాజు, టోనీ, ఏసేపు, ప్రశాంత్, నాగ వర్ధన్, రామంజి, శ్రీకాంత్, ప్రశాంత్, వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల వివరాల సేకరణ

**జడ్చర్ల డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల నియోజకవర్గ పట్టణంలోని మున్సిపాలిటీ 19 వ వార్డులో శనివారం రోజు ఇందిరమ్మ ఇండ్ల వివరాలను అధికారులతో పాటు వార్డు ఇంచార్జ్ శ్రీశైలం అదేవిధంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహమ్మద్,అరవింద్,షబానా బేగం తో కలిసి వార్డు లొ పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల పర్యవేక్షణలో కమిటీ సభ్యులు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను నిర్వహిస్తున్నామని ఇండ్లు లేని వారిని ఏ ఒక్క నిరుపేదలకు అన్యాయం జరగకుండా సర్వే నిర్వహించి అర్హులైన వారికి వంద శాతం ఇందిరమ్మ ఇండ్లు వచ్చేటట్లు సర్వే నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను సర్వే నిర్వహిస్తున్న మని ప్రజల నుండి మంచి స్పందన వస్తుందన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయం దర్శించుకున్న జెడ్పీ సీఈవో

**గద్వాల డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**
జోగులాంబ గద్వాల జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి కాంతమ్మ శనివారం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు



నిర్వహించారు.ఆమెకు ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సీఈఓ కు స్వామివారి శేష వస్త్రం,చరిత్ర పుస్తకమును బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి,చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారమే విద్యార్థులకు వికాసం తోడ్పడుతుంది..

### ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్

**ప్రజాజ్యోతి డిసెంబర్ 21:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ ఆహారోత్సవం కార్యక్రమాన్ని పేరెంట్ టీచర్స్ మీటింగ్ యందు ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు పోషకాల పట్ల, విద్యార్థుల సామర్థ్యాల పట్ల, పరిశుభ్రత గురించి, క్రమశిక్షణ తదితర అంశాలపై సంపూర్ణంగా అవగాహన కల్పించి, బడి వాతావరణం, ఉపాధ్యాయుల






పనితీరు, విద్యాభివృద్ధి, మధ్యాహ్నం భోజనం, ఇంటి వద్ద తల్లిదండ్రుల పాత్ర తదితర అంశాలను అడిగి తెలుసుకుని తగు ప్రణాళికలు తయారు చేసుకోవాలని ప్రతి ఒక్కరూ భాధ్యులు కావాలని సూచించనైనది..తదనంతరం వంటగది, పరిసరాలు, బియ్యం, కూరగాయలు, పప్పు తదితర వంట సామగ్రిని పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని వంట కార్మికులకు సూచించనైనది. అదేవిధంగా 1నుండి 5వ తరగతి విద్యార్థులను తెలుగు( చదవడం, రాయడం, పద్యాలు), గణితం( చతుర్విధ ప్రక్రియలు, ఎక్కాలు, స్థానవిలువలు, కొలతలు) ఆంగ్లం చదవడం, రాయడం, ఆంగ్ల పద్యాలు, కథలు),పరిసరాల విజ్ఞానం(చదవడం, రాయడం, ప్రాజెక్ట్ వర్క్, ప్లాస్టిక్ రహిత సమాజం) యందు విద్యార్థుల సామర్థ్యాలను, వారి ప్రదర్శనలను పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థుల గురించి తల్లిదండ్రులకు వివరించనైనది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సాదు జయమ్మ హన్మంతు, ఉపాధ్యాయులు భారతి, రవి కుమార్, ఆస్మా నిషాత్, మధ్యాహ్న భోజన కార్మికులు పద్మమ్మ, నర్సమ్మ, చాంద్ బీ, సురేఖ, సర్వీస్ పర్సన్స్ సోఫీ, శివమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు బస్సణ్ణ, అంజప్ప, మారేప్ప, రమేష్, శాంతప్ప, మైబు, హైమద్, కతల్ బీ, రాధిక, తిమ్మన్న, సంతోష్, యంకప్ప, లక్ష్మీ, తిమ్మన్న, రామప్ప, తాయప్ప, హనుమంతు అశోక్ తదితరులు పాల్గొన్నారు

# గుర్లపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు భారీ అగ్ని ప్రమాదం

### -అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన రెండు గుడిసెలు
### -భారీగా నష్టం వాటిల్లడంతో రోదిస్తున్న బాధితులు

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):**
ప్రమాదవశాత్తు భారీగా అగ్నిప్రమాదం జరగడంతో రెండు పూరి గుడిసెలు పూర్తిగా దగ్ధమైన సంఘటన







శనివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో మఖ్తల్ మండలం గుర్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం గుర్లపల్లి గ్రామంలో పూరి గుడిసెలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరగడంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగి రెండు పూరి గుడిసెలు పూర్తిగా దగ్ధమయ్యాయి. అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన గుడిసెలలో ఉన్న బట్టలు,పప్పు, బియ్యం,వంట సామాన్లుతో పాటు 5 తులాల బంగారం,5 లక్షలకు పైగా నగదు మంటల్లో పూర్తిగా కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. గుర్లపల్లి గ్రామానికి చెందిన నందిగొండ్ల సందప్ప,మొగులప్ప అనే ఇద్దరి పూరి గుడిసెల్లో ఉదయం 8 గంటల ప్రాంతంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరగడంతో పెద్ద ఎత్తున దట్టమైన పొగలతో కూడిన మంటలు చెలరేగడంతో గ్రామ ప్రజలు అందుబాటులో ఉన్న నీటితో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా కూడా అందరూ చూస్తుండగానే రెండు పూరి గుడిసెలలో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడి గుడిసెలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ రెండు పూరి గుడిసెలలో జీవనం కొనసాగిస్తున్న రెండు కుటుంబాలు శనివారం ఉదయం ఇండ్లకు తాళం వేసి శ్రీ పడమటి ఆంజనేయస్వామి జాతర ఉత్సవాల సందర్భంగా జాతర ఉత్సవాలకు వెళ్లినట్లు తెలిపారు. శనివారం కావడంతో ఇంటి లోపల ఉన్న దేవుడి ఫొటోస్ ముందు దీపం వేసి జాతర ఉత్సవాలకు వెళ్ళినట్టు బాధ్యత కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలోనే ప్రమాదవశాత్తు పెద్ద ఎత్తున ఒక్కసారిగా గుడిసెలలో నుండి మంటలు చెలరేగి గుడిసెలు కాలిపోతున్నట్లు వారి బంధువులు ఫోన్ ద్వారా తెలిపారని విషయం తెలుసుకున్న రాము తిరిగి గ్రామానికి వెళ్లే లోపే భారీగా చెలరేగిన మంటల్లో రెండు గుడిసెలతోపాటు ఇండ్లలో ఉన్న 5 తులాల బంగారం, రెండు రోజుల క్రితం వారికి ఉన్న మేకలను అమ్మితే వచ్చిన 2 లక్షల రూపాయలు కలపి 5 లక్షలకు పైగా నగదుతో పాటు ఇంట్లో ఉన్న బట్టలు,పప్పు,బియ్యం,వంట సామాన్లు మంటల్లో పూర్తిగా దగ్ధమైనట్లు బాధ్యత కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామస్థులు ఇచ్చిన సమాచారం మేరకు మఖ్తల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మక్తల్ ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సంఘటనకు గల కారణాలను స్థానికంగా ఉన్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో రెండు గుడిసెలలో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణాన్నిష్టం జరగలేదు. అనంతరం ప్రమాదవశాత్తు జరిగినటువంటి అగ్నిప్రమాదంపై బాధ్యత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఎస్సై 2 ఆచారి తెలిపారు.

## విద్యార్థుల అభ్యున్నతి కోసమే తల్లిదండ్రుల సమావేశాలు: సీ.ఎం.ఓ బాలు యాదవ్

**అడ్డాకుల, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి)**
ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థుల అభివృద్ధి కోసమే ప్రతి నెల మూడో శనివారం తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహిస్తున్నామని, కమ్యూనిటీ మొబలైజింగ్ ఆఫీసర్ (సి.ఎం.ఓ)బాలు యాదవ్ అన్నారు. శనివారం అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుటకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నదని, ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. మట్టిలో మాణిక్యాల లాంటి గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రభుత్వ ఉపాధ్యాయులు చక్కగా తీర్చిదిద్దుతున్నారని, గ్రామీణ ప్రాంతాల నుండి మేధావులు పుట్టుకొస్తారని, ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రత్యేకత, ప్రతిభ దాగి ఉంటుందని, దానిని వెలికి తీసి ఉన్నత స్థాయికి చేర్చడమే ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల లక్ష్యమని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో తగ్గుతున్న విద్యార్థుల సంఖ్యను గ్రామస్తుల సహకారంతో పెంచాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. తల్లిదండ్రులు విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందజేయాలని, పాఠశాలలో నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని, పరిశుభ్రతను పాటించాలని సూచించారు. మాజీ ఎంపీపీ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ మంచి విజ్ఞానవంతులైన ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలలో పని చేస్తున్నారని, వారి సేవలను గ్రామస్తులు వినియోగించుకుని మన గ్రామ విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దుకుందామని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతినెల సమావేశానికి హాజరవుతున్న ఉత్తమ పేరెంట్స్ శ్రీనివాసులు, నరేష్ గౌడ్ లను సీ.ఎం.ఓ బాలు యాదవ్ శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో ప్రాథమిక పాఠశాల మన్నెంకొండ, రంజిత్ రెడ్డి, సలీం, కృష్ణయ్య, ఉపాధ్యాయులు జనార్దన్, జాకీర్ పాష, దొరబాబు, రవి



ప్రధానోపాధ్యా యులు వెంకటేష్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు రామలింగం, గ్రామ పెద్దలు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, అనిల్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అశ్రునయనాల మధ్య మాజీ ఎమ్మెల్యే మర్రి తండ్రి అంత్యక్రియలు

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తండ్రి మర్రి జంగి రెడ్డి(80) గత కొంతకాలంగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం 12 గంటలకు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఆయన పార్థివ దేహానికి సందర్శించ నిమిత్తం ఉదయము తిమ్మాజిపేట మండలం నేరెళ్లపల్లి వారి స్వగ్రామానికి తీసుకురాగానే కుటుంబ సభ్యులు, అభిమానుల రోదనలు మిన్నంటాయి. విషయం తెలుసుకున్న మాజీ టిఆర్ఎస్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రేడ్డి, శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ ఎంఎల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, ఆల





వెంకటేశ్వర రెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, అంజయ్య యాదవ్, నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, బీజేపీ నాయకులు దిలీపాచారి, ఇంటి వద్ద సందర్శించి పార్థివ దేహానికి ఘనంగా నివాళులర్పించి నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అంతిమయాత్రలో పెద్ద కొడుకైన మర్రి జనార్దన్ రెడ్డి ముందు నడవగా వేలాది మంది నాయకులు, ప్రజల మధ్యన అంతిమ యాత్ర సాగింది. కాగా అంతిమయాత్ర మర్రి సొంత వ్యవసాయ పొలంలో అంత్యక్రియలు జరిగాయి.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరించాలి

**కల్వకుర్తి డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):**
ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరు ఈ సర్వేకు సహకరించాలని మార్చాల గ్రామ పంచాయితీ కార్యదర్శి రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేదల



కోసం ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తులు పెట్టుకున్న లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి సర్వే నిర్వహిస్తున్నాము మాకు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు వారి వెంట గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ పోషక ఆహారాన్ని తప్పనిసరి తీసుకోవాలి

**జడ్చర్ల : డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి)**
తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం సందర్భంగా నిర్వహిస్తున్న తెలంగాణ పోషక ఆహారోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుగల్ లో పోషక విలువలతో కూడిన వంటకాల్ని స్వయంగా తల్లిదండ్రులు తయారుచేసిన పదార్థాలను విద్యార్థులు పాఠశాలకు



తీసుకువచ్చి ప్రదర్శన ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తెచ్చిన పౌష్టిక ఆహారాన్ని పరిశీలించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ప్రతిరోజు విద్యార్థులు మధ్యాహ్న భోజనంతో పాటు పౌష్టికాహారంలో భాగంగా చిరుధాన్యాలు ఆకుకూరలు సీజనల్ ఫ్రూట్స్ తప్పకుండా తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు ఉపాధ్యాయ బృందం షాహినా పర్వీన్ కృష్ణయ్య అమరేందర్ రెడ్డి ఉమాదేవి స్లీవా రెడ్డి అనసూయ అబ్దుల్ బారి కర్ణాకర్ శరణప్ప గోవర్ధన్ మల్లికార్జున్ తాహెర్ మదన్ మరి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈనెల 30వ తేదీన మహబుబ్ నగర్ జిల్లాలో ద్వితీయ మహాసభలను విజయవంతం చేద్దాం

### శంకర ప్రభాకర్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ పిలుపు
### స్మృతి వనంలో కరపత్రలను విడుదల
### కోటి ఆశలతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం

**గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 21:**
గద్వాల జిల్లా కేంద్రంలో శృతి వనం పార్క్ లో ఈనెల 30వ తేదీన మహబూబ్నగర్ జిల్లాలో జరగబోయే ప్రజాఫంట్ ద్వితీయ



మహాసభలను కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. అనంతరం ప్రజాఫ్రంట్ నాయకులు మాట్లాడుతూ,కొట్లాడి కోటి ఆశలతో తెలంగాణను సాధించుకున్నము తర్వాత ప్రజల ఆశలుఆకాంక్షాలన్నీ అడి ఆశలైన వేళ మలి దశ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోసిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ ప్రజాస్వామిక తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తెలంగాణ సమాజం ఏడు దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం చేసింది ఇప్పటికి చేస్తుంది.అమరుల త్యాగాలతో 1200 మంది విద్యార్థి యువకుల బలిదానాలతో భౌగోళిక తెలంగాణ రూపంలో అది నెరవేరింది.కానీ మొదటి నుండి తెలంగాణ ప్రజా ఫ్రంట్ దోపిడి ప్రజాస్వామిక తెలంగాణఖై మహనీయుల ఆశయం సాధనకై ప్రజల పక్షాన పోరాడుతుంది. మలిదశ తెలంగాణ ఉద్యమం 1990 లలో ప్రారంభమైనది. తెలంగాణ మేధావులు రచయితలు కవులు కళాకారులలో చర్చనీయాంశంగా కొనసాగుతున్న తెలంగాణ పదానికి 27 డిసెంబర్ 1997న ప్రజాస్వామిక తెలంగాణ డిక్లరేషన్ వరంగల్ గడ్డమీద ప్రజలు ప్రజాస్వామిక వాదులు వరంగల్ డిక్లరేషన్ స్ఫూర్తిదాయకంగా ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణకై మలిదశ తెలంగాణ ఉద్యమం తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తున్న సందర్భంలో ఆంధ్రావలస పాలకులు భయపడిపోయి ఉద్యమాన్ని ఆపాలని కుట్రలు పన్ని తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత. కనకాచారి.వనిపెంట వెంకటేశ్వర్లను.నరహంతకు కిరాయి మూకలతో నరికి హత్య చేశారు.ఈ క్రమంలోని ఎంతోమంది నికార్సైన తెలంగాణ ఉద్యమకారులను ఆంధ్ర పాలకులు బలి తీసుకున్నారు.అయినా ఉద్యమం ఆగలేదు. కామ్రేడ్ బెల్లీలలలితతో పాటు అనేకమంది అమరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ సకలజనుల సమ్మెలతో.మిలియన్ మార్చ్ ల తో తెలంగాణ ఊరు వాడ కదనరంగమై కదం తొక్కింది.దశాబ్దాల తెలంగాణ ప్రజాస్వామిక తెలంగాణ రాష్ట్ర సాధన కల ఇంకా మిగిలే ఉన్నది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సంకర ప్రభాకర్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్.మన్యంకొండ తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్.సుభాన్ పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గోపాల్.తెలంగాణ రైతాంగ సమితి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ఇక్బాల్.పాలమూరు అధ్యయన వేదిక నాగరాజు టీవీవీ మాజీ నాయకుడు. దళిత ఐక్యవేదిక సంఘం మోహన్.నాగర్ దొడ్డి వెంకట్ రాములు అఖిలపక్ష నాయకుడు.అబ్దుల్ బాబు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మహేష్ పౌర హక్కుల సంఘం సభ్యుడు హనుమంతు.అఖిలపక్ష నాయకుడు వీరబాబు. తెలంగాణ రైతు సంఘం తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుపనులను నాణ్యతగా చేపట్టాలి

### మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం

**కల్వకుర్తి డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):**
కల్వకుర్తి మున్సిపాలిటీలో 13 వార్డులు జరుగుతున్న సిసి రోడ్డు పనులను నాణ్యతగా చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం అన్నారు. మున్సిపాలిటీలోని 13 లో వార్డులో టి ఎఫ్ ఐ డి సి నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్



ఎడమ సత్యం పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కాంట్రాక్టర్ ను ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు తహేర్ అలీ, మజీద్, షకీల్, కాలనీవాసులు విశ్వనాథం, రామస్వామి,సోమనాథం, బుచ్చయ్య, శివ, వేణు, సిమ్మయ్య, తదితరులు ఉన్నారు

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారత ప్రజలకు ప్రజలకు క్షమాపణలుచెప్పాలి

✻ సిపిఎం



**పాలకుర్తి డిసెంబర్ 21( ప్రజాజ్యోతి)** జమిలి ఎన్నికల పేరు తో మరో సారి కుట్రలతో భారత పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న డిమాండ్ చేశారు శనివారం నియోజకవర్గం కేంద్రంలో రాజీవ్ చౌరస్తా లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హోం మంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా హోం మంత్రి అమిత్ షా మాట్లాడడం హాస్య ప్రదమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని సవరిస్తూ మన ధర్మాన్ని అమలు చేయడం కోసం బిజెపి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను బిజెపి కాలరాస్తుందని, అంబానీ అదానీలకు ఊడిగం చేస్తూ కార్పొరేట్ సేవ చేస్తున్నారని ఆరోపించారు. కుల మతాల మధ్య కొట్లాటలు సృష్టిస్తూ దేశ ఐక్యతను మంటగల్పున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పైన ప్రమాణం చేసి పదవి అనుభవించడం అలాంటి గొప్ప మహానుభావుని అవమానించడం అవహేళన చేయడం బిజెపి రాజనీతికి నిదర్శనం అన్నారు. ప్రజా సమస్యల ఏజెండాను పక్కదారి పట్టించే విధంగా పార్లమెంట్ సమావేశాల సమయాన్ని వృధా చేయడం సరైనది కాదని ఆయన హితువు పలికారు. కేంద్ర హోం శాఖ మంత్రి అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది అన్నగారిన ప్రజలకు జరిగిన అవమానం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, భూమా వెంకన్న, వేల్పుల కొమురయ్య, శివరాత్రి సోమయ్య, సిఐటియు నాయకులు ఎల్లయ్య, గడ్డం పరశురాములు, ఎడవెల్లి కుమార్, రాచర్ల రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా వెంటనే ఇవ్వాలి



**తొర్రూరు, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి )**రాష్ట్రంలోనిపంటలు పండిస్తున్న రైతాంగానికి రైతు భరోసా ఇస్తానని చేసిన హామీని నిలబెట్టుకోవాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం తొర్రూరు డివిజన్ అధ్యక్షులు ఉడుగుల రాములు అన్నారు. శనివారం తొర్రూరు లోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే రెట్టింపు రైతు భరోసాలు ఇస్తానని ఎన్నికలలో వాగ్దానం చేసే అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటలతో కాలయాపన చేస్తుందని అన్నారు. రైతాంగానికి యాసంగి పంటకు బ్యాంకులు రుణాలు ఇవ్వకుండా అనేక ఆంక్షలు విధిస్తున్నాయని ఆరోపించారు. విధి లేని పరిస్థితులలో ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అధిక రెడ్డికి అప్పులు తెచ్చుకుంటే సరైన పంట రాక వ్యవసాయాన్ని రైతులు వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఎకరానికి 5000 సహాయం చేస్తే నేటి ప్రభుత్వం సంవత్సరం గడిచిన రూపాయి కూడా రైతు ఇవ్వకపోవడం కాలయాపన చేయటం రైతాంగం పట్ల ప్రభుత్వ బాధ్యతారాహిత్యాన్ని తెలియజేస్తుందన్నారు. అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం తొర్రూరు డివిజన్ కార్యదర్శి జొక్కుల యాకయ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుఇంకా పూర్తి కాలేదని అన్నారు. సంచుల కొరత హమాలీల కొరత రవాణకు లారీల సమస్య ఉండటం వల్ల గత 15 రోజుల నుండి రైతాంగం కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారని అన్నారు. ప్రభుత్వ స్పందించకపోతే రైతాంగ సమస్యలపైపోరాటాన్ని తీవ్రతరం చేస్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ నాయకులు గద్దల వెంకటయ్య, గజ్జి యాకయ్య,దొడ్ల కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## గణితంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు



**తొర్రూరు, డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి )** మనిషి దైనందిన జీవితం గణితంతో ముడిపడి ఉందని, గణితంలో రానిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాములు తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు గణితం పై మక్కువ పెంచుకోవాలన్నారు. నిరంతరం సాధన చేస్తే గణితం సులభతరం అవుతుందన్నారు.లెక్కల్లో రాణిస్తే పోటీ పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించవచ్చు అన్నారు. గణితంలో నైపుణ్యం పెంపొందించుకుంటే ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఆ దిశగా విద్యార్థులు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రిన్సిపల్ సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శాంతి కుమార్, వాళ్యనాయక్. అంజుమ్ ఆరా. రజిత, వెంకన్న, విజయ్, శారద,రాధికతో పాటు ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బాలాజీ విద్యాసంస్థల్లో పట్టభద్రుల దినోత్సవం



**నర్సంపేట/ప్రజాజ్యోతి:** స్థానిక లక్ష్మీపల్లి శివారులోని బాలాజీ విద్యాసంస్థల్లో శనివారం(21.12.2024) నాడు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. ఏ రాజేంద్రప్రసాద్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల / సెక్రటరీ డాక్టర్. జి. రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. బాలాజీ విద్యాసంస్థల్లో వివిధ విభాగాల్లో 2020 నుండి 2024 పూర్తిచేసిన విద్యార్థిని విద్యార్థులకు డిగ్రీ పట్టాను అందజేయనున్నట్లు తెలిపారు.స్థానిక లకనే పెల్లి శివారులోని బాలాజీ విద్యాసంస్థల్లో ఘనంగా పట్టభద్రుల దినోత్సవం శనివారం (21.12.2024) ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి గెస్ట్ ఆఫ్ హానర్ గా నర్సంపేట గవర్నమెంట్ మెడికల్ కాలేజీ సూపరిండెంట్ డాక్టర్ బి. కిషన్, చీఫ్ గెస్ట్ గా టాస్క్ సి.ఈ.ఓ శ్రీకాంత్ సిన్హా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమమును ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. కిషన్ మాట్లాడుతూ. విద్యార్థులు అంకితభావంతో విద్యనభ్యసించినప్పుడే తల్లిదండ్రుల కలలను నిజం చేసిన వారవుతారని అన్నారు తద్వారా సమాజానికి ఉపయోగపడే గొప్ప వారిగా పేరు తెచ్చుకోగలరు అని అన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ సిన్హా మాట్లాడుతూ. ఐటి పరిశ్రమల్లో వస్తున్న నిరంతర మార్పులు, కృత్రిమ సుదా గురించి అధ్యాయనం చేయాలన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు నిష్ణాతులుగా తీర్చిదిద్దడంలో టాస్క్ ఎప్పుడు ముందంజలో ఉంటుందన్నారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. 21వ సంవత్సరంలో ప్రారంభమైన ప్రయాణంలో ఎంతోమంది విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దడంలో బాలాజీ విద్యాసంస్థలు ఎప్పుడు ముందు వరుసలో ఉంటాయన్నారు. తమకు తోడ్పాటు అందిస్తున్న టాస్క్ ఈడియు నెట్ సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదురైన తమ లక్ష్య సాధన మరువకూడదు అని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా బిట్స్ విద్యాసంస్థల సెక్రటరీ. డాక్టర్. జి. రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. కళాశాలలో వివిద అంశాలపై జరుగుతున్న పరిశోధన అంశాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా బిట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. హరిహరన్ మాట్లాడుతూ కళాశాల అధ్యాపక బృందం విప్రో వారిచే గుర్తించబడడం మరియు విప్రో వారి సహకారంతో ప్రాజెక్టు పూర్తి చేయడం గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎంబీఏ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎల్. సంపత్, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్. శ్యాంసుందర్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ భానురేఖ తమ కళాశాలల ప్రగతిని వివరించారు. అనంతరం 2024 సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాలు ప్రధానం చేశారు వివిధ విభాగాల్లో మొదటి స్థానం సాధించిన విద్యార్థులకు బంగారు, వెండి పథకాలను బహూకరించారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్. వి. నారాయణ, కళాశాల ఏ.ఓ ఎస్. సురేష్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్. ఫణీంద్ర , సహాయ సమన్వయకర్త జె. చైతన్య వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## చిరువ్యాపారులకు బిజెపి అండగా ఉంటుంది తొర్రూరు

**డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి )** తొర్రూరు పట్టణంలో స్థానిక మేన్ రోడ్డు లో గత 40 సంవత్సరాలనుండి ప్రధాన రహదారి ప్రక్కన గుమ్చిలు, డబ్బాలలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులను ఖాళీ చేయించేందుకు కొంత మంది వ్యక్తులు కుట్రలు పన్నుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని సంబంధిత డబ్బా వ్యాపారాలకు మద్దతుగా బిజెపి ఉంటుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం రోడ్డు వెడల్పులో సగం పైగా స్థలం కోల్పోయిన డబ్బాల వ్యాపార సముదాయాన్ని బిజెపి నాయకులు పరిశీలించారు. గత నలభై సంవత్సరాలనుండి వ్యాపారం చేసుకుంటున్న చిన్న వ్యాపారస్తులు వీధిన పడే దుస్థితి నెలకొందని అన్నారు. సుమారు 22 డబ్బాలు తొలగించే ప్రయత్నం ఎవరైనా చేస్తే బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.గత నలభై ఏళ్లు గా రెక్కాడితే కానీ డొక్కాడని పేదలు డబ్బాలను నమ్ముకొని తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు అని,ఈ డబ్బాలను తొలగిస్తే వారు సర్వం కోల్పోయి ఆ కుటుంబాలు రోడ్డున పడి వారి జీవితాలు ఛిద్రం అయ్యే దుస్థితి నెలకొంటుంది అని, ఎమ్మెల్యే గారు,స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి చిరు వ్యాపారులకు న్యాయం చేసి ఆదుకోవాలని లేని యెడల బీజేపీ నేతృత్వంలో ఉద్యమానికి స్వీకారం చుట్టి వారికి మద్దతుగా పోరాడుతామని, చిరు వ్యాపారులను బెదిరింపులకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య, బూత్ కమిటీ అధ్యక్షులు నడిగడ్డ సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రేమ పూర్వక వాతావరణంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలి



-వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, డిసెంబర్ 21 ( ప్రజాజ్యోతి) :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని శివునిపల్లిలో శనివారం అధికారికంగా నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకలలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎంపీ కావ్య మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదం, ఆ ప్రభు దీవెనల తోనే ఎంపీగా మీ ముందు ఉన్నానని అన్నారు. మీ అందరి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరారు. దేశంలో క్రిస్టియన్లపై బీజేపీ ప్రభుత్వం దాడులకు పాల్పడుతుందని ఆరోపించారు. మణిపూర్ మైనారిటీలపై జరుగుతున్న దాడులుపై కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు, మహిళలు అని చూడకుండా దాడులకు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా ఉండే క్రిస్టియన్ల దాడులు చేస్తున్నారని, దేశంలో ఎక్కడా ఇలాంటి సంఘటనలు జరగకూడదని అన్నారు. దేశంలో ఒక్కరికి స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని స్పష్టం చేశారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోమ్ మంత్రి రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ ని అవమానించడం సిగ్గుచేటని వెల్లడించారు. మన జీవితాలను నాశనం చేసే అధికారం ఎవరికీ లేదని అన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం సంతోషంగా ఉందని, క్రిస్టియన్ ప్రజలకు మరో సారి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావణ్య శిరీష్ రెడ్డి, క్రిస్టియన్ మత పెద్దలు బాల సోము, పాస్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెవిలో పూలతో నిరసన తెలిపిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, డిసెంబర్ 21 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కొరకు తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరవధిక సమ్మె శనివారం తో 12 వ రోజుకు చేరింది. అయినా ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎలాంటి సందేశాలు అందకపోవడానికి నిరసనగా నేడు సమగ్ర శిక్ష ఉద్యోగులు చెవిలో పూలు పెట్టుకుని మొకాళ్ళ నిలబడి నిరసన తెలియజేయడం జరిగిందని, తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెలో 12వ రోజు స్టేషన్ ఘనపూర్ మండల విద్యా వనరుల కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం స్టేషన్ ఘనపూర్ మండల బాధ్యులు గోరంట్ల యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష లో పని చేస్తున్న ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కొరకు గత 11 రోజులుగా నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నామని వాపోయారు. గత 18 సంవత్సరాల నుండి చాలి చాలని వేతనములతో, ఇక నైనా రెగ్యులర్ కాద అనే ఆశతో ఎదురు చూస్తున్నమని, ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప మా బ్రతుకులు మారడం లేదన్నారు. గత సంవత్సరం లో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో అప్పటి పీసీసీ చైర్మన్ మా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మీకు సరైన న్యాయం చేసి మిమ్ములను రెగ్యులరైజేషన్ చేస్తానని ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కావున వారు ఇచ్చిన హామీ నిలబెట్టుకుని మాకు న్యాయం చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులనందరిని రెగ్యులర్ చేయాలన్నారు. ప్రస్తుతం జరిగే అసెంబ్లీ సమావేశాలలో మాకు సరిఅయిన న్యాయం చేసేలా ప్రకటన చేయాలని, మాకు రెగ్యులర్ అయ్యే వరకు టెంట్ వదిలే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. నేడు జనగాం కలెక్టర్ కార్యాలయం ధర్నా చౌక్ దీక్ష శిబిరం వద్ద చెవిలో పూలతో మొకాళ్ళ పై నిలబడి తమ నిరసన తెలియజేశామని , ఇలా ప్రతి రోజూ ఒక వినూత్న పద్ధతిలో మా నిరసనలు కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూర్ రమేష్, కార్యదర్శి దయాకర్, కోశాధికారి రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, లవన్, తాటికొండ రమేష్, ఐలోని రవి, చంద్ర శేఖర్, రమణ కుమార్, స్వామి, మల్లి కార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి హైస్కూల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**నర్సంపేట/ప్రజాజ్యోతి** నర్సంపేట పట్టణంలోని స్థానిక గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ప్రముఖ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పిల్లలు సుమారుగా 150 గణిత శాస్త్ర మోడల్స్ మ్యాథమెటిక్స్ ఎక్స్పో లో భాగంగా ప్రదర్శించారు. వివిధ రకాల గణిత శాస్త్ర సూత్రాలు మరియు పరిశోధనలు తయారుచేసి అది ఉపయోగించే విధానంలను తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టును, మ్యాథమెటిక్స్ మోడల్స్ ప్రదర్శనలను నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో



పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పిల్లలందరికి రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలను వివరించి, గణిత శాస్త్రం సులువుగా నేర్చుకోవచ్చునని అలాగే రామానుజం అతి చిన్న వయసులో గొప్ప గణిత శాస్త్ర మేధావి అయిన విధానం గురించి పిల్లలకు వివరించడం జరిగింది. పిల్లలందరూ మరో రామానుజన్ లాగా తయారు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ , ఇంచార్జ్ రాధా గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పవన్, కృష్ణ ,బిక్షపతి, లతా, జ్యోతి, సమత, ఆరిఫా మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**తొర్రూరు, డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి )** తొర్రూర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి , కమిషనర్ పి శాంతి కుమార్ తో కలిసి ప్రప్రథమంగా మున్సిపాలిటీ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు మున్సిపల్ కార్యాలయాన్ని సుందరంగా అలంకరించి పాస్టర్స్ కృపాల్. నిరీక్షణ రావు తో కలసి ప్రత్యేక ప్రార్థనలు పాటలతో ఏసుక్రీస్తును ఆరాధిస్తూ ప్రత్యేక భజనలు చేశారు క్రిస్మస్ కేకులు కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు ఒకరికొకరు తెలియ జేసుకున్నారు. తొర్రూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రప్రథమంగా క్రిస్మస్ వేడుకలను జరపడం ఎంతో సంతోషంగా ఉందని పాస్టర్స్ అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్నామని తొలిసారిగా మున్సిపల్ కార్యాలయంలో చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాస రావు, కౌన్సిలర్లు గజానంద్, గుగులోత్ శంకర్, నాయకులు జై సింగ్, కర్నే నాగరాజు, పీర్ల జంపా, కో ఆప్షన్ సభ్యులు గుండాల ఏకాంత, మేనేజర్ కట్ట స్వామి, వార్డ్ ఆఫీసర్లు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యముకు ఉపయోగపడేది ధ్యానం



**మహాముత్తారం,డిసెంబర్ 21.** ప్రజాజ్యోతి ప్రతీ ఒక్కరి మానసిక,శారీరక ఆరోగ్యానికి ధ్యానం ఉపయోగ పడుతుందని ములుగుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవ రెడ్డి అన్నారు.ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో ప్రపంచ ధ్యాన దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ప్రాచీన కాలం నుండి మన దేశం యోగ,ధ్యానం ను పుట్టినిల్లు అని ఎలాంటి దీర్ఘ కాలిక వ్యాధులు కూడా ధ్యానంతో నయం అయిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు.ఏకాగ్రత,నిరంతరం ఉల్లాసంగా ఉత్సాహంగా వుండడానికి,మానవ సంబంధాలు మెరుగు పరచడానికి,మంచి అలవాట్లు పెంచడానికి ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు .బయాలజీ టీచర్ కామిడి సతీశ్ రెడ్డి విద్యార్థులచే వివిధ రకాల ధ్యాన పద్ధతులు నేర్పించారు. ప్రతీ ఒక్కరూ నిత్యం పది నిమిషాలు పాటు మూడు సార్లు ధ్యానం చేస్తే ఆరోగ్యం మన చేతుల్లో వుంటుందని అన్నారు. జీవితం లో పెరుగుతున్న ఒత్తిడి,హింస,మానసిక వికాసముకు ధ్యానం ఉపకరిస్తుందని అన్నారు.ఉపాద్యాయులు చంద్ర కల,యాదగిరి,సుధాకర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## లహరి పాఠశాలలో ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు

✻ కరస్పాండెంట్ రవిచంద్ర



**రాయపర్తి డిసెంబర్ 21 ప్రజా జ్యోతి.** రాయపర్తి మండల కేంద్రంలోని లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తు గణిత దినోత్సవ వేడుకలను పాఠశాల లో నిర్వహించామని పాఠశాల కరస్పాండెంట్ రవిచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాలు పురస్కరించుకొని మందస్తుగా గణిత దినోత్సవ వేడుకలను పాఠశాలలో నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. విద్యార్థులు గణితం అంకెల రూపంలో కూర్చున్నారు. గణిత గుర్తులను చార్ట రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేతన్ రామానుజన్ గా, ఆయేషా, మహేష్ ,రాజేశ్వరి, అకిత, నీది శ్రీ ,వరుణ్, ఖచ్చిత వర్గములుగా, నక్షత్ర, అక్షయ, దివ్య, భిన్న ము లుగా, ఐశ్వర్య ,సింధూర, లక్ష్య, స్థాన విలువ పట్టికలుగా, సహస్ర, యస్మితాదేవి, గుణకార రూపాలుగా, దేవంశ్, ఆఫీస్ బాషా, సరి సంఖ్యలు, బేసి సంఖ్యలుగా, ఆరోహణ అవరోహణ సంఖ్యలుగా విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఉమారాణి, ఉపాధ్యాయులు సబితా ,స్వాతి, భాగ్యలక్ష్మి, స్వాతి, స్రవంతి ,అనురాధ ,స్వాతి, అన్నపూర్ణ ,జ్యోతి,స్వర్ణలత, జరిన తదితరులు పాల్గొన్నారు.

## సిటిజన్ క్లబ్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**నర్సంపేట/ప్రజాజ్యోతి:** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న క్రిస్మస్ ఫీస్ట్ 2024 లో భాగంగా ఈరోజు 21-12-2024న నర్సంపేట్ అసెంబ్లీ నియోజక వర్గములోని సిటిజెన్స్ క్లబ్, నర్సంపేటలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించనైనది.ఈ సందర్భంగా క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను స్మరించుకొని, కేక్ కట్ చేయడం జరిగింది. విశ్వాసులకు భోజనము ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమానికిఅడిషనల్ కలెక్టర్ జి. సంధ్య రాణి,మండల స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, ఆర్..డి.వో. నర్సంపేట్ ఉమారాణి, జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, టి. రమేష్ , తహసిల్దార్, నర్సంపేట్ విశ్వ ప్రసాద్, నర్సంపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్. శ్రీనివాస్, మునిసిపల్ కౌన్సిలర్లు, నర్సంపేట చర్చుల పాస్టర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కోమటిరెడ్డి బ్రదర్స్ కు అన్యాయం

- కోమటిరెడ్డి సీఎం కావచ్చు
- రేవంత్ రెడ్డి కన్నా వెయ్యిరెట్ల బలం కలిగిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు
- రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బ్రదర్స్ ఆర్ ఆర్ టాక్స్ వసూలు
- కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రజాశాంతి పార్టీలో చేరాలి
- నల్లగొండ జిల్లాకు వీరు చేసిందేమీ లేదు
- రోడ్లు భవనాల శాఖ మంత్రి సొంత జిల్లాలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి
- దేవరకొండ నుంచి నల్లగొండకు ప్రయాణం చేస్తే వీరి పాలన ఎలా ఉందో అర్థమవుతుంది.
- గత పాలకులు శంకుస్థాపన చేసిన వాటిని ప్రారంభించి మేమే చేశామని గఫ్ఫాలు కొడుతున్నారు
- నల్లగొండను దత్తత తీసుకుంటానన్న కేసీఆర్ కనుమరుగయ్యారు
- కేటీఆర్ తప్పులు చెస్తే అరెస్టు చేయాలి, రాజకీయ కక్షతో కాదు
- గతంలో వందల మంది తప్పు చేశారు
- రేవంత్ రెడ్డి వారిని ఎందుకు అరెస్ట్ చేయించడం లేదు
- ఆర్ కృష్ణయ్య లాంటి నేత బీజేపీ కీ సపోర్ట్ చేయడం బాధాకరం
- సర్పంచ్ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ తరపున బరిలో యువ అభ్యర్థులు
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు మా పార్టీకి మద్దతు ఇవ్వాలి

ప్రజాశాంతి పార్టీ చీఫ్ డాక్టర్ కే ఏ పాల్

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
కాంగ్రెస్ పార్టీలో కోమటిరెడ్డి బ్రదర్స్ కు అన్యాయం.. కోమటిరెడ్డి సీఎం కావచ్చు.. అని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షులు డాక్టర్ కే ఏ పాల్ పేర్కొన్నారు. గత పాలకులు, ప్రస్తుత పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారని పాల్ ఆరోపించారు. శనివారం నల్గొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీఎం కాగల వ్యక్తి అని.. కానీ కాంగ్రెస్ పార్టీలో కోమటిరెడ్డి బ్రదర్స్ కు అన్యాయం జరుగుతోందని పాల్ అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ తన వెంట వస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బ్రదర్స్ ఆర్ ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రజాశాంతి పార్టీలో చేరాలని, కోమటిరెడ్డి బ్రదర్స్ రేవంత్ రెడ్డి కన్నా వెయ్యిరెట్ల బలం కలిగిన సీనియర్ కాంగ్రెస్ నాయకులని తెలిపారు. ఒక బ్రదర్ సీఎం క్యాండిడేట్ అయితే తమ్ముడు హోమ్ మినిస్టర్ క్యాండిడేట్ కలిగిన వాళ్లని, ఇంత బలం ఉన్నా గాని నల్లగొండ జిల్లాకు వీరు చేసిందేమీ లేదని ఆరోపించారు.
రోడ్లు భవనాల శాఖ మంత్రి సొంత జిల్లాలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, దేవరకొండ నుంచి నల్లగొండ రోడ్డు మార్గం ప్రయాణం చేస్తే చాలు వీరి పాలన ఎలా ఉందో ప్రజలకు తెలిసిపోతుందన్నారు. గత ప్రభుత్వాలు శంకుస్థాపన చేసిన వాటిని ప్రారంభం చేసి మేమే చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం గప్పాలు కొడుతోందని ఆరోపించారు.
నల్లగొండ దత్తత తీసుకుంటా అన్న కేసీఆర్ కనుమరుగైపోయాడన్నారు. కేటీఆర్ తప్పులు చెస్తే అరెస్టు చేయాలని, కానీ రాజకీయ కక్షతో కాదని పాల్ చెప్పారు. అంతకంటే ముందు వందల మంది తప్పులు చేసిన వారు, మోసం చేసిన వారు ఉన్నారని, వాళ్ళను రేవంత్ రెడ్డి ఎందుకు అరెస్ట్ చేయడం లేదని కే ఏ పాల్ ప్రశ్నించారు. ఆర్ కృష్ణయ్య లాంటి మంచి నేత కూడా బీజేపీ కీ సపోర్ట్ చేయడం బాధాకరమని పాల్ అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు తన పార్టీకి మద్దతు ఇవ్వాలని కేఏ పాల్ పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక తెలంగాణ ప్రభుత్వం లక్ష కోట్ల అప్పు చేసిందని తెలిపారు. ఆర్ఆర్ టాక్స్ కట్టని వారి బిల్డింగులు హైడ్రా పేరుతో 432 బిల్డింగులు కూల్చారని, పర్మిషన్లు ఇచ్చిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను, ఇంజనీర్లను, ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. నల్గొండ లో ఔటర్ రింగ్ రోడ్డు మాటల్లోనే గాని చేతల్లో లేదని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రం నుండి ఐదు శాతం ఉన్న రెడ్డిలు 12సార్లు ముఖ్య మంత్రి పదవులు అనుభవించారని, 60 శాతం ఉన్న బీసీలు ఆంధ్ర, తెలంగాణలో ఒక్క బీసీ ముఖ్యమంత్రి కాలేదని తెలిపారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు ఒకటేనని, బీసీలపై ప్రేమ ఉంటే బిసి ముఖ్యమంత్రిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిదులు, కోమటి రెడ్డి బ్రదర్స్ అందరూ రాజీనామా చేసి ప్రజాశాంతి పార్టీలో చేరితే కచ్చితంగా గెలుస్తారని వారికి కూడా తెలుసు అని.. వారికి రాజకీయ అనుభవం ఉందని కే ఏ పాల్ తెలిపారు. వంద శాతం అభివృద్ధి తాను చేసి చూపిస్తానని, అప్పులు కూడా తీరుస్తానన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ వీరిద్దరి వల్ల అభివృద్ధి కాదని ప్రజలకు తెలిసిపోయిందని, గ్రామాల్లో బిజెపి పార్టీ నామమాత్రం గానే ఉందని, అందుకే ఈ పార్టీలను గుడ్ బై చెప్పి వచ్చే స్థానిక ఎన్నికలలో బీసీ మద్దతు పార్టీగా ప్రజాశాంతి పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ తరపున యువ అభ్యర్థులను బరిలో దింపుతున్నామని, ఈసారి సర్పంచ్ ఎన్నికలా గెలిచేవారు తమ పార్టీలోకి రావాలని, తద్వారా ఊర్లను అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. తెలంగాణను బంగారు తెలంగాణగా మారుస్తానని, ఈసారి తెలంగాణలో బీసీ పాలన రావాలి అని కోరుకుంటున్నానని, ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు 2, 3 వేలు ఇచ్చి ఓటర్లను గొర్రెలుగా తయారు చేస్తున్నారని ఆరోపించారు. మోహన్ బాబు తో మాట్లాడించి మీడియాతో క్షమాపణలు చెప్పించానని, మీడియా మిత్రులకు ఏ సమస్య ఉన్నా తాను అండగా ఉంటానని తెలిపారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి గురు శిష్యులని ఎవరి పాలన బాగుందంటే ఎవరు మర్డర్ బాగా చేశారని అడిగినట్లుందని ఎద్దేవా చేశారు. కాగా ప్రెస్ మీట్ అనంతరం ప్రెస్ క్లబ్ కు మొదటిసారి విచ్చేసిన డాక్టర్ కేఏ పాల్ కు నల్లగొండ ప్రెస్ క్లబ్ తరఫున జ్ఞాపిక అందజేశారు.




## బ్రాహ్మణ వెల్లముల ప్రాజెక్టు ఎడమ కాలువ పనులను 25 లోపు పూర్తిస్థాయిలో మొదలుపెట్టాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి


**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
బ్రాహ్మణ వెల్లముల ప్రాజెక్టు కింద ఎడమ కాలువ పనులను ఈనెల 25 లోపు పూర్తిస్థాయిలో మొదలుపెట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆమె నల్గొండ ఆర్డిఓ కార్యాలయంలో రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులతో బ్రాహ్మణ వెల్లేముల ఎడమ



కాలువ పనులపై సమీక్ష నిర్వహించారు. ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం కింద కాలువల నిర్మాణానికి ఇదివరకే రాష్ట్ర ప్రభుత్వం 32 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని, ఇందులో భాగంగా ప్రత్యేకించి బ్రాహ్మణ వెల్లేముల లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ పనులు మొదలు పెట్టాలన్నారు. ఈ కాలువ వెళ్లే గ్రామాల రైతుల నుండి సేకరించిన భూములకు సంబంధించిన పాసుబుక్కులు, ఇతర ధ్రువపత్రాలు, అక్విటేన్స్ లను సేకరించి ఈనెల 25 లోపు పూర్తిస్థాయిలో కాలువ పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు డిప్యూటీ ఇంజనీర్ విఠలేశ్వర్, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## డిఇఓ పై చర్యలకు విద్యాశాఖా సెక్రటరీని ఆదేశించిన రాష్ట్ర మహిళా కమిషన్

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
నల్లగొండ డిఇఓ బొల్లారం బిక్షపతి భార్య గత నెల 21వ తేదీన మరొక మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని ముగ్గురు పిల్లల జన్మకు కారణమయ్యాడని తెలుసుకొని అతని ఇంటి వద్ద ఆందోళనకు దిగింది. ఈ విషయంపై అదే రోజు నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో తన భర్త అయిన నల్గొండ డిఇఓ బిక్షపతి పై ఫిర్యాదు చేసింది. డీఈవో మొదటి భార్య బొల్లారం మాధవి ఇచ్చిన ఫిర్యాదు పై నల్లగొండ టూ టౌన్ పోలీసులు ఎలాంటి కేసు పెట్టకపోవడంతో జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేసింది. విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి విషయాన్ని వెల్లడించింది. అయినా ఎలాంటి పురోగతి లేకపోవడంతో రాష్ట్ర మహిళా కమిషన్ ను నవంబర్ 27న సంప్రదించి ఫిర్యాదు చేసింది.


TELANGANA STATE COMMISSION FOR WOMEN
HYDERABAD
TGSCW

To
The Secretary Government
Education Department
Government of Telangana
TS Secretariat, Adarsh Nagar
Hyderabad - 500022

Petition No. 619/NLG/TGSCW/2024, Dt.20.12.2024

Sub: TGSCW – Smt. Bollaram Madhavi, W/o. Bollaram Bikshapathi, Nalgonda District – Against her husband Bikshapathi regarding bigamy – Enquiry – Necessary Action – Report called for – Reg.

Ref: Petition of Smt. Bollaram Madhavi, dt.27.11.2024 at TGSCW, Hyderabad.

It is to inform that, Smt. Bollaram Madhavi, W/o. Bollaram Bikshapathi, Nalgonda District has filed a petition before Telangana State Commission for Women, against her husband Bikshapathi regarding bigamy.

In this regard, it is requested to conduct enquiry, take necessary action and send compliance report to the Commission at the earliest.

Encl. Copy of the petition

మహిళా కమిషన్ ఆదేశాల మేరకు బొల్లారం మాధవి శనివారం కమిషన్ ముందు హాజరై తన గోడును వెల్లబోసుకుంది. స్పందించిన మహిళా కమిషన్ డీఈవో వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శిని ఆదేశిస్తూ సమగ్రమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, ఏమి చర్యలు తీసుకున్నారో ఆ రిపోర్టును తమకు పంపాలని మహిళా కమిషన్ విద్యాశాఖ కార్యదర్శిని ఆదేశించింది.

## మానవ హక్కులను కల్పించిన అసలైన దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను

**తుంగతుర్తి,డిసెంబర్ 2,(ప్రజాజ్యోతీ):**
భారతదేశానికి గొప్ప మహోన్నతమైన పేరు తెచ్చి, సామాజిక,రాజకీయ,ఆర్థిక, సాంస్కృతిక, రంగాలలో జాతి నిర్మాణం కోసం పాటుపడి, ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి, తద్వారా మిమ్ములను చట్టసభల్లో కి పంపించిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యసభలో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించడం భారతజాతి మొత్తాన్ని అవమానించడమే అని ఆరోపించాడు. భారతదేశంలో ఉన్న భిన్న భాషలు, మతాలు, సామాజిక ఆర్థిక స్థితిగతులు అన్నీ మనుగడ సాగించాలంటే స్వేచ్ఛాయుత పరిస్థితిలో ప్రజాస్వామ్యం ఉండాలని స్వతంత్ర భారతావనికి గొప్ప రాజ్యాంగాన్ని ఏర్పరిచి, లౌకిక ప్రజాస్వామిక దేశంగా తీర్చిదిద్దిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. భారతదేశంలో అనేక హక్కులు కల్పించినప్పటికీ వివక్ష కు లోనయ్యే పీడితులు, పేదలు, బడుగు బలహీన వర్గాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పదేపదే స్మరించడం వారికి అతనే దైవం, అతనే దేవుడుగానె భావించే వర్గాలని అని గుర్తు చేస్తూ చనిపోయిన తర్వాత మిమ్మల్ని స్వర్గానికి తీసుకు వెళ్లటం మీ దేవుళ్ళకు ఫ్యాషన్ అయితే...మేము బ్రతికుండగానే మాకు సకల సౌకర్యాలు కల్పించిన మా దేవుడు అయినా అంబేద్కర్ అంటే ఫ్యాషన్. అందుకే మాకు అంబేద్కర్ అంటే ప్రాణం ఆయనంటే మాకు ఫ్యాషన్ ఆయనే మా దేవుడు అని స్పష్టం చేస్తూ..ఈ సందర్భంగా అమిత్ షా భారతజాతి మొత్తానికి బే షరత్ గా గా క్షమాపణ చెప్పాలని, ఆయనను కేంద్ర మంత్రి పదవి నుంచి వెంటనే భర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## యుత్ కాంగ్రెస్ అధ్యక్షునికి సన్మానం

**చిట్యాల (డిసెంబర్ 21) ప్రజాజ్యోతి**
నూతనంగా యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు గా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ఏనుగు రఘుమారెడ్డి వెలిమినేడు గ్రామశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చిర్రగోని శ్రీశైలం, మాజీ అధ్యక్షులు కొంపెల్లి వెంకట్ రెడ్డి, చీమల వీరేశం, టేకుల అంజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అంతటి సత్తయ్య,ఉపాధ్యక్షులు పగిళ్ల యాదయ్య, జనగాం సత్తయ్య సహాయ కార్యదర్శి తాటికొండ సత్యనారాయణ,మాజీ గుడి చైర్మన్ గోలి గణేష్, మాజీ %ూవీజ% డైరెక్టర్ చింతకింది వెంకటేష్,అరూరి నర్సింహ్మా,ఏనుగు సుధాకర్ రెడ్డి,ఖాజాపాషా,ఏనుగు బుచ్చిరెడ్డి, మేడగోని సత్తయ్య,కూరాకుల సురేష్,పబ్బు గిరిప్రసాద్,గోలి మహేష్,చిర్రగోని నర్సింహ్మా,నాతి బిక్షపతి,నాతి స్వామి, సుర్కంటి మోహన్ రెడ్డి,పల్లె మల్లేష్,ముడుపు యాదిరెడ్డి,వీరమల్ల మల్లేష్,కూరాకుల సుధీర్, మంకాల శ్రీను,బైకాని మహేష్,గుండెగోని మల్లేష్,వెన్నపూసల శ్రీశైలం, కంచుకొమ్ముల దయాకర్,బుట్టి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా రాజీనామా చేయాలి

సిపిఎం మండల కార్యదర్శి యాకుబ్

**గరిడేపల్లి,డిసెంబర్ 21(ప్రజా జ్యోతి):**
అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా రాజీనామా చేయాలని సిపిఎం మండల కార్యదర్శి యాకుబ్ డిమాండ్



చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో జై భీమ్ షెడ్యూల్ కులాల డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజల భవిష్యత్తు కోసం తన ప్రాణాన్ని కూడా త్యాగం చేసి దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహా మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. గుజరాత్ నుంచి 2010 లో స్వార్థ రాజకీయాలకు పోయి రెండు సంవత్సరాలు బహిష్కరణ చేయబడిన వ్యక్తి కేంద్ర మంత్రి అమిత్ షా అని అలాంటి వ్యక్తి రాజ్యాంగ నిర్మాత అందించిన రాజ్యాంగం ద్వారా కేంద్రమంత్రి అయి మంగళవారం పార్లమెంట్ లో అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. తక్షణమే అమిత్ షా పార్లమెంట్ లో ఉన్న



అంబేద్కర్ విగ్రహం పాదాలకి నమస్కరించి క్షమాపణ కోరి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జీలకర్ర రామస్వామి,జర్నలిస్ట్ బరిగెల విజయకుమార్,నకిరేకంటి రవి పిట్ట నరసయ్య,ఆలంపల్లి శేఖర్,అంబటి బిక్షం,పిట్ట రామకృష్ణ,సారెడ్డి సైదిరెడ్డి, మచ్చ గురేష్,పిట్ట నాగార్జున, గూడెపు లక్ష్మయ్య,బొల్లెపల్లి శ్రీనివాస్,విజయ్,పిట్ట రామంజి పిట్ట చిట్టిబాబు,మచ్చ విష్ణు, ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

-ప్రతి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలి...
-మృతుల కుటుంబాలను పరామర్శించిన దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్..

**దేవరకొండ, డిసెంబర్ 21(ప్రజా జ్యోతి )**
దేవరకొండలోని పెద్ద దర్గా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతులు మహ్మద్ హాజీమియా , నబీనా,అబ్దుల్ ఖాదర్ కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బిఆర్ఎస్





పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మృతుల మహ్మద్ హాజీమియా , నబీనా,అబ్దుల్ ఖాదర్ కుటుంబాలను మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......ప్రతి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలి ఆయన డిమాండ్.వారి మరణం బాధాకరమని ఆయన అన్నారు.వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బొడ్డు గోపాల్ గౌడ్, రమావత్ తులిసిరాం,సయ్యద్, మైబెల్లి,ఆఫ్రోజ్, బాబా,రియజ్,తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య సేవలు ఉపయోగించుకోవాలి : డాక్టర్ లక్ష్మీప్రసన్న

**నడిగూడెం, డిసెంబర్ 21, ప్రజా జ్యోతి:**
నడిగూడెం మండల కేంద్రంలోని పల్లె దవాఖానాలో అందుబాటులో



ఉన్న ఆరోగ్య సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు. శనివారం నడిగూడెంలోని పల్లె దవాఖానాలో జరిగిన జన ఆరోగ్య సమితి సమావేశంలో ఆమె మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా పల్లె దవాఖానలో 12 రకాల వైద్య సేవలు అందిస్తున్నామని ప్రజలు ఉపయోగించుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, బాలికల పాఠశాల హెచ్ఎం కరుణ,హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఆశాలు సైదా, లక్ష్మి, శ్రీలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు స్వర్ణ కుమారి, కొండలమ్మ సవిత, కవిత, శకుంతల , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి సహకరించాలి : హెచ్ఎం

**నడిగూడెం, డిసెంబర్ 21, ప్రజా జ్యోతి:**
విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణ కోరారు. పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశమును శనివారం నిర్వహించారు. సమావేశంలో ఆహారోత్సవం పై, పాఠశాల అభివృద్ధి పై పేరెంట్స్ కంపెనీ సభ్యులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## రైతులకు అండగా మన ఎమ్మెల్యే

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్

**తుంగతుర్తి, డిసెంబర్ 21,(ప్రజా జ్యోతి):**
రైతులకు అన్ని రకాలుగా మన ఎమ్మెల్యే మందుల సామెల్ అండగా ఉంటున్నారని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు. తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామ సాయం చెరువు కింద సుమారు 60 నుండి 70



ఎకరాలు సాగు ఉండగా విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న రైతన్నల కష్టాలు చూసి మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ మిట్టగడుపుల అనూఖ్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు మండల సామెల్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి స్వతాగ రైతు అయిన ఎమ్మెల్యే రూ.2.50 లక్షల విలువైన ట్రాన్స్ఫార్మర్ ను ఈ మేరకు శనివారం పొలాల వద్ద ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటుచేసిన సందర్భంగా దొంగరి గోవర్ధన్ మాట్లాడుతూ... పేద,బీద, సన్న చిన్న కారు రైతుల ప్రయోజనాల దృష్ట్యా నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కు తెలియపరచడంతో తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ ఇప్పించినందుకు రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాణ్యమైన విద్యుత్, ప్రమాదాలు జరుగకుండా విద్యుత్ శాఖ అధికారులు సేవలు అందించాలని తెలిపారు.

## సైట్ ప్రాబ్లంతో ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు ఇబ్బందులు

**నడిగూడెం ,డిసెంబర్ 21, ప్రజా జ్యోతి:**
సైట్ ప్రాబ్లంతో ఇందిరమ్మ ఇళ్ల యాప్ వివరాలు నమోదులో తీవ్ర జాప్యం



జరుగుతుందని నడిగూడెంలో సర్వే నిర్వహిస్తున్న సర్వేయర్లు వెంకటేశ్వర్లు, అశోక్ లు శనివారం తెలిపారు. ఈ నెలాఖరు నాటికి సర్వేను పూర్తి చేయాలని ప్రభుత్వం కోరడంతో. సైట్ ప్రాబ్లమ్, సిగ్నల్స్ అందకపోవటం వలన వివరాలు అప్ డేట్ లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఒక్కొక్కరి ఇంటికి 20 నుంచి 30 నిమిషాలు సమయం పడుతుందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రోజుకు 50 ఇల్లులు సర్వే పూర్తి చేయాలని, సర్వర్ ప్రాబ్లం తో 20 నుంచి 30 ఇల్లు మాత్రమే యాప్ లో వివరాలు నమోదు అవుతున్నాయని తెలిపారు. మండల కేంద్రంలో 1180 మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లకు అప్లై చేసుకున్నారని, శనివారం నాటికి 270 ఇల్లు మాత్రమే యాప్ లో వివరాలు నమోదు చేశామని తెలిపారు.

## నడిగూడెంలో డ్రోన్ తో కలుపు మందు పిచికారి చేస్తున్న దృశ్యం.

**నడిగూడెం ,డిసెంబర్ 21, ప్రజా జ్యోతి:**
టెక్నాలజీ పెరిగాక వ్యవసాయ రంగం కూడా కొత్త పుంతలు తొక్కుతుంది. వ్యవసాయ రంగంలో మార్పులకు అనుగుణంగా డ్రోన్ తో కలుపు మందును నడిగూడెం గ్రామంలో పుట్ట కనకయ్య అనే రైతు తను సాగు చేస్తున్న 5 ఎకరాలలో డ్రోన్ తో కలుపు మందును శనివారం చల్లించారు. డ్రోన్ ద్వారా కలుపు మందు చల్లించుటకు ఒక ఎకరానికి 500 రూపాయలు ఖర్చు వస్తుందని తెలిపారు. డ్రోన్ తో కలుపు మందు చల్లించడంలో ఖర్చుతో ఖర్చు తక్కువతో పాటు సమయం కూడా కలిసి వస్తుంది అన్నారు. మునగాల మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన కొలుసు రమేష్ డ్రోన్ అందుబాటులో ఉండదని రైతు తెలిపారు.



## నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు ఎంపీడీవో



రెంజల్, డిసెంబర్ 21(ప్రజాజ్యోతి) రెంజల్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను శనివారం రోజున ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆఫీసు రూమ్ లోని రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులు సరియైన సమయంలో పాఠశాలకు వస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాల లోని వంట సామాగ్రిని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని ఆరా తీసి భోజనం విషయంలో మాత్రం తప్పనిసరిగా నాణ్యతను పాటించాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఎంపీడీవో శ్రీనివాస్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంఘటిత పోరాటాలకు ప్రజలను సన్నద్ధం చేయాలి

సిపిఎం పిలుపు.




ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: శనివారం రోజు సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ సభ్యుల సమావేశం లో పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ కార్మిక వర్గ ప్రజా సమస్యల పరిష్కారం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని కాంట్రాక్టర్లకు లాభాలు చేకూర్చే పద్ధతుల్లో ఆలోచిస్తున్నాయని ఫలితంగా ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉంటుందని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కష్టజీవులను ఐక్య పోరాటాల ద్వారా నిర్వహించాలని అందుకు సభ్యులు సహకరించాలని ఆయన అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే పద్ధతుల్లో జెమిని ఎన్నికల ద్వారా నియంతృత్వంగా పరిపాలనను కొనసాగించడానికి ఆలోచిస్తున్నాయని అందుకు ప్రజల్లో విదేశాలను రెచ్చగొట్టడానికి అంబేద్కర్ను కించపరిచే పద్ధతుల్లో రాజ్యాంగాన్ని అవమానిస్తూ కేంద్ర హోం శాఖ మంత్రి అనూష మాట్లాడారని ప్రభుత్వ వ్యక్తులను పసిగట్టి ప్రజలు హక్కుల కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడాలని అదేవిధంగా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ఇలా అమలు కోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి పోరాటాల్లోకి సమీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు సిపిఎం నాయకులు సిరిపలింగం, అనసూయమ్మ, కటారి రాములు, నల్లాల నరసయ్య, ఉద్ధవ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

*రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైనార్టీ సెల్ రఫీయొద్దీన్



రామారెడ్డి డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి) పార్లమెంటులో అంబేద్కర్ ను అవమానించే విధంగా మాట్లాడిన కేంద్ర హోమం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేసి దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి మైనారిటీ సెల్ రఫీయొద్దీన్ డి మాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ సందర్భంగామాట్లాడు తూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానించిన అమీ షాను భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వానికి మద్ద తు తెలుపుతున్న చంద్రబాబు నాయుడు. బీహార్ సీఎం నితీష్ కుమార్ వెంటనే మద్దతులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## తాండూర్‌లో మెగా వైద్య శిబిరం

నాగిరెడ్డిపేట్ డిసెంబర్21(ప్రజాజ్యోతి) నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్, మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి సహకారంతో న్యాయవాది రవి గౌడ్ ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో వివిధ రకాల వ్యాధులకు సంబంధించి రోగులకు పరీక్షలు చేసి వైద్యం అందించారు. అవసరమైన రోగులకు గోలీలు, మందులు ఉచితంగా అందించారు.రోగుల వ్యాధి తీవ్రతను బట్టి మేడ్చల్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తామని వైద్య ఖర్చులు,రవాణ ఖర్చులు కూడా ఉచితంగా ఉంటాయని తెలిపారు. ఈ వైద్య శిబిరానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య,నాయకులు మధు,సంజీవులు, హైమద్, దేవకుమార్, వేముల సంగయ్య,కోఆర్డినేటర్ మంగలి సత్యం,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ చైర్మన్ యేలేటి రాజశేఖర్ రెడ్డి,లక్ష్మణ్ యాదవ్,సుభాష్ చంద్రబోస్,తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి

* తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన
* అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం అభివృద్ధికి తగిన నిధులు కేటాయించమని ఇటీవల అసెంబ్లీలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడిన విషయం తెలిసిందే, నియోజకవర్గ అభివృద్ధికి రావలిసిన పెండింగ్ నిధులు టి యు ఎఫ్ ఐ డి సి.ఫండ్ 60 కోట్లు, నియోజకవర్గ అభివృద్ధి ఫండ్ 5 కోట్లు, స్పెషల్ ఫండ్ వంద కోట్లు వెంటనే విడుదల చేయాలని అలాగే నియోజకవర్గనికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరుకై ముఖ్యమంత్రి ఛాంబర్ లో రేవంత్ రెడ్డి కి సీనియర్ శాసనసభ్యులు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి తో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అర్బన్ నియోజకవర్గంలో రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,ప్రభుత్వ బడులల్లో మౌలిక వసతులు, ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమత్తులు, కొత్త రేషన్ కార్డ్స్ తదితర అంశాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకొని పోవడానికి సిద్ధంగా ఉన్నానని, వివక్ష చూపకుండా అర్బన్ నియోజకవర్గనికి నిధులు వెంటనే విడుదల చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి గారికి విన్నవించుకున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కావలిసిన నిధులు త్వరలో మంజూరు చేస్తాం అని సుదర్శన్ రెడ్డి గారి సమక్షంలో మాట ఇవ్వడం జరిగిందన్నారు.

# జీజీహెచ్‌లో సమస్యలు పరిష్కరించాలి




భీమ్ఆర్మీ జిల్లా కార్యదర్శి బత్తుల కిష్టయ్య

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: జిజిహెచ్ లో జరుగుతున్న తప్పిదములపై విచారణ చేపట్టి, బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే విధంగా జీజీహెచ్ పై చర్యలు తీసుకోవాలని బీమ్ ఆర్మీ జిల్లా కార్యదర్శి బత్తుల కిష్టయ్య అన్నారు. శనివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) కి సంబంధించిన మాత శిశు సంరక్ష కేంద్రం, క్రిటికల్ కేర్ భవన ప్రారంభోత్సవానికి విచ్చెయుచున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారికి ఆహ్వానం పలుకుతున్నాం అని అన్నారు. ఎమ్ ఎల్ సి (మెడికల్ లీగల్ సర్టిఫికెట్) రెండు బుక్కులను ప్రింట్ చేయడంపై పలు అనుమానాలకు తావిస్తోంది అని, అంతేకాకుండా జీజీహెచ్ ఆరోగ్యశ్రీలో నష్టం వాటిల్లింది అనే ఇటువాంటి అంశాల పైన పలు పత్రికలలో కథనాలు రావడం జరిగింది. అదేవిధంగా జులై నెలలో డైట్ టెండర్ల కోసం టెండర్లు వేసిన వాటిని కూడా ఇప్పటివరకు టెండర్లను దారులను ఫైనల్ చేయకుండా హోల్డ్ లో పెట్టడం ఎందుకు అని, ఇటువంటి ప్రశ్నలకు అసంపూర్తి సమాధానాలు ఉండడంతో వీటి పైన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు చర్యలు తీసుకొని, ఈ సమస్యల పైన జరిగిన తప్పిదములను తేల్చేందుకు, ఓ ప్రత్యేకమైన కమిటీని కలెక్టర్ ఆధ్వర్యంలో వేసి, జరిగిన తప్పులకు గల కారణాలు ఏమిటో... అని, పూర్తి విచారణ చేపట్టి, జరిగిన తప్పిదములకు, ప్రభుత్వ నియమ నిబంధనల, చట్ట ప్రకారము చర్యలు తీసుకొవాలని కోరారు.

# న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ప్రపంచ ధ్యాన దినోత్సవ సందర్భంగా శనివారం రోజున న్యాయవాదిద పరిషత్ మరియు ఆర్ట్ ఆఫ్ లీవింగ్ ఆధ్వర్యంలో అసోసియేషన్ హాల్లోఘనంగా ధ్యాన దినోత్సవాన్ని జరిపారు ఈ సందర్భంగా న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయంగా ధ్యాన దినోత్సవం ఐక్యరాజ్య సమితి గుర్తించి ధ్యాన దినోత్సవం నిర్వహించడం అభినందనీయం ధ్యానం చేయడం ద్వారా సమాజంలో పెరుగుతున్న ఒత్తిళ్లు హింస ప్రేమిస్తున్న పరస్పర సంబంధాలను విశ్వాసం వంటి ఎన్నో సమస్యలను ధ్యానం ద్వారా ధ్యానం ద్వారా పరిష్కారాన్ని సూచిస్తుందని నిత్యజీవితంలో ప్రజలందరూ ధ్యానం నిత్యజీవితంలో అలవాటుగా మార్చుకొని ఆ దిశగా ప్రశాంత జీవనం గడుపాలని కోరారు కార్యక్రమానికి అతిథిగా వచ్చేసిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి రాజరాని అగర్వాల్ మాట్లాడుతూ ధ్యానాన్ని ఏ విధంగా చేయాలి ధ్యానం చేస్తే లాభాలు ఏంది అని న్యాయవాదులకు వివరించి వారితో 15 నిమిషాలు ధ్యానాన్ని చేయించి అదేవిధంగా ప్రాణాయం యొక్క ప్రాముఖ్యత వివరించారు.... ప్రస్తుత సమాజంలో న్యాయవాదులు వారి నిజజీవితంలో పని ఒత్తిడి వల్ల డిప్రెషన్ బిపి షుగర్ ఇలాంటి ఎన్నో వ్యాధులతో బాధపడుతున్నారు... శరీరాన్ని ఏ విధంగా అయితే మనం శుద్ధి పరుస్తాము మన మనసును మన మెదడును శుద్ధి చేసుకునే యంత్రమే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మరియు , చీఫ్ లిగలేడు డిఫెన్స్ కౌన్సిల్ రాజ్కుమార్ సుబేదార్, న్యాయవాదులు సుదర్శన్ రెడ్డి అంకిత పులి జైపాల్ ప్రభాకర్ రెడ్డి గంగారాం మధుకర్ శ్రీమన్ సాదుల్ల ఆశా నారాయణ చరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



నాగిరెడ్డిపేట్ డిసెంబర్21(ప్రజాజ్యోతి) మండలంలోని ఆదర్శ పాఠశాల,గిరిజన గురుకుల పాఠశాల బాలురకు చెందిన విద్యార్థులు సమద్,సయిద్ సందీప్,శ్రీకాంత్ లు రాష్ట్ర స్థాయి వాలీబాల్,ఫుట్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పీడీలు ప్రవీణ్ కుమార్,ఇమ్రాన్ తెలిపారు.ఇటీవల జరిగిన సీఎం కప్ మండల స్థాయితో పాటు కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్,ఫుట్ బాల్ అండర్-19 విభాగాల్లో వీరు ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని అలాగే అథ్లెటిక్స్ విభాగం నుంచి ఇద్దరు విద్యార్థులు మహేష్,మనోహర్ లు కూడా రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు.ఆదర్శ పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన నలుగురు విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ రాం ప్రసాద్ ప్రశంసించారు.

అలాగే రా ష్ట్రస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయస్థా యికి ఎంపికవ్వాలని,తద్వారా పాఠశాలకు, మండలానికి పే రు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## బాలికపై లైంగిక దాడి.... పోక్సో కేసు నమోదు

నాగిరెడ్డిపేట్, డిసెంబర్21(ప్రజాజ్యోతి): మైనర్ బాలికపై లైంగికదాడి పాల్పడిన ఓ యువకుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డి డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. డిఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామానికి చెందిన ఓ యువకుడు హైదరాబాద్ లో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవించేవాడని గోపాల్ పేట్ గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికను మాయ మాటలు చెప్పి ప్రేమ వివాహం చేసుకుంటాని నమ్మించి కిడ్నాఫ్ చేసి హైదరాబాద్ నగరంలోని షాపూర్ కి తీసుకెళ్లి గత 13 రోజులుగా లైంగికంగా దాడి చేసినట్లుగా ఆయన తెలిపారు.కిడ్నాప్ కు గురైన బాలిక తల్లిదండ్రులు డిసెంబర్ 05 తేదీన స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి కిడ్నాప్ చేసిన యువకుడి కోసం గత 13 రోజులుగా గాలిస్తుండగా శనివారం కిడ్నాప్ కు గురైన బాలికను నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో వదిలేసి బైక్ పై పారిపోతుండగా యువకుడిని పోలీసులు పట్టుకున్నట్లు వారు తెలిపారు.లైంగిక దాడికి గురైన బాలికను భరోసా సెంటర్ కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చి వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించామని తెలిపారు.ఈ మేరకు యువకుడిపై ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. వారి వెంట ఎస్సై మల్లారెడ్డి సిబ్బంది ఉన్నారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను వేంటనే పరిష్కారం చేయాలి

* ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బానోత్ రఘురాం నాయక్



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: అఖిల భారత విద్యార్థి సమాఖ (ఏఐఎస్ఎఫ్) అధ్వర్యంలో ఈరోజు గత 15 రోజుల నుండి సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలనీ రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న సందర్భంగా ఈ రోజు సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం గా సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది.సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇప్పుడు వున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు కాంటాక్ట్ బేసిక్ లో పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేస్తామని హామీని నెరవేర్చాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేస్తున్న ఆరోగ్య భీమా 10 లక్షల రూపాయల, జీవిత బీమా 20 లక్షల రూపాయలు ఇవ్వాలని దాంతోపాటు దాంతో పాటు ఇంకా కొన్ని సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ వారి డిమాండ్ న్యాయ పరమైన డిమాండ్ కాబట్టి వేంటనే చేయాలి.రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ సమ్మె ద్వారా విద్యార్థులు నష్టపోతున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కుశాల్, నవీన్ కృష్ణ,తోకు, పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ఒత్తిడి దూరం

ఇంటర్నేషనల్ యోగ గురువు బండి రాములు



తాడ్వాయి డిసెంబర్ 21( ప్రజా జ్యోతి) తాడ్వాయి మండలంలో దేమే కలన్ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో విద్యార్థులకు యోగ పై అవగాహన కల్పించిన యోగా గురువు బండిరాములు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. యోగా ద్వారా భారతదేశం విశ్వానికి గురువైందని తెలిపారు. విద్యార్థులకు యోగాసనాలు, శీర్షాసనాలు వేసి యోగా పట్ల అవగాహన కల్పించారు.పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు అంబీర్ మనోహర్రావు మాట్లాడుతూ మా స్కూల్ కి వచ్చి విద్యార్థులకు యోగాసనాల పట్ల అవగాహన కల్పించిన యోగా గురువు బండి రాములుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రావు ,ఉపాధ్యాయులు అంభీర్ మనోహర్ రావు. నారాయణ, అనిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీలో ఘనంగా ఏసుప్రభు జన్మదిన వేడుకలు



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ సేవ చేయడమే ఏసుప్రభు జన్మవృత్తాంతమని జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి, సీఎస్ఐ పాస్టర్ రెవరెండ్ సిహెచ్ జార్జ్ పేర్కొన్నారు. అన్ని గ్రంథాల్లో కూడా ఉండేది ఒకటే సారాంశం సేవ గుణం,మరొకరికి సహాయం చేయడం మాత్రమేనని వారు తెలిపారు. దివ్యంగా విద్యార్థులు ఏసుప్రభు జన్మదినం గురించి కళ్లకు కట్టినట్టుగా చూపెట్టడం ఎంతో సంతోషంగా ఉందని వారు చెప్పారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో సపోస్ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి , సీఎస్ఐ పాస్టర్ రెవరెండ్ సిహెచ్ జార్జ్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా యేసుక్రీస్తు పుట్టుక గురించి దివ్యాంగ విద్యార్థులు కళ్లకు కట్టినట్టు మరియా గొర్రెలు గాడిదలు శాంటాక్లజ్ రూపాలలో ప్రదర్శించి అబ్బురా పరిచారు . అనంతరం విద్యార్థుల మధ్య సపోజ్ క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కుల మతాలకతీతంగా మతసామరస్యాన్ని పెంపొందించే దిశగా భగవద్గీత,బైబిల్,ఖురాన్,గాని ఏ గ్రంథంలోనైనా ఉన్నది ఒకటే ఒక సారాంశం పరోపకారికి సహాయం చేయడం సేవా తాత్పర్యం అలవర్చుకోవడం అనేది ముఖ్య ఉద్దేశమన్నారు. క్రిస్టమస్ అంటే క్రీస్తు ఆరాధన అని ప్రజల కోసం తన ప్రాణాన్ని సైతం తృణప్రాయంగా త్యాగం చేశారని తెలియజేశారు. స్నేహ సొసైటీ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సిద్దయ్య,జ్యోతి లు దివ్యాంగులను ప్రతి ఒక్కరిని చేరువ చేసుకొని వారి అభ్యున్నతికి కృషి చేయడం వారి పూర్వజన్మ సుకృతమని కొనియాడారు. దివ్యాంగ విద్యార్థులతోపాటు వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న స్నేహ సొసైటీ నిర్వాహకులు ,ఉపాధ్యాయ సిబ్బందిపై యేసు ప్రభు ఆశీస్సులు ఉంటాయని తెలియపరిచారు.. దివ్యంగా విద్యార్థుల మధ్య కుల మతాలకతీతంగా మతసామరస్యానికి ప్రతీకగా ప్రతి ఒక్క పండుగను విద్యార్థుల మధ్య జరపడం వారిలో అందరం ఒక్కటే అనే నినాదం అలవర్చడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ప్రతి ఒక్కరు కుల మతాలకతీతంగా సేవాభావాన్ని అలవర్చుకొని మరొకరికి సహాయం చేయాలని సూచించారు. ఇటీవల కాలంలో వస్తున్న సోషల్ మీడియాలో కులాలు మతాల మార్పిడికి పాల్పడుతున్నారనేది తప్పు అని గుర్తుచేశారు.. ఎవరికివారు వారి సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ ఉంటారని ఒకరు చెబితే వినే పరిస్థితిలో ఏ కులస్తులు మతస్తులు ఉండాలని తెలిపారు... ప్రతి ఒక్కరికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య,ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, యూట్యూబర్ వెంకటేశ్వర్ రావు, శ్రీధర్,బ్రహ్మయ్య,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## అమిత్ షాను కేంద్ర మంత్రి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలి



చిన్నకోడూర్ ,డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి): పార్లమెంట్లో అంబేద్కర్ ను అవమానపరిచిన అమిత్ షాను కేంద్రం హోం మంత్రి పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలి. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ మండల నాయకులు జేరిపోతుల పెద్ద లక్ష్మణ్ మాట్లాడుతూ అమిత్ షా ఒంటినిండా అనువాద భావ జలాన్ని నింపుకొని అంబే ద్కర్ని అవమానకరంగా మాట్లాడడం దేశ ప్రజల గౌరవాన్ని కించరపర చడమేనని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ఎన్నికైన ఒక బాధ్యత గల పదవిలో ఉండి అంబేద్కర్, నీ అవహేళన చేయడం అమిత్ షాకు తగదని, ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి.లేని పక్షాన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందో ళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలోకి తీసుకపోవాలి

-ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి



జగదేవపూర్:డిసెంబర్21(ప్రజాజ్యోతి) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకపోవడానికి మీడియా కృషి చేయాలని ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. జగదేవపూర్ మండల కేంద్రంలో గల ప్రెస్ క్లబ్ లో శనివారం సీనియర్ జర్నలిస్ట్ ల ఆధ్వర్యంలో గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి కి సన్మాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ మార్పులో జర్నలిస్టుల పాత్ర కీలకమని జగదేవపూర్ సీనియర్ జర్నలిస్టులు నాటి నుండి నేటి వరకు సమాజ స్థితిగతులపై ప్రజలను చైతన్యవంతులకు చేయడం సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తూ తమ వృత్తికి మంచి గుర్తింపును తీసుకొచ్చారని జర్నలిస్టులను కొనియాడారు.కార్యక్రమంలో మాజీ ఎంపిపి బాలేషం గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, జగదేవపూర్ మాజీ సర్పంచ్ లు బంగ్లా శ్రీనివాస్ రెడ్డి,బత్తుల మల్లేశం,కొంపెల్లి కరుణాకర్ జర్నలిస్టులు నర్సింలు,కృష్ణ,బాల్ నరసయ్య,పరమేశ్వర్,పరశురాం, బలరాం, శ్రీకాంత్, బాలకృష్ణ రెడ్డి, నర్సింలు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నర్సింహరెడ్డి,సీనియర్ నాయకులు అమర రాము, గాల్ రెడ్డి, బాస్కర్ రెడ్డి, వెంకటస్వామి, శ్రీనివాస్ రావు, వెంకటేశం, శ్రీరామ్, సత్తి, ఐలయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ నేడు నిరసన



జహీరాబాద్, డిసెంబర్ 21( ప్రజా జ్యోతి న్యూస్ ) పార్లమెంటు సాక్షిగా, కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను అవమానపరుస్తూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టినట్లు దళిత నాయకుడు రాహుల్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని మిర్జాపూర్ (ఎన్) గ్రామ ప్రధాన కూడలి వద్ద (ఈరోజు) ఆదివారం ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని దళిత సంఘాల శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్ అభిమానులు, తదితరులు అధిక సంఖ్యలో తరలివచ్చి వచ్చి నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

## ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ కి తెలంగాణ అమరవీరుడు లక్ష్మణ్ యాదవ్ పేరు పెట్టాలి

* అప్పం శ్రవణ్ కుమార్ డిమాండ్

జహీరాబాద్, డిసెంబర్ 21( ప్రజా జ్యోతి న్యూస్ ) పట్టణంలో నూతనంగా ఏర్పడి ప్రారంభ దశలో ఉన్న రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జికి జహీరాబాద్ బడుగు బలహీన వర్గాలకు చెందిన ముద్దుబిడ్డ లక్ష్మణ్ యాదవ్ పేరు పెట్టాలని డిమాండ్ చేస్తున్న అప్పం శ్రవణ్ కుమార్, తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం పదేపదే ఆత్మ బలిదాల పైన సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణ ఏర్పాటు జరిగిందని గొప్పలు చెప్పుకుంటున్నారు, అలాంటి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మబలిదానం చేసిన లక్ష్మణ్ యాదవ్ పేరు పెట్టకుంటే తెలంగాణ సమాజం సిగ్గుతో తలదించు కుంటుంది. గడిచిన పది సంవత్సరాలలో తెలంగాణ ఉద్యమ కారులకి కానీ తెలంగాణ కోసం ఆత్మ బలిదానం చేసుకున్న వారికి వాళ్ళ కుటుంబ సభ్యులకి గాని ఎలాంటి సముచిత న్యాయం జరగలేదనీ అన్నారు. కానీ ఇప్పుడు ఏర్పడ్డ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందా లేదా అని ఉద్యమ కారులు తెలంగాణ కోసం బలిదానం చేసుకున్న వారి కుటుంబ సభ్యులు అయో మయంలో ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో తెలంగాణ కోసం అమరుడైన జహీరాబాద్ ముద్దుబిడ్డ లక్ష్మణ్ యాదవ్ పేరు జహీరాబాద్ ఫ్లైఓవర్ బ్రిడ్జికి పెట్టి ఉద్యమకారులపై ఉన్న చిత్తశుద్ధిని ప్రభుత్వం నిరూపించు కోవాలని అప్పం శ్రవణ్ కోరారు.



# పాఠశాలలో ఘనంగా తెలంగాణ ఆహారోత్సవం

జగదేవపూర్:డిసెంబర్21(ప్రజాజ్యోతి) జగదేవపూర్ మండలంలో బిజివెంకటాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో శనివారం పేరెంట్స్ మీటింగ్ సమావేశంలో తెలంగాణ ఆహారోత్సవంఘనంగా జరుపుకోవడం జరిగింది. సమావేశంలో ఆహార దినోత్సవంలో భాగంగా పిల్లల తల్లిదండ్రులు వివిధ రకాల పోషకాలు కలిగిన ఆహార పదార్థాలతో పౌష్టికాహారం తయారుచేసి పాఠశాలలో ప్రదర్శించి దాని గురించి చర్చించిన తర్వాత సహపంక్తి భోజనం పిల్లలతో కలిసి చేయడం వలన విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొనడం వలన ఆహార పదార్థాలను ఎలా తయారు చేయాలో దానికి కావలసినటువంటి దినుసులు పదార్థాలు పిల్లలకు తెలియజేయడం వలన అవి మనకు ఏ విధంగా ఉపయోగపడతాయో ప్రత్యక్షంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పిల్లలతో చర్చించడం వలన పిల్లలకు ప్రత్యక్ష అనుభవంతో పాటు పిల్లలు ఎంతో అనుభూతి పొంది ఆనందంతో తమ సంతోషాలను ఆహార దినోత్సవం కార్యక్రమంలో పాలు పంచుకోవడంజరిగింది. ఇటువంటి ఆహార దినోత్సవాలు అప్పుడప్పుడు జరుపుతున్నట్లయితే పిల్లలందరూ పేరెంట్స్ అందరు సామూహికంగా అందరూ కలిసి తినడం వలన మనమంతా ఒకటే అనే భావన కలుగుతుందని ఐక్యమత్యం పెరుగుతుందని పౌష్టికా



హారం గురించి తెలుసుకుంటారని తిండి కలవాడే కండ కలడోయ్ కండ కలవాడే మనిషి దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులోయ్ అని ఎప్పుడో గురుజాడ అప్పారావు గారు చెప్పారని అందువలన పిల్లలు అందరూ తమకు అందుబాటులో ఉన్నటువంటి మంచి ఆహారాన్ని తీసుకోవాలని అప్పుడే వాళ్లు ఆరోగ్యంగా ఉండి చదువు పైన బాగా శ్రద్ధ పెట్టే అవకాశం ఉన్నది అని ఇంత ఘనంగా ఆహార దినోత్సవం కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన పిల్లల తల్లిదండ్రులకు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దిపేట జిల్లా 2024 ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పి ఆర్ టి యు జగదేవపూర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి రాత్లావత్ బొద్దు నాయక్ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి తుమ్మ స్వప్న పాఠశాల విద్యా వాలంటరు శ్రీమతి స్వరూప హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ శ్రీమతి కృష్ణవేణి ఏ ఎన్ ఎం శ్రీమతి సుజాత అంగన్వాడి టీచర్ బోయిని మంగమ్మ ఆశ కార్యకర్త శ్రీమతి సునీత పిల్లల తల్లిదండ్రులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పోకల బాబు చెక్కల సుధాకర్ చెక్కల నరేష్ శ్రీమతి నీల భాగ్యలక్ష్మి శ్రీమతి చెక్కల కవిత అరిగే మమత అరిగే భవాని పోకల శైలజ అంగన్వాడి ఆయమ్మ చెక్కల లక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే శిక్షణ వ్యక్తిగత రక్షణకు మేలుకొలుపు




-కోహెడ ఎస్సై అభిలాష్

కోహెడ డిసెంబర్.21 (ప్రజా జ్యోతి) కోహెడ మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కరాటే బెల్ట్ మరియు సర్టిఫికెట్ ప్రధానోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై అభిలాష్ మాట్లాడుతూ, నేటి కాలంలో ప్రతి ఒక్కరికీ కరాటే శిక్షణ ఎంతో అవసరమని,ఇది వ్యక్తిగత రక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో పోలీసు కరాటే ఇన్స్ట్రక్టర్ వసంత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహకరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా 22 మంది విద్యార్థులకు ఎల్లో బెల్ట్లు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా కరాటే శిక్షణ అందించటం అభినందనీయమని అభిలాష్ అన్నారు. పాఠశాలలలో కరాటే నేర్పించడం విద్యార్థుల స్వీయరక్షణతో పాటు, ఇతర క్రీడల అభివృద్ధికి కూడా దోహదపడుతుందని వివరించారు.క్రింది స్థాయి నుంచి శిక్షణ పొందిన విద్యార్థులు భవిష్యత్‌లో జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అశోద శైలజ, కరస్పాండెంట్ అశోద అంజయ్య, శిక్షకులు ప్రవీణ్ కుమార్, మానస, వంశీ మరియు ఉపాధ్యాయ బృందంతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం రెండోసారిగా మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన అక్కి సంతోష్



చిన్నకోడూర్ ,డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి): మండల పరిధి అల్లిపూర్ గ్రామానికి చెందిన అక్కి సంతోష్ కుమార్ ఏకగ్రీవంగా రెండవసారి మండల కురుమ సంఘం అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉండి అధ్యక్ష పదవి ఇచ్చినందుకు పేరుపేరునా అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వెన్న అంటూ ఉండి సంఘాన్ని ఎల్లవేళలా ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని తెలియపరిచారు.గౌరవాధ్యక్షులు ఎలకపల్లి మొండయ్య, ఉపాధ్యక్షులుగా కర్రె తిరుపతి, ప్రధాన కార్యదర్శి కుండే తిరుపతి, ప్రధాన కార్యదర్శి సంపత్, కోశాధికారి రాగుల రవి, సలహాదారులు నర్సింలు, కార్యవర్గ సభ్యులు సాయిల్ల వెంకట్, ఎగుర్ల కొమురయ్య, కన్నెపురం ఎల్లయ్య, పిరేపల్లి తిరుపతి, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## గవర్నర్,సీఎం పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు గట్టి బందోబస్తు

* పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్,
* జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి



కొల్చారం (ప్రజాజ్యోతి ) ఈ నెల 22 వ తేదీన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, 25 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లా పర్యటనకు రానున్న దృష్ట్యా కొల్చారంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో ఏర్పాట్లను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్, జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి పర్యవేక్షించారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మెదక్ చర్చ్ సందర్శన అనంతరం కొల్చారంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల విద్యార్థినీలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనున్నారు. 25వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి మెదక్ జిల్లా పర్యటనలో మెదక్ చర్చి సందర్శించిన అనంతరం పాపన్నపేట మండలం నాగ్సాన్ పల్లి శివారులో మంజీరా నది పాయల మధ్యలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని మాతను దర్శించుకోనున్నారు. ఈ నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలపై ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పోలీస్ అధికారులతో చర్చించారు. వసతులు, పరిసరాల పరిశుభ్రతపై జిల్లా అదనపు కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. కొల్చారంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల లో డైనింగ్ హాల్, డార్మెటరీ, పరిసర ప్రాంతాలను అందుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. గవర్నర్ రాక మొదలుకుని, కార్యక్రమాలు పూర్తిచేసుకుని తిరిగి బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ సత్య కుమారి, కొల్చారం తహసిల్దార్ మమ్మద్ గఫర్ మియా, ఎంపీడీవో కృష్ణవేణి, కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్, డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్, గిర్దవర్ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి అంజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

* జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచెర్యాగడి




జహీరాబాద్, డిసెంబర్ 21( ప్రజా జ్యోతిన్యూస్) నియోజకవర్గ కోహిర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచెర్యాగడి లో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు వివిధ రకాలైన మ్యాస్ సంబంధించిన మోడల్స్ ను ప్రదర్శించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శన వల్ల విద్యార్థుల్లో గణితం మీద ఆసక్తి కలుగుతుందని గణితన్ని సులువుగా అర్థం చేసుకుంటారని తెలియ జేసినారు. భారతీయ గణిత శాస్త్రవేత్త రామనుజన్ జన్మదినాన్ని జాతీయ గణిత దినోత్సవం జరుపుకోవడం గర్వకారణం అని అందులో భాగంగా విద్యార్థులు వారు తయారు చేసిన భిన్నాలు, పూర్ణ సంఖ్యల సంకలనం వ్యవకలనం, చతుర్భుజాల్లో రకాలు 3D షేపులతో తయారుచేసిన రోబోట్ ను చాలా చక్కగా ప్రదర్శించడం జరిగింది. విద్యార్థులు అక్షయ, తాహెర్ పాషా, రోహిత్, ఝూన్సీ మెరి మరియు 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. దీనివలన పిల్లలలో గణితం పట్ల ఆసక్తి కలుగుతుంది. గణితం బోధించే ఉపాధ్యాయులకు కూడా బోధన సులతరమవుతుందిని గణితం బోధించే ఉపాధ్యాయుడు వలి అన్నారు. ఇందులో పాఠశాల ఉపాధ్యాయులు గురులింగయ్య, శ్రీమతి ఎల్ సి, పద్మయ, స్వాతి, శ్రరణప్ప, కుమారి హెబ్సిబా పాల్గొన్నారు.

## కోహీర్‌ను మున్సిపాలిటీగా మారుస్తే ఉపాధి కరువు

* కోహీర్ మాజీ ఎంపీటీసీ (4) నాగరి అనిత సంపత్‌కుమార్



జహీరాబాద్, డిసెంబరు 21( ప్రజా జ్యోతి న్యూస్) మండల కేంద్రమైన కోహీర్‌ను అర్ధాంతరంగా మున్సిపాలిటీగా మారిస్తే మండల కేంద్రమైన కోహీర్‌లో ఉన్న 800 మంది నిరుపేదలకు ఉపాధి హామీ పని లేకుండా పోతుందని కోహీర్ గ్రామ మాజీ ఎంపీటీసీ (4) నాగరి అనిత సంపత్ కుమార్ అన్నారు. కోహీర్ గ్రామస్తులు అభిప్రాయ సేకరణ లేకుండానే ప్రభుత్వం కోహీర్ మేజర్ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా ప్రకటించడం సమంజసం కాదన్నారు. కొందరు స్వార్థం కోసం ప్రభుత్వా నికి నివేదిక ఇచ్చినంత మాత్రాన ప్రభుత్వం దానిని అంగీకరించి మునిసిపాలి టీగా ప్రకటించడం సరికాదన్నారు. ప్రస్తుతం కోహీర్‌లో నూటికి 90 శాతం మంది బీపీఎల్ కుటుంబాలు ( రోజు కూలి చేసుకొనే కుటుంబాలు) ఉన్నాయన్నారు. అకస్మాత్తు గా కోహీర్‌ను మున్సిపాలిటీగా మారిస్తే నిరుపేదలకు ఉపాధి హామీ పని దొరక పోవడమే కాకుండా ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ బడ్జెట్ రాక ప్రజలు ఉపాది కోల్పోయి ఇంటి పన్ను, నీటి పన్ను, రిజిస్ట్రేషన్ చార్జీలు తదితర చార్జీలు పెరిగితయన్నారు. చార్జీలు పెరిగితే నిరుపేదలు వాటిని కట్టుకోలేని పరిస్థితి ఉంటుంది. చిరు వ్యాపారులకు కమర్షియల్ టాక్స్ పెరిగి ఇబ్బంది ఉంటుందన్నారు. అదే కాకుండా కోహీర్ సమీపంలో ఎలాంటి పరిశ్రమలు లేవు కనుక కోహీకు సిఎస్ఆర్ నిధులు కూడా వచ్చే అవకాశం లేదన్నారు. కనుక ప్రభుత్వం పునర్:ఆలోచన చేసి కోహీర్‌ను మేజర్ గ్రామ పంచాయతీగానే కొనసాగించాలని కోహీర్ ప్రాంతం మొత్తం వ్యవసాయం పై ఆధారపడి ఉంది అన్నారు. నూతన గృహం నిర్మాణం పర్మిషన్ నిమిత్తం 65,000 వెయ్యిల నుండి 1,5,0000 వెయ్యిల రూపాయలతో పాటు,, ఇంటి పన్ను రుసుము 4 రేట్లు పెరగడం,, రిజిస్ట్రేషన్ చార్జీలు 4 రేట్లు పేరగడం,ప్రతినెలా నల్ల నీరు బిల్లు కట్టడం, చిరు వ్యాపారుల పై అధికంగా కమర్షియల్ టాక్సీల భారం పడి చెల్లించక వ్యాపారాలు మానుకొని ఆర్థికంగా ఇబ్బంది పడే పరిస్థితులు ఏర్పడతాయి. కనుక కోహీర్ మున్సిపాలిటీగా మార్చే ముందు ప్రజాభిప్రాయ సేకరణ తీసుకొని ప్రభుత్వం పునరాలొచ్చేనా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ధ్యానంతో మానసిక ఆరోగ్యం

సిద్దిపేట ప్రజాజ్యోతి: తీవ్రమైన ఒత్తిడి.. ఆందోళనలు, ఉరుకుల పరుగుల నేటి జీవనం విధానంలో ధ్యానం చేయడం వల్ల మానసిక ఆరోగ్యం కలుగుతుందని హరే రామ హరే హరే కృష్ణ ఇస్కాన్ ఫౌండేషన్ ప్రతినిధి రంగతేర్థ దాస్ ప్రభుజీ అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో అది యోగి పరమేశ్వర ఫౌండేషన్, హార్ట్ ఫుల్ నెస్ సంస్థల ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగతేర్థ దాస్ ప్రభుజీ, అది యోగి పరమేశ్వర ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రభుదాస్, ప్రధాన యోగా శిక్షకులు బొజ్జ ఆశోక్, పెద్ది మనోహర్ లు ముందుగా యోగ, సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానం చేయించారు. అనంతరం ధ్యానం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. దయ నందన జీవితంలో ఎదురయ్యే సమస్యలకు ధ్యానం ద్వారా పరిష్కారం లభించడంతో పాటుగా ప్రశాంతత లభిస్తుందని శిక్షకులు పేర్కొన్నారు. సనా తన ధర్మ పరిరక్షణ హిందు ధర్మ పరిరక్షణ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకులు ఎలిగెటి కృష్ణ మూర్తి, బట్టు రాజేంద్ర ప్రసాద్, బయ్యారం సురేశ్, అభ్యాసకులు జూలురి రవికుమార్, బుర్గోజు శ్రీహరి, తిప్పర్తి భాస్కర్, కడవేర్గు రమేష్, బల్ల భాస్కర్, సామల నాగరాజు, వీరమల్లు భాస్కర్, దేవేందర్, దూస శివకుమార్, రాము, లక్ష్మీ నారాయణ, లావణ్య రెడ్డి, దూస లావణ్య, సూరం పద్మజ, మార్క గీత దేవి, వాణిశ్రీ, బొజ్జ గీత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షాను కేంద్ర మంత్రి పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలి



మాల మహానాడు రాయపోల్ మండల అధ్యక్షులు దాతర్ పల్లి భాస్కర్

రాయపోల్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి రాయపోల్ మండలం ఆరేపల్లి గ్రామం లో ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని పార్లమెంటు సాక్షిగా అనిశ్చితా వ్యాఖ్యలు చేసిన అమిత్ షా దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు ప్రపంచ దేశాలు మన రాజ్యాంగం వైపు తొంగి చూస్తూ ప్రపంచ మేధావిగా అయినా అంబేద్కర్ గారి ప్రతిమను నిలుపుకుంటూ ఉన్నారు. అలాంటి అంబేద్కర్ గారిని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు. ఈరోజు నీవు ఆ యొక్క స్థానంలో ఉన్నావటే అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం ప్రకారంగానే కేంద్ర హోం మంత్రిగా వ్యవహారాలు వ్యవరిస్తున్నావు .భారత రాజ్యాంగం ప్రకారం మన భారతదేశమే నడుచుకుంటుంది. నువ్వు గౌరవించడం మానేసి అవమానిస్తున్నావ్.కేంద్ర మంత్రి సాక్షాత్తు పార్లమెంటరీ సభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అవమానించడం ఏదైతే ఉందో సాక్షాత్తు మూలవాసులైన భారతదేశం మూలవాసులైన బహుజనులోని అంబేద్కర్ వాదులను వీరందరినీ మనోభావాలను దెబ్బతీయడమే గాక ఒక బానిసలుగా చిత్రీకరించడమే అనేది నీ మాటలో తెలుస్తుంది కాబట్టి ఇలాంటి వ్యక్తులు ఉన్నన్ని రోజులు భారతదేశ చరిత్ర అనేది మళ్లీ ఇంకొక చరిత్రగా మార్చుకోవడానికి అగ్రవర్ణాలు చూస్తున్నారని మాకు అర్థం అవుతుంది. దయచేసి ఇలాంటిచెంచాలు ఎవరైతే ఉన్నారో వారి గురించి బహుజనుల వాళ్లకు ఇది అర్థం కావలసి ఉంది. మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తూ మేము ఈరోజు ఈ కార్యక్రమం చేయడం జరిగింది. కావున ఇది వెంటనే దానికి క్షమాపణ చెప్పాలి. అతన్ని వెంటనే మంత్రివర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేస్తా ఉన్నాం. లేనియెడల ఈ పరిస్థితి ఉదృతం చేస్తామని మాల మహానాడు, బహుజనుల తరపున డిమాండ్ చేస్తాం. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బహుజన సంఘ నాయకులు పాల్గొన్నారు. దాతరపల్లి భాస్కర్, ఇంద్రాల పరుశురాం, నాగపురి మహేష్ ఉల్లి హరిబాబు, బయ్యారం శ్రీకాంత్ , తోకల నరేష్ ఉల్లి వెంకటేష్ కొడకల్ల మధు, సైదుగానిరాధాకృష్ణ బేతాళ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎల్ఎన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం

–జి రమేష్ పరిగి మెంటర్

**పరిగి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):** పరిగి మండలంలోని ఎంపీపీఎస్ యుపిఎస్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎల్ఎన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ





కార్యక్రమానికి అతిథులుగా ఎంఈఓ గోపాల్ అదేవిధంగా పరిగి మండలంలోని అన్ని పాఠశాలల నుండి ఉపాధ్యాయులు హాజరైనారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ శిక్షణ ఫౌండేషన్ నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలను అభినందించారు. శిక్షణ ఫౌండేషన్ చే నిర్వహించే కార్యక్రమాలు విద్యార్థులకు ఉపయోగకరంగా వున్నాయని తెలిపారు. ఉపాధ్యాయులు కూడ పేద విద్యార్థులకు కార్యక్రమాలు చాలా బాగున్నాయని తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలు కొనసాగించాలని తెలుపుతూ శిక్షణ ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## శిక్షణ ఫౌండేషన్ వారిచే పాఠశాలకు ఇంటరాక్ట్ ఫ్లాట్ ప్యానెల్ అందజేత

**పరిగి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు డిజిటల్ క్లాసుల ద్వారా బోధించడానికి ఐఎఫ్పి (ఇంటరాక్ట్ ఫ్లాట్ ప్యానెల్) ను శిక్షణ ఫౌండేషన్ వారిచే ఎంపియుపిఎస్ చిగురాల్పల్లి పాఠశాలకు అందజేశారు. ఇంటరాక్ట్ ఫ్లాట్ ప్యానెల్ ను పరిగి మండల విద్యాధికారి గోపాల్



చే శనివారం ప్రారంభించడం జరిగింది. ఈ డిజిటల్ ప్యానల్ ను ఉపయోగించుకొని మెరుగైన విద్య తో ముందుకు సాగాలని మండల విద్యాధికారి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ రాథోడ్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు శిక్షణ ఫౌండేషన్ సీనియర్ మెంటర్ రాజు, మెంటర్ హన్మంతు పాల్గొన్నారు.

## క్రీడల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల అద్భుతం

-సీఎం కప్ పోటీలలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక
-విద్యార్థినిని అభినందించిన పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి

**తాండూర్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి:–** చదువులోనే కాదు క్రీడల్లోనూ కూడ రాణిస్తాము అనే దానికి ఇదే నిదర్శనమని తాండూర్ మండలం జిన్గుర్తి గేటు సమీపములోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పుష్పలత అనే విద్యార్థిని నిరూపించారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎం కఫ్ క్రీడా పోటీలు జరుగుతున్న తరుణంలో ప్రభుత్వ తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థిని కబడ్డీ పోటీల విభాగంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైందని ఆ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు చదువు లోనే కాదు క్రీడలోనూ కూడా రాణిస్తారు అనే దానికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే కబడ్డీ పోటీలకు ఎంపిక చేసే క్రమంలో తాండూరు మండలం నుండి తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని పుష్పలత ఎంపిక కావడం పట్ల ఆ పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు పిఈటి యాదగిరి పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు చదువుతోపాటు క్రీడాల్లో కూడా రాణిస్తారని అలాంటి ఆణిముత్యాలను వెలికి తీయడంలో కూడ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్న తెలంగాణ ఆదర్శ పాఠశాల అద్భుతం మన్నారు.



## పాస్టర్ కుటుంబ సభ్యులకు బట్టలు పంపిణీ చేసిన ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**బాలానగర్, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో గల పాస్టర్ ఫెలోషిప్ పీస్ టెంపుల్ పాస్టర్ దేవిడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలకు శనివారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని తన సొంత నిధులతో 35 పాస్టర్ కుటుంబ సభ్యులకు బట్టల పంపిణీ చేశారు. ముఖ్యంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపు మేరకు క్రిస్టమస్ పండుగ వేడులకు క్రైస్తవ సోదరులకు నూతన వస్త్రాలను అందజేశారు. ప్రతి సంవత్సరం క్రైస్తవ సోదరులు పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని, తమ తమ ప్రార్థన మందిరాలలో విద్యుత్ దీపాల అలంకరణలతో కుటుంబ సభ్యులతో వేడుకలు జరుపుకోవాలని నిర్ణయించారు. క్రైస్తవ సోదరులందరికీ సతీష్ గౌడ్ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు పాస్టర్ అమ్ములు జాన్ పాల్ లాల్ బాబు పరంజ్యోతి, చాకో సునీల్, ప్రకాష్, తబితహన్న, వనజ పాల్గొన్నారు.



## విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకుడదు

- విద్యార్థులకు షీ టీం పనితీరుపై అవగాహన
- బాలికలను వేధింపులకు గురిచేస్తే టోల్‌ఫ్రీ నంబర్ 100, 181 కు సమాచారం ఇవ్వాలి
- పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు

**పరిగి, డిసెంబర్21 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పూడూరు మండలం చేన్గోముల్ పోలీస్ స్టేషన్






పరిధిలోని అంగడి చిట్టేంపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శనివారం జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు సమక్షంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జీ నర్సింహులు మాట్లాడుతూ బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు. బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని పాఠశాలలో కానీ, బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 100, 181 కు సమాచారం ఇవ్వాలని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జీ నర్సింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళ పై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, 100 డైయల్ షీ టీం నం -181, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలిసింగ్, మానవ అక్రమ రవాణ, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం అదేవిధంగా సైబర్ క్రైం నం.1930 పై అవగాహన తోపాటు వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ యం. జరీనా బేగం, అధ్యాపక బృందం, విద్యార్థిని విధ్యర్థులు, షీటీం సభ్యులు మనీషా, శోభ రాణి పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ 100 సంవత్సరాల వేడుకలు చేద్దాం రండి

**కొడంగల్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్ :** సిపిఐ పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా జిల్లా నాయకులు సురేష్ పిలుపునిచ్చారు. సోమవారం బోంరాస్ పేట్ మండలం లింగంపల్లి గ్రామంలో నస్కటి లాలయ్య అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు, గ్రామ కార్యదర్శి సీనియర్ నాయకులు కొత్త లాలయ్య చేతుల మీదుగా పథకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు సురేష్ మాట్లాడుతూ జాతీయ సమితి పిలుపులో భాగంగా సంవత్సరం కాలం పాటు పల్లె పల్లె ఎర్రజెండా ఎగరవేసి కమ్యూనిస్టు పార్టీ పోరాట చరిత్రను భావితరాలకు తెలిసే విధంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు,

బ్రిటిష్ సామ్రాజ్య వాదులను ఈ దేశం నుండి తరిమేసేందుకు సాగిన స్వతంత్ర సమరశీల పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ అశేష త్యాగాలను చేసిందని, నిజాం నిరంకుశ పాలనకు అంతమొందించేందుకు సమరశీల పోరాటాలు చేసిందని గుర్తు చేశారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపించి 4 వేల గ్రామాలకు విముక్తి చేసి పది లక్షల ఎకరాలు భూములను చర నుండి విడిపించి పేదలకు పంచిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీదని కొనియాడారు. గ్రామస్థాయి మండలం స్థాయి,ప్రజా సంఘాల మహాసభలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కోరారు. ఉద్యమం దౌర్జన్యం, అణచివేత , దోపిడీకి వ్యతిరేకంగా ఒక శతాబ్దపు సాహసోపేతమైన ప్రతిఘటనను తిరిగి చూసిందన్నారు. భారత కమ్యూనిస్టు ఉద్యమానికి చెందిన వందల వేల మంది విప్లవకారుల త్యాగాల శతాబ్ది ఇది సమానత్వం మరియు నిజమైన ప్రజాస్వామ్య సమాజం కోసం తమ జీవితాలను త్యాగం చేసిందన్నారు. ఈ మార్గంలో వేలాది మంది కేడర్ అమరులయ్యారన్నారు, చాలా మంది రాజ్య అణచివేత, హింస , అణచివేతకు అనంతమైన ప్రయత్నాల నేపథ్యంలో కలలు మరియు పోరాటాన్ని ముందుకు తీసుకువెళుతున్నారు.కమ్యూనిస్టులు తమ స్వీయ-ప్రభావవంతమైన పని ద్వారా, సమాజంలో సుదూర మార్పులను తీసుకురావడానికి వందల మిలియన్ల మంది ప్రజలను కార్యాచరణలోకి తీసుకువచ్చారన్నారు. కార్మికులను , రైతులను వారి



హక్కుల కోసం పోరాడటానికి సమీకరించారన్నారు, సమాజంలోని అట్టడుగు, దోపిడీ అణగారిన వర్గాల కోసం సమాజాన్ని మరింత జీవించగలిగేలా చేయడానికి ప్రజల చైతన్యాన్ని ప్రగతిశీల దిశలో మార్చడానికి కృషి చేసిందన్నారు. దోపిడీ అంతం అవుతుందని కమ్యూనిస్టు ఉద్యమానికి తెలుసన్నారు, ప్రపంచవ్యాప్తంగా అణగారిన ప్రజలు దేశాల హక్కుల కోసం ఎర్ర జెండా నిలబడిందన్నారు. ఈ కార్యక్రమంలో పి ప్రభాకర్, రాములమ్మ, సావిత్రమ్మ, మహబూబాబాద్, పి రామచందర్, బి బాబు, ఈ హనుమంతు, బి అంజిలమ్మ, నెల్లికుంట సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఉత్సవాలను వాడవాడలో నిర్వహించాలి..!

సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపు

**నందిగామ, డిసెంబర్ 20(ప్రజాజ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26న 2000 24 డిసెంబర్ 26 తో 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరాల వసంతంలోకి అడుగుపెడుతున్న కమ్యూనిస్టు పార్టీ



చరిత్రను నేటి తరానికి తెలిసే విధంగా వాడ వాడల ఉత్సవాలను నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. 100 సంవత్సరాల ఉత్సవాల వాళ్ పోస్టర్స్ ను నేడు నందిగామ మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి గడ్డం జంగయ్య ఆధ్వర్యంలో విడుదల చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తో పాటు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఏర్పడిన తర్వాత దేశంలో అనేక కుట్ర కేసులు బనాయించి కమ్యూనిస్టు యోధులను జైల్లో బంధించిన ఈ రాజ్యానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాటి నుండి నేటి వరకు పోరాడుతూనే ఉన్నదని ఆయన అన్నారు ఏ దిక్కులేని వాళ్లకు ఎర్రజెండ్ ఏ దిక్కు అని ప్రజలు నమ్మి ఎర్రజెండ చేత పట్టుకొని నేటికి పోరాటాలు నిర్వహిస్తున్నారని అన్నారు. సిపిఐ పార్టీ లేకపోతే దేశంలో అరాచకాలు ఆర్థిక దోపిడీ పెట్రేగిపోయే వి అని వారు అన్నారు కమ్యూనిస్టుల పోరాటాల వల్ల ఉద్యోగులకు కార్మికులకు కష్టజీవులకు మహిళలకు న్యాయం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు నందిగామ మండల కార్యదర్శి గడ్డం జంగయ్య కొత్తూరు మండల కార్యదర్శి ఎం డి అఖిల్ నాయకులు అజ్మత్ మైసయ్య లక్ష్మయ్య రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు నైపుణ్యం అవసరం

షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

### కాకతీయ హై స్కూల్ 14వ వార్షికోత్సవం

**నందిగామ, డిసెంబర్ 21(ప్రజాజ్యోతి):** ప్రతీ విద్యార్థికి చదువుతో పాటు నైపుణ్యం కూడా ఉండాలని అప్పుడే ఏ రంగంలో అయిన రాణించగలమని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలో ని గ్రీన్ పార్క్



ఫంక్షన్ హల్ లో కాకతీయ హై స్కూల్ 14వ వార్షికోత్సవానికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ నరేందర్, సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు టీవీ రంగయ్య, కౌన్సిలర్ ప్రేమలత యుగంధర్ తదితరులు విశిష్ఠాథితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం మాజీ ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మెరుగైన విద్య అందించాలని 14 ఏళ్ల క్రితం కాకతీయ హై స్కూల్ ను ప్రారంభించారాని ఈ సందర్భంగా కాకతీయ హై స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో అత్యున్నత స్థానాలలో భారతీయులే ఉన్నారని చదువుతో పాటు నైపుణ్యం ఉంటే ఏ రంగంలో అయిన రాణించవచ్చని తెలిపారు. నాణ్యమైన విద్య అందుబాటులో లేకపోవడంతో నేడు విద్యను కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దేశంలో విద్య పరంగా అసమానతలు ఏర్పడడం వల్ల అందరికీ ఒకే రకమైన విద్య అందడం లేదని వెల్లడించారు. ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థి కార్పొరేట్ పాఠశాలలో చదివే విద్యార్థితో పోటీ పడలేక పోతున్నారని నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో విఫలం అవుతున్నామని పేర్కొన్నారు. భవితరాలు ప్రపంచంతో పోటీ పడాలంటే ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ స్కూల్ ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి,మున్సిపల్ చైర్మన్ నరేందర్, కౌన్సిలర్ ప్రేమలత,టి వి రంగయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## తల్లిదండ్రుల చేతుల్లో విద్యార్థుల ఆరోగ్యం..

– ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ

**పరిగి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):** తల్లిదండ్రులు తమ పిల్లలకు పోషక విలువలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని, ఆరోగ్యవంతంగా ఉండడానికి స్థానికంగా దొరికే పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, పాలు పాల ఉత్పత్తులను, అందించాలని పిల్లల ఆరోగ్యం





తల్లిదండ్రుల చేతుల్లోనే ఉందని పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూరు ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ తెలియజేశారు. పాఠశాల లో శనివారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం సందర్భంగా బడిలో అహారోత్సవం నిర్వహించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు తయారుచేసిన పోషక విలువలతో కూడిన, స్వీట్స్ చెక్కి పట్టీలు, పాయసం సేమియా, ఇలా రకరకాల వంటకాలను ప్రదర్శించి పోషక విలువలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏ కృష్ణయ్య, ఎన్ నర్సింలు, రాజు, కవిత విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ ని ఏక వచనంతో ఎవరు సంబోధించిన ఊరుకునే ప్రసక్తే లేదు

**కూకట్ పల్లి, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని ఏక వచనంతో ఎవరు సంబోధించిన ఊరుకునే ప్రసక్తే లేదని తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ అన్నారు. పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ఉద్దేశించి అవమానపరిచే విధంగా బిజెపి నాయకుడు కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి పిలుపుమేరకు శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షాను కేంద్రం మంత్రివర్గం నుంచి తొలగించాలని అంబేద్కర్ గురించి చులకనగా మాట్లాడినందుకు దేశ ప్రజలందరికీ క్షమాపణలు చెప్పవలసిందిగా, పార్లమెంటు



ముందు ముక్కు నేలకు రాయాల్సిందిగా డిమాండ్ చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా రాజకీయాలలో ఉండే అర్హత లేదని, ఈ దేశంలో అదాని, మోడీ, బీజేపీ మాత్రమే ఉండాలని బీజేపీ చూస్తుందని తెలిపారు. ప్రతీ పౌరుడి సమానత్వం కోసం రాహుల్ గాంధీ పోరాడుతున్నారని అన్నారు. కుల, మత, ధనిక అంతరాలను సూచించే మను ధర్మశాస్త్రం ను బీజేపీ అనుసరిస్తుందని, అంబెద్కర్ పేరు తలచడాన్ని అమిత్ షా తప్పుపట్టడం అంటే అంబెద్కర్ ను అవమానించడమే అని అన్నారు.

అట్టడుగు వర్గాలకు దేవుడు అంబెద్కర్ అని, రాజ్యంగం ను తొలగించాలనే బీజేపీ కుట్ర బయటపడిందని తెలిపారు. అంబెద్కర్ ఔనత్యాన్ని చాటింది నెహ్రూ అని, గాంధీ కుటుంబం పార్టీ అంటున్న మోడీ..మూడు సార్లు సీఎం గా, మూడు సార్లు పీఎం గా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం అంబెద్కర్ పేరు లేకుండా చేసే కుట్ర చేస్తుందని అన్నారు. భవిష్యత్ లో ఒకే ఎన్నిక, ఒకే పార్టీ, ఒకే వ్యక్తి అనే కుట్ర కు బీజేపీ తెరలేపిందని అన్నారు.

## ఏమోర్ హాస్పిటల్ యాజమాన్యాన్ని కలిసిన హెచ్ ఏ ఏల్, హెచ్.ఏ.డబ్యూ యూనియన్ నాయకులు

**బాలానగర్, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని పారిశ్రామిక వాడలోని హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ (హెచ్.ఏ.డబ్యూ) వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు ఆధ్వర్యంలో హెచ్.ఏ.డబ్యూ యూనియన్



నాయకులు ఏమోర్ హాస్పిటల్ ను సందర్శించారు. హెచ్ ఏ ఎల్ కు నూతనంగా నాలుగు హాస్పటల్స్ ఎంప్యానెల్ అయిన సందర్భంగా కూకట్ పల్లి వై జంక్షన్ వద్దనున్న ఏమోర్ స్పిటల్ ను సందర్శించి ఎండీ కిషోర్ రెడ్డిని, మెడికల్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు హెచ్.ఏ.ఎల్ నుండి వచ్చే ఎంప్లాయిస్ మరియు అధికారుల డిపెండెంట్స్ పేషెంట్స్ కు అన్ని రకాల మెరుగైన సేవలు అందించాలని వైద్యులకు తెలిపారు. అందుకు వారు స్పందిస్తూ పేషెంట్స్ కి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. మా ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని వాటిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కూతాడి కృష్ణ, సహాయ కార్యదర్శి వెంకటపతి, జాయింట్ సెక్రటరీ నాగార్జున, ఆర్గనైసింగ్ సెక్రటరీ పోలేపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

– తహసిల్దార్ అయ్యప్ప
– ప్రతి సోమవారం ఇబ్రహీంపట్నంలో ప్రజావాణి

**యాచారం, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ అయ్యప్ప శనివారం పేర్కొన్నారు. జిల్లా కలక్టర్ ఆదేశాలమేరకు ఇబ్రహీంపట్నంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో ప్రతి సోమవారం ఇబ్రహీంపట్నం డివిజన్ కు సంబంధించిన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసిల్దార్ పేర్కొన్నారు. ఉదయం 10బీ30 నుండి మద్యాహ్నం 2 వరకు ప్రజావాణి నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రజల వినతులు, విర్యాదులు, అర్జీలు, దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు ప్రజావాణి నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజావాణిలో రెవెన్యూ విభాగానికి సంబంధించిన వినతులే కాకుండ ఇతర శాఖలకు సంబంధించిన వినతులు కూడ స్వీకరించబడునట్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి ప్రజావాణిలో ఫిర్యాదులు అందజేయాలని సూచించారు.

# జూనియర్ కళాశాల సందర్శన

**చొప్పదండి ,డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ ఆదేశానుసారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జి. జగన్ మోహన్ రెడ్డి చొప్పదండి ప్రభుత్వ జూనియర్



కళాశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యాధికారి విద్యార్థులు, కళాశాల సిబ్బందితో సమావేశము నిర్వహించి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఏ విధంగా చదవాలి అని సూచనలు ఇచ్చారు. విద్యార్థులు పరీక్షలలో100 శాతం ఉత్తీర్ణులయ్యే విధంగా కృషి చేయాలని అధ్యాపకులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ ఏ. శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన ట్రస్ట్‌కు విరాళం

**చొప్పదండి ,డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):**
చొప్పదండిలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటు కు చొప్పదండి పట్టణానికి చెందిన ఎలిగేటి సూర్యకళ – రాములు 54,516 రూపాయల విరాళం ఆలయ కమిటీ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్,



ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం ఉపాధ్యక్షులు ఎన్న%శీ% మునిందర్, మునిగాల సుధాకర్, ఎలిగేటి రాములు, పోరండ్ల భాస్కర్, పోతు రాజు, కెల్లేటి మల్లేశం తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**సుల్తానాబాద్ డిసెంబర్ 21(ప్రజా జ్యోతి)**
సుల్తానాబాద్ మండలంలోని దుబ్బపల్లి గ్రామ శివారులోని మైనారిటీ గురుకుల పాఠశాల కరీంనగర్ బాలురు 3 లో శ్రీనివాస రామానుజం జయంతిని పురస్కరించుకొని జాతీయ






గణిత దినోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా మైనారిటీ గురుకులాల సమన్వయ అధికారి కె. సురేష్ గారు, అకాడమిక్ కోఆర్డినేటర్ మహమ్మద్ మీరాజ్ గారు హాజరైనారు. ఈ సందర్భంగా ముఖ్యమైన అతిథులు మాట్లాడుతూ గణిత శాస్త్రనికి శ్రీనివాస రామానుజం చేసిన కృషిని కొనియాడుతూ విద్యార్థులు గణితం పై పట్టు సాధించాలని, భవిషత్తులో అన్ని పోటీ పరీక్షల్లో గణితమే ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన గణిత ప్రాజెక్టులను చూసి, విద్యార్థులను, గణిత ఉపాధ్యాయులను అభినందించారు. ప్రిన్సిపాల్ చంద్రమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు గణితం పట్ల భయాన్ని విడిచిపెట్టాలని, గణితన్ని ఇష్టపడి చదువాలని, మన దైనందిన జీవితంలో గణితం చాలా ముఖ్యమని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమం నిర్వహించిన గణిత ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్, గణిత ఉపాధ్యాయులు వి. నవనీత్ రెడ్డి, గుర్రం శ్రీకాంత్, జె. నవతా రాణి, డిప్యూటీ వార్డెన్ ఉస్మాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో ఆర్థిక సాయం


**చొప్పదండి, డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి సింగిల్ విండో సభ్యుడైన చాకుంట



గ్రామానికి చెందిన సాయిళ్ళ కొమురయ్య ఇటీవల మరణించారు. కాగా మృతుని కుటుంబ సభ్యులకు విండో తరఫున చైర్మన్ మల్లారెడ్డి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ లంబు రాజిరెడ్డి, సొసైటీ కార్యదర్శి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జెడ్ పి హెచ్ ఎస్ లో ఆహారోత్సవం

**చొప్పదండి ,డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం తెలంగాణ పోషణ ఆహారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి సాంబయ్య, శ్రీధర్ రెడ్డి, జలపతి, జలీల్, పద్మ, పుష్పలత, సత్యనారాయణ, శారద ,సుధారాణి, షరీఫ్, పాషా, వీరేందర్, శారద, సమత తదితరులు పాల్గొన్నారు.




# జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో ప్రతిభ చాటిన అల్ఫోర్స్ ఐఐటి అకాడమీ విద్యార్థి

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి,** హ్యాండ్ బాల్ కు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందినదని, ఒలింపిక్స్ లో ప్రత్యేకత కలిగినటువంటి క్రీడా అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ ఐఐటి అకాడమీ ప్రాంగణంలో విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించి నందుకు, ప్రతిభ చాటినందుకు ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడ పట్ల ఆసక్తి కనబరిచే విధంగా నిపుణులైన వ్యాయామ అధ్యాపకులచే శిక్షణ ఇప్పిస్తూ వారికి ఇష్టమైన రంగంలో నైపుణ్యం సాధించే విధంగా ప్రోత్సాహం అందించడమే కాకుండా వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటటువంటి పోటీలకు సైతం ఎంపిక చేసి అన్ని వనరులను కల్పిస్తున్నామని చెప్పారు.
ఈ క్రమంలో అకాడమీకు చెందినటువంటి పీ.పార్థు రెడ్డి పంజాబ్ లోని లుధియానాలో నిర్వహించినటువంటి జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు వారు ప్రశంసించారు. అసమాన ప్రతిభను కనబరిచిన విద్యార్థికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాభినందనలు తెలియజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి క్రీడా స్ఫూర్తిగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



# మద్యం సీసాల పై.. సిండికేట్ సంతకం...

- బెల్ట్ షాపుల కోసం ప్రత్యేకంగా దుకాణం
- తనిఖీలు చేసేది సిండికేట్ సభ్యులే
- అధిక ధరలకు మద్యం విక్రయాలు
- "మామూలు"గా తీసుకుంటున్న అధికారులు

**హుజురాబాద్, డిసెంబర్ 21, ప్రజా జ్యోతి :**
ఓ ప్రభుత్వ శాఖ నే తమ చెప్పు చేతుల్లో పెట్టుకొని సిండికేట్ ముఠాగా ఏర్పడి నిర్భయంగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. అధికారుల అండదండలు ఉండడంతో వారి ఆగడాలు అన్నీ ఇన్ని కావు. అధికారులు చేయాల్సిన తనిఖీలు సైతం ఈ సిండికేట్ ముఠానే చేస్తుందంటే వీరి దందా ఏ స్థాయిలో కొనసాగుతుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. వీరి ఆగడాలపై ఫిర్యాదులు చేసిన, వార్తా కథనాలు ప్రచురితమైన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారంటే సిండికేట్ దారులకు అధికారులకు ఎంత సాన్నిహిత్యం ఉందో తెలుస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చర్యలు తీసుకోవలసిన అధికారులే సిండికేట్ ముఠాకు వంత పాడుతుండడంతో వీరి దందా అడ్డు అదుపు లేకుండా కొనసాగుతుంది. హుజురాబాద్ ఎక్సైజ్ శాఖ పరిధిలో సుమారు17 మద్యం దుకాణాలు ఉన్నాయి. ఆయా షాప్ ల యజమానులంతా సిండికేట్ గా మారి బెల్ట్ షాపు నిర్వహించే వారికి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. బెల్ట్ షాపులకు విక్రయించే మద్యం సీసాల పై "సిండికేట్ సంతకం" ఉండాల్సిందే. లేనట్లయితే బెల్ట్ షాపు నిర్వాహకుల వద్ద ఉండే మద్యం సీసాలను సీజ్ చేయడంతో పాటు జరిమానా విధిస్తున్నారు.

### - తనిఖీలు చేసేది సిండికేట్ సభ్యులే

ఒక్కో గ్రామంలో సుమారు నాలుగు నుండి పది వరకు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. బెల్ట్ షాపులకు మద్యం అమ్మేందుకు సిండికేట్ నియమ నిబంధనలు ఏర్పాటు చేసింది. ఆ నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తే బెల్ట్ షాప్ మూసి వేయిస్తున్నారు సిండికేట్ సభ్యులు. సిండికేట్ పరిధిలోని బెల్ట్ షాపులలో సిండికేట్ సంతకం లేని మద్యం విక్రయిస్తే జరిమానాలు విధిస్తున్నారు. బెల్ట్ షాపుల నిర్వహణను పర్యవేక్షించేందుకు సిండికేట్ సభ్యులు ఏకంగా తనిఖీలు చేసేందుకు ఒక టీంను ఏర్పాటు చేసింది. గతంలో ఎక్సైజ్ శాఖ చేయాల్సిన విధులన్నీ సిండికేట్ సభ్యులే చేస్తుండడం కాస్త విడ్డూరంగా ఉన్న అది మాత్రం నూటికి నూరుపాళ్లు సత్యమే.

### - అధికారాలు బదిలీ చేశారా...?

ఎక్సైజ్ శాఖ అధికారాలను సిండికేట్ సభ్యులకు బదిలీ చేశారా...? లేదా ఎక్సైజ్ శాఖలోనే సిండికేట్ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చారో...? అర్థం కావడం లేదని పలువురు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఏకంగా సిండికేట్ దారులు నలుగురు సభ్యులతో బెల్ట్ షాపులను తనిఖీ చేసేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నారు. ఇటు వైన్ షాప్ లపై, అటు బెల్ట్ షాపులపై ఎలాంటి పర్యవేక్షణ చేయని ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నట్టా... ? లేనట్టా అనే ప్రశ్నలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. మద్యం దుకాణాలను తనిఖీ చేయాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో పలు విమర్శలకు తావిస్తుంది.

### - కల్తీ మద్యం విక్రయాలు

అడ్డుకోవాల్సిన అధికారులు అండగా ఉండడంతో మద్యం



వ్యాపారుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. అధికారులు మద్యం దుకాణాలను తనిఖీలు చేయకపోవడంతో మద్యాన్ని కల్తీ చేసి విక్రయిస్తున్నారు. ఇదంతా బాహాటంగానే జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

### - "మామూలు"గా తీసుకుంటున్న అధికారులు

మద్యం వ్యాపారులు ఇష్టానుసారంగా విక్రయాలు కొనసాగిస్తున్నప్పటికీ అధికారులు "మామూలు"గా తీసుకోవడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న అటువైపు ఎక్సైజ్ శాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. కల్తీ మద్యాన్ని సైతం విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్న తనిఖీ లు చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

పీ హెచ్ సి లో ప్రసవాల సంఖ్య పెంచండి .. మాతా శిశు మరణాలను నివారించాలి

ఆరోగ్య మహిళపై విస్తృత అవగాహన కల్పించాలి: కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 21,(ప్రజాజ్యోతి)**
ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటిస్తూ



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్యాధికారులు, పీహెచ్ సీ మెడికల్ ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశం లో కలెక్టర్ మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పీహెచ్ సీల్లో ప్రసవాల సంఖ్య పెంచి.. మాతా శిశు మరణాలను నివారించాలని ఆదేశించారు.
నెలాఖరులోగా తమకు నిర్దేశించిన ప్రసవాల లక్ష్యం చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్లు చేసిన ప్రసవాల గురించి అడిగి తెలుసుకున్నారు.
ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ సమయంలో మెడికల్ ఆఫీసర్ ఉన్నది లేనిది రికార్డు నమోదు చేయాలన్నారు.




### ఆరోగ్య మహిళపై అవగాహన కల్పించాలి

తమ తమ పీహెచ్ సీ పరిధిలో ఆరోగ్య మహిళ కార్యక్రమం పై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. 13 ఏళ్లు దాటిన వారందరికీ ఆరు నెలలకోసారి స్క్రీనింగ్ నిర్వహించి అన్ని వైద్య పరీక్షలు చేయాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు తప్పనిసరిగా చేయించాలన్నారు. పరీక్ష ఫలితాల వివరాలను నమోదు చేయాలన్నారు. బీపీ, షుగర్, రక్తహీనత, క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. క్యాన్సర్ ను మొదటి దశలో గుర్తిస్తే చికిత్సతో నయం చేయవచ్చన్నారు. శుక్రవారం సభకు మెడికల్ ఆఫీసర్లు విధిగా హాజరు కావాలన్నారు. తమ సెంటర్ పరిధిలో మందులు వృథా కాకుండా చూడాలన్నారు. ప్రతివారం సీడీపీఓ, సూపర్ వైజర్, ఆశా వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలుసుకోవాలన్నారు. అంకితభావంతో విధులు నిర్వర్తిస్తే మంచి పేరు దానంతట అదే వస్తుందని పేర్కొన్నారు.

### మాతా శిశు మరణాలు జరగకుండా చర్యలు

ఆస్పత్రుల్లో మాతా శిశు మరణాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల సాయంతో గర్భిణీలు ప్రతినెల పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు. హై రిస్క్ కేసుల విషయంలో నిపుణులను సంప్రదించాలన్నారు. అనంతరం యండీఆర్, సీడీఆర్ కేసుల గురించి చర్చించారు. వారి కుటుంబ సభ్యులను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు.
ఈ కేసులకు సంబంధించి ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు 29,712 మందికి ఆరోగ్య మహిళ కింద పరీక్షలు నిర్వహించినట్లు డీఎంహెచ్ వో వెంకటరమణ తెలిపారు.
ఈ సమావేశంలో ఎంసీహెచ్ పీవో డాక్టర్ సనా, డిప్యూటీ డీఎంహెచ్ ఓ చందు, డీఐఓ సాజిదా, పీఓ డీటీ టీ ఉమశ్రీ, జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యను తీర్చిన ఎమ్మెల్యే

**చొప్పదండి ,డిసెంబర్ 21 ( ప్రజాజ్యోతి):** గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యపై సిపి అభిషేక్ మహంతితో మాట్లాడి పరిష్కరించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు రోజులుగా గంగాధర్ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీస్



కానిస్టేబుల్ ను ఏర్పాటు చేసి నియంత్రిస్తున్నారు. పోలీస్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది చౌరస్తాలోని రోడ్డు పక్క ఆక్రమణలు తొలగించారు. చౌరస్తాలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారి ప్రజలు ఇబ్బంది పడేవాళ్ళని, ట్రాఫిక్ ఇబ్బందుల గూర్చి పలు పత్రికల్లో కథనాలు కూడా ప్రచురితమయ్యాయని, ట్రాఫిక్ సమస్యను తీర్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ఈ సందర్భంగా పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

**సుల్తానాబాద్, డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి ):** టేబుల్ టెన్నిస్ క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చి సత్తా చాటారు.




పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ పోటీలలో మెన్, ఉమెన్,అండర్- 11,13,15,17,19 బాల బాలికల విభాగంలో మొదటి స్థానాలు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబ రిచి రాణించాలని, వ్యాయామ ఉపాధ్యాయులకు ఇస్తున్న ప్రోత్సాహంతో, విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీస్తూ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రధానం

**చొప్పదండి ,డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి):** రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో నెహ్రూ యువ కేంద్ర, నవతరం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడల పోటీలు నిర్వహించారు. కోకో,




కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన వారికి మెమెంటోలు, సర్టిఫికెట్లు, స్పోర్ట్స్ కిట్లు ప్రధానం చేశారు. మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్, నవతరం యూత్ అధ్యక్షుడు సాయి గణేష్, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు చల్లా అనూష్, ఆకాష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గీర్వాణి లో ధ్యాన దినోత్సవం

**చొప్పదండి ,డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి):**
గీర్వాణి విద్యాలయంలో అంతర్జాతీయ ప్రథమ ద్యాన దినోత్సవాన్ని జరుపుకున్నారు. చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ ధ్యానం అనేది చికాకుగా ఉన్న మనసును శాంతపరిచి మీలో దాగి ఉన్న అనంతమైన శక్తి మూలాన్ని గుర్తించడంలో సహాయపడే



ఒక నైపుణ్యం వంటిదని అన్నారు. ధ్యానం చేయడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని ,రోగనిరోధక శక్తిని పెంచుతుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, హైమావతి, సంజన, అనూష, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

### పాఠశాలలో ఘనంగా జరుపుకున్న జాతీయ గణిత దినోత్సవం

**మెట్ పల్లి, డిసెంబర్21, ప్రజా జ్యోతి :**
జాతీయ గణిత దినోత్సవ పురస్కరించుకొని ముందస్తుగా ఇబ్రహీంపట్నం మండలం వర్ష కొండ ఎంపీ పిఎస్ పాఠశాల లో ఘనంగా నిర్వహించినారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి బండారి మధు పాల్గొన్నారు. భారతదేశ గణిత శాస్త్రవేత్త రామానుజం చేసిన అద్భుతమైన కృషి ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న గుర్తు చేసుకోవడం గణితశాస్త్రం పట్ల అవగాహన పెంచడానికి దోహదపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయ్ భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, భారతీయ రాణి, నవత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# కార్మిక హక్కుల సదస్సు సుజయప్రదం చేయండి

**జూలూరుపాడు/ డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** డిసెంబర్ 23 వ తారీఖున జూలూరుపాడు మండల కేంద్రంలోని ఎల్లంకి గార్డెన్లో తెలంగాణ విశ్వహిందూ మహాసంఘ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే కార్మికుల సమస్యల పరిష్కార సభను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర విశ్వహిందూ మహా సంఘ్ అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు పిలుపునిచ్చారు. శనివారం ఎల్లంకి గార్డెన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 23వ తారీఖున మధ్యాహ్నం 12



గంటలకు ర్యాలీ జరుగుతుందని అనంతరం జరిగే శాంతియుత సభకు ప్రజలు తరలిరావాలని ఈ సభలో కార్మికుల సమస్యలను పరిష్కారం కోసం చర్చిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ బిజెపి బి జె ఎం సి జాతీయ అధ్యక్షులు అర్నాబ్ చటర్జీ, జాతీయ చైర్మన్ బిశ్వప్రియ రాయి చౌదరి, బిజెపి జాతీయ నాయకులు భారత ప్రభుత్వ సలహాదారు కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ మంత్రిత్వ శాఖ రామ్కుమార్ వాలియా, మహారాష్ట్ర రాష్ట్ర మహామంత్రి మహావీర్ కొరవి, బిజెపి బీజేఎంసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ప్రశాంత్ కుమార్, బిజెపి బిజె యం సి నేషనల్ జనరల్ సెక్రెటరీ యష్ పవర్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోడం సీతాకుమారి, భూక్య రవి, కుదురుపాక నిర్మల, పైదా సోము తదితరులు పాల్గొన్నారు .

## డయాలసిస్ సెంటర్ అందుబాటులోకి తేవాలి

### సిపిఐ పార్టీ నిరసన, వినతిపత్రం అందజేత

**జూలూరుపాడు/డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** జూలూరుపాడు మండల పరిధిలోని బేతాళ పాడు పడమట నర్సాపురం పెద్ద హరిజనవాడ పాపకొల్లు తో పాటు అనంతారం గ్రామాలలో కిడ్నీ సమస్యల బాధితులు పెరగడంతో డయాలసిస్ చేయించుకోవాలంటే దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని, మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ని



ఏర్పాటు చేయాలన్నారు. శనివారం సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డయాలసిస్ సెంటర్ ని కిడ్నీ బాధితుల అవసర నిమిత్తం ఏర్పాటు చేయాలని, దూరప్రాంతాలకు వెళ్లి డయాలసిస్ చేయించుకోవాలంటే స్లాట్ బుక్ చేసిన రోజుల తరబడి అక్కడ డయాలసిస్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం చొరవ తీసుకొని డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అదేవిధంగా పిహెచ్సి ని సి హెచ్ సి గా అప్గ్రేట్ త్వరగా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చంద్ర నరేంద్ర కుమార్, గుండె పిన్ని వెంకటేశ్వర్లు, షేక్ నాగుల్ మేర, షేక్ చాంద్ పాషా రాజు, లచ్చయ్య, శివకృష్ణ వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సర్వ శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి: ( ఏఐ ఏస్ ఏఫ్)

### కస్తూర్బా విద్యార్థులతో కలిసి నిరసన

**జూలూరుపాడు/డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని కస్తర్బా గాంధీ బాలిక పాఠశాల విద్యార్థులకు విద్యను బోధించే ఉపాధ్యాయులు పదవ తారీకు నుండి సమ్మెలో ఉండడం వల్ల విద్యార్థులకు ఎలాంటి తరగతులు జరగడం లేదని, పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఉపాధ్యాయులు సమ్మెలో ఉండడం విద్యార్థులు అయోమయానికి గురి అవుతున్నారని శనివారం పాఠశాల ఎదుట అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో విద్యార్థులు కలిసి నిరసన




కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశి (ఏ.ఐ.ఏస్.ఏఫ్) మండల కార్యదర్శి ఎస్ కె. చాంద్ పాషా మాట్లాడుతూ గత 12 రోజులగా ఉపాధ్యాయులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించడం లేదని, ఇక్కడ 06 వ తరగతి నుంచి 12వ తరగతి విద్యార్థులు చదువుకుంటున్నారని అన్నారు. కొన్ని రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్, పదవ తరగతి పరీక్షలు షెడ్యూల్ విడుదల చేయడం జరిగింది. ఈ సమయంలో ఉపాధ్యాయులు లేకపోతే విద్యార్థులు ఎలా చదువుకుంటారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి ఉపాధ్యాయులను అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కేజీబీవి ఉపాధ్యాయుల డిమాండ్స్ న్యాయమైనవే రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపాధ్యాయుల మరి విద్యల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమండల నాయకులు , అనిల్ బాలాజీ , సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పరిశీలన

**ఇల్లందు/ డిసెంబర్ 21, (ప్రజాజ్యోతి) :** ఈ నెల 23న జెకె కాలనీలోని బ్లాక్ డైమెండ్ స్టేడియంలో జరగనున్న సింగరేణి దినోత్సవ వేడుకల ఏర్పాట్లను శనివారం ఏరియా జీఎం వీసం కృష్ణయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి దినోత్సవ వేడుకల్లో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్, తెలంగాణ రుచులతో కూడిన స్టాల్స్, సింగరేణి పుట్టినిల్లు చరిత్ర ఫోటో ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలిపారు. వేదిక



ఏర్పాట్లు, పార్కింగ్ సౌకర్యం, సాంస్కృతిక కార్యక్రమాలు, త్రాగునీరు, షామీయానాలు, అంబులెన్స్, ప్రథమ చికిత్స కోసం డాక్టరు, సిబ్బంది ఏర్పాటు, తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జిఎం బొల్లం వెంకటేశ్వర్లు, డిజిఎం (ఇ అండ్ యం) నాగరాజు నాయక్, డిజిఎం (పర్సనల్) జివి. మోహన్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, డిజియం (సివిల్) రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ టిఓ కార్యాలయంలో త్రిమూర్తులు

### వారు చెపితే అంతా ఓకే

### ఆ ముగ్గురు మాటున నడుస్తున్న నయా దందా

**కొత్తగూడెం / లక్ష్మీదేవిపల్లి / డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** ఆ కార్యాలయంలో అధికారుల ఆదేశాలు చెప్పిన చెల్లవు. పాటించాల్సిన





నిభందనలు నిలువునా పాతరేసి ఆ ముగ్గురే త్రిమూర్తుల అవతారం ఎత్తి త్రినయంగా వ్యవహరిస్తున్నారు. అదేమిటని ప్రశ్నిస్తే మేము చెప్పిందే శాసనమిక్కడ ఎవరికి చెప్పుకున్న ఏమి చేయరు ఇక్కడా అన్నచందంగా సాక్ష్యాత్తు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో ఆ త్రిమూర్తుల కనుసన్నల్లో రాజ్యమేలుతుంది. ఆ కార్యాలయం ఎక్కడో కాదు. కొత్తగూడెం పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న జిల్లా రవాణా శాఖ కార్యాలయం. ఈ కార్యాలయంలో ఏజెంట్లు దళారుల పెత్తనం ఒకవైపు అయితే, ఆ ముగ్గురు శాసించే శాసనం కార్యరూపం దాల్చాల్సిందే.


ప్రజాజ్యోతి

ఇక్కడంతా...

దళారులదే పెత్తనం

వాహనదారులను దోచుకుంటున్నవైనం చోద్యం చూస్తున్న అధికారగణం

కొత్తగూడెం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహిస్తున్న విధుల వ్యవహారం పరిశీలిస్తే ఆ త్రిమూర్తులు పన్నిన చక్రవ్యూహాన్ని దాటాలంటేనే సాహసోపేతమైంది. వాహన దారుల రిజిస్ట్రేషన్లు, లైసెన్స్ లు, బ్రేక్ , లెసెన్స్ బ్యాడ్జి, వాహన ఇన్సూరెన్సు వీటిని అన్నింటిని వాహన దారుడు చేతుల మీదుగా రావాలంటేనే ఆ త్రిమూర్తుల చేతులు తడిపితేనే పని చకచక సాగుతుంది. రామవరం ప్రాంతంలో ఉన్న వెహికిల్ డ్రైవింగ్ టెస్టులను పరిశీలిస్తే విస్తూ పోయే నిజాలు కళ్లకు కొట్టొచ్చినట్లు కనపడుతాయి. జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో అధికారులు స్వయంగా పరిశీలించి వాహన దారుడికి మంజూరు చేయాల్సిన పత్రాలను ఈ త్రిమూర్తుల కనుసన్నల్లోనే జారీ అవుతుండడం విశేషము. ఈ త్రిమూర్తులు ఎవరు అనుకుంటున్నారంటే రవాణా శాఖ కార్యాలయం అధికారికి అత్యంత సన్నిహితంగా వ్యవహరించే ముగ్గురే ముగ్గురు లక్ష్మణ్, ప్రసాద్, సైదులు వీరిపట్ల పలు ఆరోపణలు వాహనదారుల నుంచి వెలువడుతున్నపటికి పట్టనట్లు వ్యవహరించడం వెనుక అయ్యవారి ఆశీర్వాదం బలంగా ఉన్నట్లు కనిపిస్తుంది.

# ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజం వైపు చూస్తున్న ప్రజలు

### వర్గ పోరాటాలు విస్తృతంగా నిర్వహించాలి

### ఆదివాసి, దళిత సమస్యలపై ఉద్యమించాలి

**ఇల్లందు/ డిసెంబర్ 21, (ప్రజాజ్యోతి) :** ప్రపంచవ్యాప్తంగా ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు బి.వెంకట్ పేర్కొన్నారు. ఇల్లందులో జరుగుతున్న సీపీఎం జిల్లా 3వ మహాసభలు శనివారం రెండవ రోజు



కొనసాగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టు సిద్ధాంతాలే శరణమని తెలిపారు. వర్గ పోరాటాలు విస్తృతంగా నిర్వహించాలని, ఆదివాసి, దళిత సమస్యలపై ఉద్యమించాలని కోరారు. బిజెపి ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. కేరళ తరహా క్షేత్రస్థాయి ఉద్యమాలకు నాంది పలకాలని, అఖిల భారత స్థాయిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యమాల నిలయం కావాలన్నారు. సిపిఎం పార్టీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను చూడవద్దని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దళిత, గిరిజన సమస్యలు వర్గ పోరాటం వర్గ సమస్యల పట్ల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలన్నారు. ఇతర రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ వర్గాల పట్ల పోరాటాలు చేసి పార్టీ బలపడుతుందని తెలిపారు. కేరళ రాష్ట్రంలో క్షేత్రస్థాయి సమస్యలను వెలుగులోకి తీసి వాటి పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేయడం జరుగుతుందని, కేరళ తరహా ఉద్యమాలకు తెర లేపాలన్నారు. రానున్న రోజుల్లో కమ్యూనిజమే దేశానికి దిక్సూచి అనే స్పష్టం చేశారు.

కొత్తగూడెం జిల్లాలో గత ఏడాది కాలంలో రాష్ట్ర స్థాయి ఐద్వా, పర్స సత్యనారాయణ శత జయంతి మహాసభలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మిలిటెంట్ పోరాటాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కావాలని, ప్రస్తుతం పోరాటాలు, ఉద్యమాలకు అనుకూలమైన వాతావరణం ఈ జిల్లాలో ఉందని తెలిపారు. ఎక్కడైతే ఆదివాసి, గిరిజన జాతుల పట్ల జరిగే అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తారో అక్కడ కమ్యూనిస్టుల ఆధిపత్యం పెరుగుతుందని తెలిపారు. సీపీఎం పార్టీ కుటుంబ సభ్యులను ఎప్పటికప్పుడు పరామర్శించాల్సిన అవసరం ఉందని తెలిపారు. యువతకు ఉపాధి కల్పన కోసం ఉద్యమాలు, పోరాటాలు చేయాలని ఉద్యోగుల డిమాండ్స్ కార్యాచరణ



రూపొందించి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న ఆలోచనలకు అనుగుణంగా కమ్యూనిస్టు కుటుంబాలకు వెళ్లి వారిని పరామర్శించి, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఆర్థికంగా దోపిడీకి పాల్పడుతున్న 20 శాతం వర్గంపై 80 శాతం బాధితులను కూడగట్టి వారి పక్కన నిలబడి పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ఉపాధి హామీ పనుల అవకతవకలు, కూలీల పెంపకం, వేతనాల చెల్లింపు కోసం నిరంతరం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులకు మంచి వాతావరణం ఉందని దీన్ని అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎస్సీ, గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై నిరంతర పోరాటాలు చేయాలి. పంచాయతీ పరిధిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం దీక్షలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. రాబోయే ఐదేళ్లలో జిల్లా ను శాసించే విధంగా కమ్యూనిస్టు ఎదగాలన్నారు. సాహిత్యాన్ని చదవాలని, అర్థం చేసుకోవాలని, భారతదేశాన్ని అర్థం చేసుకోవాలంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోరాటాలను అర్థం చేసుకునే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలోని ఆదివాసి గిరిజనులను వదలకుండా వారి సమస్యలపై నిరంతరం వర్గ పోరాటాలకు పిలుపునిచ్చారు. ఎన్నికలు పక్కనపెట్టి ఉద్యమాలు పోరాటాలు చేయాలని కొత్తగూడెం జిల్లాలో పోరాటాలలో నెంబర్ వన్ స్థానంలో నిలవాలని స్పష్టం చేశారు. ముందుగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ రాష్ట్ర, జిల్లా, డివిజన్, ఇల్లందు ప్రాంత నేతలు పాల్గొన్నారు.

# త్రివేణిలో మాథ్స్ ఎగ్జిబిషన్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో మ్యాథ్స్ ఎగ్జిబిషన్ జరిగింది. డిసెంబర్ 22వ తేదీన జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో జరుగుతున్న మ్యాథ్స్ ఫెస్ట్ లో





భాగంగా ఈరోజు మ్యాథ్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది. ఈ ఎగ్జిబిషన్లో విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన అనేక రకాలైన వర్కింగ్ మోడల్స్ ని ప్రదర్శించారు పైథాగరస్ సిద్ధాంతాన్ని వివరిస్తూ, వర్గములను వర్గమూలాలను, ఘన దీర్ఘ సమీకరణాల యొక్క మూలాలు వివరణలతో కూడిన వివిధ రకాలైన వర్కింగ్ మోడల్స్ ను విద్యార్థిని విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. 350 పైగా విద్యార్థులు ఈ గణిత శాస్త్ర ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కృష్ణవేణి కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు రాంబాబు, నవీన్ గార్లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విద్యార్థులు చేసిన ప్రాజెక్టులపై పలు సూచనలు చేశారు. ఈ ప్రదర్శనలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గణిత శాస్త్రం అన్ని శాస్త్రాలకు మూలమని విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని వెలికి తీసే అద్భుతమైన శాస్త్రమని కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణిలో విద్యార్థుల సృజనాత్మక ప్రతిభకు, ఎల్లప్పుడూ పదును పెడుతూనే ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమిత్ షాపై చర్యలు తీసుకోవాలి: అఖిలపక్షం

**మధిర ఆర్సి ప్రజా జ్యోతి**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. శనివారం మధిర కాంగ్రెస్ ఆఫీసు నందు సిపిఎం సిపిఐ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, కాంగ్రెస్ నాయకులు చావా వేణు, సిపిఐ జిల్లా సమితి నాయకులు బెజవాడ రవిబాబు



మాట్లాడుతూ అమిషాను వెంటనే మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని, ఎస్సీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి నిరసనగా రేపు మధ్యలో తెలంగాణ విగ్రహం నుండి మధిర మెయిన్ రోడ్డు మీదగా అంబేద్కర్ సెంటర్ వరకు ఉదయం 1%శీ% గంటలకు నిరసన క్రామం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ కు సంబంధించిన వారు ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు, పట్టణ కార్యదర్శి పడకండి మురళి, నాయకులు తలపోలు రాధాకృష్ణ, పల్లికంటి వెలసన్, పెంటి వెంకటరావు, కాంగ్రెస్ నాయకులుఅద్దంకి రవికుమార్, రామారావు, జాంగిర్ శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి ఓట్ల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# ష్..గప్ చుప్...

### సైలెంట్ గా సెటిల్ మెంటా....?

### పట్టుకున్న ఇసుక లారీ ఆమ్యామ్యాలతో అంతా రైట్ రైట్...

### ఏంది సంగతి చెప్మా..!

**లక్ష్మీదేవిపల్లి/ డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** కంచె చేన్ను మేస్తుందా... అనే చందంగా ఈ శాఖలో అధికారుల వ్యవహార శైలి ప్రశ్నార్థకంగా మారింది. విధుల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అధికారుల రూట్ తప్పుతుందా అనే సందేహం కలగక మానదు. వివరాల్లోకి వెళ్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పాల్వంచ ప్రాంతం నుంచి బయలుదేరిన ఇసుకలారీ లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ ప్రాంతంలో సంబంధిత అటవీశాఖ అధికారి వెంబడించి పట్టుకున్నారు. ఈ సంఘటనలో అసలు



విషయం ఏమిటంటే షేక్ పెద్దబాదుల్లాకు చెందిన లారీ నెంబర్ ఏపి39 టిఎస్9988 తో ఇసుకను లోడ్ చేసుకుని శుక్రవారం బయలుదేరింది. ఆ లారీలో 12 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం కలిగిన ఇసుకను లోడ్ చేసుకుని వెళ్తుండగా చాతకొండ పంచాయతీ ప్రాంతంలో సంబంధిత అటవీశాఖ అధికారి అడ్డు తగిలి పట్టుకున్నారు. ఆ లారీ పట్టుకున్న సమయం రాత్రి 10: 44 నిమిషాలు . అయితే పాల్వంచ ప్రాంతం నుంచి సాయంత్రం 5:45 కు బయలుదేరిన వాహనం అదే రోజున చంద్రుగొండ ప్రాంతానికి తరలించాల్సింది. పాల్వంచ నుంచి చంద్రుగొండ ప్రాంతానికి తక్కువ వ్యవధిలోనే వెళ్లాల్సిన లారీ రాత్రి సమయంలో అటుగా రావడం ఏమిటి.. ఫారెస్ట్ అధికారి అడ్డు తగిలి పట్టుకోవడం ఏంటి... తిరిగి అక్కడి నుంచి వెళ్లిపోవడం ఏంటని అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ విషయంలో ఉన్నతాధికారులు దూర దృష్టితో విచారిస్తే అసలు నిజం నిగ్గు తేలాల్సిన పరిస్థితి ఎదురవుతుంది.



## ఉత్తమ గృహాల పరిశీలన

**ఇల్లందు/ డిసెంబర్ 21, (ప్రజాజ్యోతి) :** సింగరేణి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓల్డ్ కాలనీ, జెకె కాలనీలోని సింగరేణి అధికారులు, ఉద్యోగుల క్వార్టర్స్ లను శనివారం ఏరియా ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ ధనుంజయ రెడ్డితో పాటు కమిటీ సభ్యులు, డిప్యూటీ స్టేట్ ఆఫీసర్ శివ వీరకుమార్, ఎస్సీ సివిల్ వెంకటేశం, సీనియర్ పిఓ



అజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా హరిత గృహాలు ఎంపిక కోసం క్వార్టర్స్ ఆవరణలో పెంచుతున్న మొక్కలు పచ్చదనం ఆహ్లాదకరమైన వాతావరణం తలపించే విధంగా తీర్చిదిద్దిన గృహాలను పరిశీలించి పర్యావరణహితంగా పచ్చదనంతో కళకళ లాడే ఉద్యోగుల క్వార్టర్స్ ఎంపిక చేశారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 23న నిర్వహించే సింగరేణి దినోత్సవం రోజున బహుమతులు ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు.

## గిరిజన గురుకులంలో మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "చిన్నారులతో ముచ్చట్లు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

రఘునాథపాలెం మండలం స్థానిక గిరిజన లిలి గురుకుల ప్రతిభా పాఠశాలలో ఖమ్మం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో



నిర్వహించు "చిన్నారి"కార్యక్రమం లో భాగంగా "చిన్నారులతో ముచ్చట్లు" అవగాహన కార్యక్రమం ప్రిన్సిపాల్ బాలస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ ప్రతినిధి సరికొండ శ్రీలక్ష్మి విద్యార్థులకు బాల్య వివాహాలు,మంచి స్పర్శ –చెడు స్పర్శ, మాదకద్రవ్యాల నివారణ, చిన్నపిల్లల అక్రమ రవాణా, వయస్సు రీత్యా శరీరంలో వచ్చే మార్పులు, చిన్న పిల్లలపై లైంగిక వేధింపులు, ఇంటర్నెట్ దుర్వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు ఇటువంటి అంశాలపై ఎటువంటి ఫిర్యాదులైనా 1098 అను టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ మిట్టపల్లి నరసింహ రావు మాలోతు శ్రీనివాస్, ఉపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ ధ్యాన దినోత్సవం

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 21, ప్రజా జ్యోతి :** ప్రభుత్వ జూనియర్ కళాశాల పిండిప్రోలు నందు ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ వారి సహకారంతో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఖమ్మం వారు ధ్యాన ప్రక్రియ నిర్వహించారు. ధ్యానం వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు ప్రస్తుత పరిస్థితులలో ధ్యాన అవసరాన్ని సదస్సులో పాల్గొన్న వక్తలు వివరించారు. సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అధ్యక్షత



వహించగా విశిష్ట అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి ఐ ఈ ఓ రవిబాబు, రోటరీ క్లబ్ ఖమ్మం ప్రెసిడెంట్ రవీంద్రనాథ్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఖమ్మం కోఆర్డినేటర్ వెంకట, తమ బృందంతో పాల్గొన్నారు కళాశాల అధ్యాపకులు వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, ఎన్ ఎస్ ఎస్ పి ఓ నారాయణరావు, తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కళాశాల, పాఠశాల విద్యార్థులు సుమారు 200 మంది పాల్గొన్నారు. ధ్యానంలో పాల్గొన్న వారందరికీ ఎన్ ఎస్ ఎస్ పి ఓ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్ లో గణిత దినోత్సవం

**చొప్పదండి, డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి):**
జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ముందస్తుగా శ్రీనివాస రామానుజం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీక్షితుల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. గణిత ఉపాధ్యయులు కానిగంటి రాజమౌళి, గోళ్ళ గంగాధర్ లు పాఠశాల విద్యార్థులకు గణిత క్విజ్, గణిత మేల , రామానుజం గూర్చి వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్ కుమార్ , హరిత, వెంకటేశ్వర రావు, ప్రార్థన, శ్రీకాంత్, ఉమాదేవి, అనిత, లక్ష్మి , విద్యార్థులు పాల్గొన్నారు.

## కువైట్.. ఓ మినీ ఇండియా

మొదటిపేజీ తరువాయి..

పట్టిందన్నారు. ప్రతి ఏటా వందలాది మంది భారతీయులు ఇక్కడికి వస్తున్నారని, అలా కువైట్ సమాజానికి భారతీయతను పరిచయం చేశారని మోదీ అన్నారు. భారతదేశ ప్రతిభ, సాంకేతికత, సంప్రదాయాలను మేళవించి కువైట్ నేలను భారతీయ నైపుణ్య రంగులతో నింపారని ప్రశంసించారు. ఈ దేశ వైద్యరంగానికి భారతీయ వైద్యులు,



పారామెడికోలే ప్రధాన బలమన్నారు. 'కువైట్ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో భారతీయ ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా మారింది. ఈ దేశ నేతలతో ఎప్పుడు మాట్లాడినా భారతీయుల గురించి ప్రశంసిస్తూనే ఉంటారు. రెమిటెన్స్‌లను (విదేశీ కరెన్సీ) స్వీకరించడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. మీరంతా కష్టపడి పని చేయడం వల్లే ఈ ఘనత సాధ్యమైంది. భారత్, కువైట్ దేశాలు అరేబియా సముద్రానికి ఇరువైపులా ఉన్నాయి. ఈ రెండు దేశాలను కేవలం దౌత్యసంబంధాలే కలపడం లేదు. హృదయ సంబంధాలు కూడా దగ్గర చేస్తున్నాయి. ఇప్పుడే కాదు.. గతంలోనూ రెండు దేశాల మధ్య సంబంధాలు బాగుండేవి. కువైట్‌కు అవసరమైన మానవ వనరులు, నైపుణ్యత, సాంకేతికతను అందించడం లో భారత్ ముందంజలో ఉంది. రాబోయే కాలంలో ఈ రెండు దేశాలు కేవలం వాణిజ్యపరంగానే కాకుండా పరస్పర శ్రేయస్సు కోరుకునే భాగస్వాములు కూడా అవుతాయి. భారతదేశంలోని స్టార్టప్‌లు, సాంకేతిక కువైట్ అవసరాలకు అత్యాధునిక పరిష్కారాలను చూపించగలవు' అని మోదీ అన్నారు. కొవిడ్ -19 మహమ్మారి సమయంలో భారత్‌కు లిక్విడ్ ఆక్సిజన్‌ను సరఫరా చేసిన కువైట్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా మోదీ కృతజ్ఞతలు తెలిపారు.

## రైతుబంధుపై వాడీవేడీ చర్చ

మొదటిపేజీ తరువాయి..

కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని చెప్పిన కెసిఆర్ ఇప్పుడు వారి గురించి కెటిఆర్ కన్నీరు ఒలకబోస్తున్నారుని పెద్దపల్లి ఎమ్మెల్యే మండిపడ్డారు.కౌలురైతుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. మరో ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ కాళేశ్వరం పేరుతో కరీంనగర్‌కు చుక్కనీరు రాలేదన్నారు. కాళేశ్వరం పేరుతో అడ్డంగా దోచుకున్నారని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు గతంలో కట్టిన ప్రాజెక్టులే శరణ్యమయ్యాయని అన్నారు. అంతకుముందు రైతుభరోసాపై కెటిఆర్ మాట్లాడగా పలువురు సభ్యులు తీవ్ర విమర్శలు గుప్పించారు. కెసిఆర్ పాలనపై మండిపడ్డారు. సాగు విస్తీర్ణం పెరగాలనే ఉద్దేశంతోనే రైతుబంధు ఇచ్చామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. '201920లో సాగు విస్తీర్ణం 141 లక్షల ఎకరాలుంది. 2020-21లో సాగు విస్తీర్ణం 204 లక్షల ఎకరాలని నివేదికలో చెప్పారు. రైతుబంధు ఇవ్వడం వల్లే సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. ఇదే విషయాన్ని ప్రభుత్వం ఇచ్చిన నోట్ స్పష్టం చేస్తోంది. 4.50 లక్షల మంది గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చాం. పోడు పట్టాలున్న గిరిజనులకు రైతుబంధు ఇస్తారో.. లేదో ప్రభుత్వం చెప్పాలి. రైతుబంధుకు కోతలు పెట్టే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. లేకపోతే.. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి గురించి మంత్రి చెప్పేవారు కాదు. తెలంగాణలో పీఎం కిసాన్ సమ్మాన్ 20 శాతం మంది రైతులకే వస్తోంది. రైతుబంధు యథాతథంగా ఇస్తామంటే.. ఈ చర్చ ఎందుకు? పత్తి, కంది 8 నెలల పంట.. ఆర్థిక సాయం ఒక పంటకు ఇస్తారా? రెండు పంటలకు ఇస్తారా అనేది ప్రభుత్వం చెప్పాలి. పామాయిల్, మామిడి, ఉద్యాన పంటలకు రైతుభరోసా ఇస్తారా? 3 పంటలు సాగు చేసే రైతులకు మూడు విడతలుగా ఇస్తారా? మూడో పంటకు ఇవ్వాలని గతంలో రేవంత్ అన్నారు.అసెంబ్లీ సమావేశాలు పది రోజులు పొడిగించాలి. ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, మిషన్ భగీరథపై చర్చ చేపట్టాలి. నల్గొండ జిల్లా అభివృద్ధిపై కూడా ఒకరోజు చర్చ చేపట్టాలి. గతంలో జరిగిన తప్పులు ఎత్తిచూపితే మీకు ఇబ్బందిగా ఉంది. గతంలో చేపట్టిన ప్రాజెక్టులకు మాత్రం డబ్బా కొట్టడం సబబా? భారాస హయాంలో 24 గంటల విద్యుత్ ఇవ్వలేదని తప్పుదోవ పట్టిస్తున్నారు. భారాస పాలనలో సగటున 19.2 గంటల విద్యుత్ ఇచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. కాంగ్రెస్ పాలనలో 24 గంటలు ఇస్తున్నట్లు ప్రకటనలు గుప్పిస్తున్నారు. సభ వాయిదా వేసి నల్గొండ జిల్లాకు వెళ్లి పరిస్థితులు పరిశీలిద్దాం. 24 గంటల విద్యుత్ ఇస్తున్నట్లు చూపెడితే భారాస శాసనసభాపక్షం మొత్తం రాజీనామా చేస్తుంది. రైతుబంధు మీద కాంగ్రెస్ విపరీతమైన దుష్ప్రచారం చేసింది. రైతు బతుకును మార్చిన గేమ్ ఛేంజర్ రైతుబంధు' అని కేటీఆర్ అన్నారు. రైతులకు ఇచ్చే రైతు బంధ పథకంలో వివిధ కారణాలతో ఎగనామం పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు పథకం లబ్ధిదారులకు ఉన్నది ఉన్నట్టు ఇచ్చే ఉద్దేశం ఉంటే రైతుబంధుపై చర్చ ఎందుకు..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ నిలదీశారు. గత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించి రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. మేం ఒక దఫా మాత్రమే చెల్లించామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పడం అభినందనీయమని పేర్కొన్నారు. రైతుబంధు రూ. 21,283 కోట్ల దుర్వినియోగం జరిగిందని మంత్రి తుమ్మల చెప్పారని, 2019-20లో సాగు విస్తీర్ణం 141 లక్షల ఎకరాలని మంత్రే చెప్పారని గుర్తు చేశారు. 2020-21లో సాగు విస్తీర్ణం 204 లక్షల ఎకరాలు అని మీరు ఇచ్చిన నివేదికలో ఉందని, రైతుబంధు ఇవ్వడం వల్లే సాగు విస్తీర్ణం 2 కోట్ల ఎకరాలకు పెరిగిందన్నారు.నాలుగున్నర లక్షల గిరిజన బిడ్డలకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దని కేటీఆర్ స్పష్టం చేశారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాల కింద ఉన్న భూముల్లో ఒక పంట మాత్రమే సాగు చేసే అవకాశం ఉంటుందన్నారు. మేజర్ కాల్వలు ఉ ండకపోవడం వల్ల చాలా కష్టంతో సాగు చేస్తారన్నారు.

# మన ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఎగుమతులకు ప్రాముఖ్యత

**హైదరాబాద్(ప్రజాజ్యోతి):**
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్, SBI కమర్షియల్ క్లయింట్స్ గ్రూప్ (CCG)తో కలిసి 2024 డిసెంబర్ 20న ITC కాకతీయ, బేగంపేట, హైదరాబాద్‌లో అధిక విలువ కలిగిన ఖాతాదారుల కోసం ఎగుమతిదారుల సమావేశాన్ని నిర్వహించింది.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ (రిటైల్-ASF) శ్రీ సురేందర్ రాణా పాల్గొన్నారు; శ్రీ రవి రంజన్, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, గ్లోబల్ మార్కెట్స్ మరియు SBI కార్పొరేట్ ఆఫీస్ నుండి టాప్ ఎగ్జిక్యూటివ్‌లు. హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ రాజేష్ కుమార్ కస్టమర్లు, ప్రముఖులు & ఉన్నతాధికారులకు స్వాగతం పలికారు.
తన స్వాగత ప్రసంగంలో, మన ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఎగుమతుల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు మరియు ఫార్మాస్యూటికల్స్, IT & ITES, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి కీలక రంగాలలో ముఖ్యంగా ఎగుమతి రంగంలో ఆర్థిక వ్యవస్థకు తెలంగాణ రాష్ట్రం యొక్క సహకారాన్ని హైలైట్ చేశారు. ఈ సమావేశం అధిక విలువ కలిగిన కార్పొరేట్‌లు మరియు MSME క్లయింట్‌ల మధ్య సమ్మేళనం మరియు సహకారానికి ఒక ప్రత్యేక వేదికను అందిస్తుంది అని కూడా ఆయన నొక్కిచెప్పారు. తెలంగాణకు చెందిన దాదాపు 120 మంది అధిక విలువైన ఎగుమతిదారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. FIEO, ECGC, STPI వంటి ప్రధాన సంస్థల ఉన్నతాధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈవెంట్ యొక్క ప్రధాన ముఖ్యాంశాలలో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సురేందర్ రాణా, గ్లోబల్ మార్కెట్స్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రవి రంజన్ ప్రసంగం మరియు గ్లోబల్ మార్కెట్స్ బృందం ఫారెక్స్ ఉత్పత్తులపై ప్రదర్శన.శ్రీ సురేందర్ రాణా, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, (రిటైల్-ASF) వినియోగదారులను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రభుత్వం నిర్దేశించిన ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని సాధించడానికి తయారీ రంగం వృద్ధి ఆవశ్యకతను నొక్కి చెప్పారు. భారతదేశం 2030 నాటికి USD 2 ట్రిలియన్ ఎగుమతులు మరియు ఈ ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని సాధించడానికి అన్ని వాటాదారుల నుండి సహకారాన్ని అభ్యర్థించింది. దేశ జిడిపిలో స్థిరమైన వృద్ధికి తయారీ రంగం వృద్ధిలో ఎగుమతిదారులకు పెద్ద పాత్ర ఉందని ఆయన నొక్కి చెప్పారు.ఇంకా, అతను ప్రభుత్వం గురించి ప్రస్తావించాడు. భారతదేశం మౌలిక సదుపాయాలపై భారీ పెట్టుబడులు పెడుతోంది మరియు ఎగుమతుల్లో లక్ష్య వృద్ధిని సాధించడానికి పర్యావరణ వ్యవస్థను సృష్టించే రక్షణ మరియు సెమీకండక్టర్ల వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఎగుమతు



లను పెంచడంపై దృష్టి సారిస్తోంది. భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి మరియు ఎగుమతుల వృద్ధికి కస్టమర్ల నుండి ఏవైనా అభిప్రాయాలు మరియు సూచనలను ఆయన స్వాగతించారు. గ్లోబల్ మార్కెట్స్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రవి రంజన్, ఎగుమతిదారులకు వివిధ బ్యాంకింగ్ పరిష్కారాలను అందించడంలో గ్లోబల్ మార్కెట్స్ పోషిస్తున్న పాత్రను వివరించారు. దేశ ఎగుమతులలో తెలంగాణ రాష్ట్రం అందిస్తున్న పాత్రను ఆయన ప్రశంసించారు మరియు తెలంగాణ రాష్ట్ర వృద్ధి జాతీయ జిడిపి వృద్ధిని మించిపోయిందని హైలైట్ చేశారు.
దీని తర్వాత ఇంటరాక్టివ్ సెషన్ జరిగింది, దీనిలో ఎగుమతిదారులు బ్యాంకుల ఉత్పత్తులు మరియు ప్రక్రియలపై వివిధ వివరణలు కోరుతున్నారు.
ఎగుమతిదారులు అటువంటి సమావేశాన్ని నిర్వహించడంలో మరియు వారి సందేహాలు & ఆందోళనలను పరిష్కరించడంలో బ్యాంకుల ప్రయత్నాలను ప్రశంసించారు.CCGRO జనరల్ మేనేజర్ శ్రీమతి విద్యా రాజా వారి ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది, వారు బ్యాంక్‌కు నిరంతరం మద్దతు ఇస్తున్నందుకు మరియు సహకారం కోసం ఈ ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించినందుకు కస్టమర్‌లు & ప్రముఖులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## మేడ్చల్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

### అధ్యక్షుడుగా గొంగులూరి వేణుగోపాల్ శర్మ ఏకగ్రీవ ఎన్నిక

ఉప్పల్ :డిసెంబర్ 20 (ప్రజాదర్బార్ ప్రతినిధి) మేడ్చల్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. నిర్వాహకులు వీరి ఎన్నికలను ఏకగ్రీవ ఎన్నికలుగా ప్రకటించారు. గతంలో ఇలా ఏకగ్రీవ ఎన్నికలు జరగలేదు. గత ప్యానల్ చూస్తామని చెప్పారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు, ప్యానల్ సభ్యులను ఘనంగా సత్కరించారు. రాబోయే రోజుల్లో







మహాత్మాగాంధీ కమ్యూనిటీ హాల్ ఈస్ట్ కళ్యాణ్ పురిలో ఈ ఎన్నికలు శుక్రవారం జరిగాయి. అధ్యక్షుడుగా గొంగులూరి వేణుగోపాల్ శర్మతో పాటు అతని ప్యానల్ మొత్తం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
గత మూడు సంవత్సరాల క్రితం జరిగిన ఎన్నికలలో వేణుగోపాల్ శర్మ ప్యానల్ విజయం సాధించింది. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల మూడు సంవత్సరాల పదవీ కాలం పూర్తి కావడంతో శుక్రవారం ఎన్నికలు జరిగాయి. అయితే గొంగులూరి వేణుగోపాల్ శర్మ ప్యానల్‌కు వ్యతిరేకంగా ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదు. దాంతో ఎన్నికల చేసిన సేవలకు గుర్తింపుగా మళ్ళీ అదే ప్యానల్‌ను మేడ్చల్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ శర్మ మాట్లాడుతూ తమపై వున్న నమ్మకంతో కెమిస్ట్ అండ్ డగ్గిస్ట్ సోదరులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ సభ్యులందరికీ తమపై వున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని వాగ్దానం చేశారు. మేడ్చల్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులందరికీ ఎల్ల వేళలా అందుబాటులో వుంటామని, వారికి ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా ఎదుర్కోనాల్సిన సమస్యలపై కొద్దిసేపు చర్చించి, సభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ ఎన్నికలలో అధ్యక్షుడుగా గొంగులూరి వేణుగోపాల్ శర్మ ,ప్రధాన కార్యదర్శిగా తిరుమల్ రెడ్డి, నాగరాజు ట్రెజరర్ గా , ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు , టిటిసిడిఏ పరిశీలకులుగా ఆర్గనైజింగ్ సెక్రటరీలు గాలిపెల్లి నరసయ్య , బోడ రవీందర్, ఎన్నికల అధికారిగా పి కిరణ్ కుమార్ వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన ప్యానల్ ను అసోసియేషన్ సభ్యులు సత్కరించారు.

# మళ్లీ జీఎస్టీ బాదుడు..

మొదటిపేజీ తరువాయి..

క్యారమెల్-కోటెడ్ పాప్ కార్న్ పై 18% పన్ను విధించాలని నిర్ణయించారు. ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ తుది వినియోగంతో సంబంధం లేకుండా జీఎస్టీ రేటును మునుపటి 18% నుండి 5% కు తగ్గించారు. ఆటోక్లేవ్డ్ ఏరేటెడ్ కాంక్రీట్ (ఎసిసి) బ్లాక్స్: 50% కంటే ఎక్కువ ఫ్లై యాష్ ఉన్న ఏసీసీ బ్లాకులపై ఇప్పుడు జీఎస్టీ ని 18% నుండి 12 శాతానికి తగ్గించారు. వివిధ వస్తువులపై పన్ను రేట్లను హేతుబద్ధీకరించాలని %+ూవీ% సిఫార్సు చేసింది. హానికరమైన పానీయాలు, పొగాకు ఉత్పత్తులపై పన్ను రేటును 28% నుంచి 35%కి పెంచాలని ప్రతిపాదించింది. అదేవిధంగా దుస్తులపై ప్రతిపాదిత కొత్త రేట్లు ఈ కింది విధంగా ఉండనున్నాయి. రూ. 1,500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ, రూ.1,500 నుండి రూ.10,000 వరకు వస్త్రాలపై 18% జీఎస్టీ, రూ.10,000 కంటే ఎక్కువ విలువైన బట్టలపై 28% జీఎస్టీ, రూ.1,500 పైబడిన షూస్, రూ.25,000 పైబడిన వాచీలపై పన్ను రేటును 18% నుంచి 28%కి పెంచాలని సిఫార్సు చేసింది. నిత్యావసర వస్తువులపై పన్ను భారాన్ని



తగ్గించాలని కూడా జిఓఎం సిఫార్సు చేసింది. ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ (20 లీటర్లు లేదా అంతకంటే ఎక్కువ)పై జీఎస్టీని 18% నుంచి 5%కి తగ్గించాలని ప్రతిపాదించారు. అదనంగా, రూ. 10,000 కంటే తక్కువ ఉన్న సైకిళ్లు, క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీ రేట్లను 12% నుండి 5%కి తగ్గించాలని సిఫార్సు చేసింది. విటమిన్లు, మినరల్స్ యాడ్ చేసిన బలవర్ధకమైన బియ్యం పై పన్ను రేటును 5 శాతానికి తగ్గించారు. తుది వినియోగంతో సంబంధం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. స్విగ్గీ , జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై పన్ను భారం తగ్గించారు, దీనివల్ల ప్రజలకు మరింత తక్కువ ధరలో ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం జీఎస్టీని (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో కూడిన) 5 శాతానికి (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. దీనిపై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది. 55%ష్త్ర +ూ జశీబఅఎఅశ్రీ వీవవ్‌అఅస్త్ర ఱవఎవంఅశీం%: రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ (%చీఱతీఎఱశ్రీఱ రాఱస్త్రుతీఱఎఱఅ%) అధ్యక్షతన, 55వ వస్తు సేవల పన్ను మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. %ూూజ% బ్లాక్‌లు, బలవర్ధకమైన బియ్యం (ఫోర్టిఫైడ్ రైస్), ఫ్లేవర్డ్ పాప్‌కార్న్ వంటివాటిపై మొదట నిర్ణయాలు వెలువడ్డాయి. 50% కంటే ఎక్కువ ఫ్లై యాష్ కంటెంట్ ఉన్న ఆటోక్లేవ్డ్ ఎరేటెడ్ కాంక్రీట్ బ్లాక్‌లపై జీఎస్‌టీని 18 శాతం నుంచి 12 శాతానికి తగ్గించారు. ఎలక్ట్రిక్ వెహికల్స్ సహా పాత ఉపయోగించిన కార్ల విక్రయాలపై జీఎస్‌టీ రేటును 12 శాతం నుంచి 18 శాతానికి పెంచడానికి కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. విటమిన్లు, మినరల్స్ యాడ్ చేసిన బలవర్ధకమైన బియ్యం (%ఖీశీతీ‌ఱటఱవ‌ఱ తీఱఎవ%)పై పన్ను రేటును 5 శాతానికి తగ్గించారు. తుది వినియోగంతో సంబంధం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. రెడీ-టు-ఈట్ పాప్‌కార్న్‌పై పన్నును కూడా %+ూ% కౌన్సిల్ సవరించింది. నాన్‌కీన్‌ల తరహాలో ఉప్పు, మసాలాలు కలిపిన పాప్‌కార్న్‌ను ప్యాకింగ్ %ఆ% లేబుల్ లేకుండా సరఫరా చేస్తే 5 శాతం %+ూ% చెల్లించాలి. అదే ఫుడ్‌ను ప్యాక్ చేసి లేబుల్‌తో సరఫరా చేస్తే 12 శాతం కట్టాలి. పంచదారతో కలిపిన పాప్‌కార్న్, కారామెల్ పాప్‌కార్న్‌లో ఉపయోగించే చక్కెర వల్ల ఈ రకాలను మిఠాయి కిందకు తీసుకువచ్చారు, 18 శాతం విధించారు. స్విగ్గీ జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై పన్ను భారం తగ్గించారు, దీనివల్ల ప్రజలకు మరింత తక్కువ ధరలో ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం %+ూ%ని (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో కూడిన) 5 శాతానికి (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. దీనిపై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది. దేశవ్యాప్తంగా ప్రజలు ఎదురు చూస్తున్న 'బీమాపై పన్ను రేటు తగ్గింపు' అంశాన్ని కౌన్సిల్ మరోమారు వాయిదా వేసింది, ప్రజలను నిరాశకు గురి చేసింది. ఈ అంశంపై మంత్రుల బృందం భేటీలో ఏకాభిప్రాయం లేకపోవడంతో తదుపరి పరిశీలన కోసం బీమా అంశాలపై నిర్ణయాన్ని కౌన్సిల్ పోస్ట్‌పోన్ చేసింది. వాస్తవానికి, టర్మ్ పాలసీలు సహా వయోజనలు తీసుకునే ఆరోగ్య బీమా పాలసీలపై టాక్స్‌ను రద్దు చేసేందుకు మంత్రుల బృందం ఓకే చెప్పింది. సాధారణ ప్రజలు తీసుకునే రూ.5 లక్షల లోపు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలపైనా జీఎస్టీని రద్దు చేయాలని, రూ.5 లక్షలు దాటిన హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలకు ప్రస్తుతం ఉన్న 18 శాతం జీఎస్టీని కొనసాగించాలని నిర్ణయించింది. దీనిపై కౌన్సిల్ మీటింగ్ ప్రారంభంలోనే చర్చ జరిగినప్పటికీ, మరింత లోతైన చర్చ కోసం వాయిదా వేసింది. తి గడియారాలు, పెన్నులు, బూట్లు, దుస్తులు వంటి విలాసవంతమైన వస్తువులపై టాక్స్ పెంపు సహా 148 వస్తువులపై పన్ను రేట్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలు చేశారు. ప్రస్తుతం 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా ఉన్న జీఎస్టీ శ్లాబ్‌లతో పాటు 35 శాతం టాక్స్ స్లాబ్‌ను కూడా ప్రవేశపెట్టడం, హానికర ఉత్పత్తులకు 35 శాతం టాక్స్ స్లాబ్‌ను వర్తింపజేయడంపై చర్చించారు. కూల్‌డ్రింక్స్‌తో పాటు దుస్తులపైనా పన్ను రేట్లలో మార్పులు చేసే ప్రతిపాదన కౌన్సిల్ దగ్గర ఉంది. రూ.1500 వరకు ఉండే రెడీమేడ్ దుస్తులపై 5%, రూ.1500-10,000 విలువైన దుస్తులపై 18%, రూ.10,000 కంటే ఎక్కువ ధర ఉన్న దుస్తులపై 28% జీఎస్‌టీ విధించాలని ప్రతిపాదనపై , గడియారాలు, పెన్నులు, బూట్లు, దుస్తులు వంటి విలాసవంతమైన వస్తువులపై టాక్స్ పెంపు సహా 148 వస్తువులపై పన్ను రేట్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలు చేశారు. ప్రస్తుతం 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా ఉన్న %+ూ% శ్లాబ్‌లతో పాటు 35 శాతం టాక్స్ స్లాబ్‌ను కూడా ప్రవేశపెట్టడం, హానికర ఉత్పత్తులకు 35 శాతం టాక్స్ స్లాబ్‌ను వర్తింపజేయడంపై, కూల్‌డ్రింక్స్‌తో పాటు దుస్తులపైనా పన్ను రేట్లలో మార్పులు చేసే ప్రతిపాదన కౌన్సిల్ దగ్గర ఉంది. రూ.1500 వరకు ఉండే రెడీమేడ్ దుస్తులపై 5%, రూ.1500- 10,000 విలువైన దుస్తులపై 18%, రూ.10,000 కంటే ఎక్కువ ధర ఉన్న దుస్తులపై 28% జీఎస్‌టీ విధించాలని ప్రతిపాదన చేశారు.
కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరితో పాటు పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రులు, కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రుల బృందం మధ్య చర్చల తరువాత మరింత సమీక్ష అవసరమని పేర్కొంటూ బీమా సంబంధిత జిఎస్టి మార్పులకు సంబంధించిన నిర్ణయాలను వాయిదా వేయాలని కౌన్సిల్ నిర్ణయించినట్లు వివిధ మీడియా నివేదికలు తెలిపాయి. దీనిపై మరింత చర్చ జరగాల్సిన అవసరం ఉందని కొందరు సభ్యులు చెప్పారు. మేము జనవరిలో మళ్లీ సమావేశమవుతాము" అని బీమాపై జివోఎంకు నేతృత్వం వహిస్తున్న బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి చెప్పారు. శనివారం జరిగిన 55వ సమావేశంలో జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై పన్ను రేట్లను తగ్గించే నిర్ణయాన్ని జీఎస్టీ కౌన్సిల్ వాయిదా వేసింది.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడి పూజ

**శంషాబాద్ (ప్రజాజ్యోతి):**
అంగరంగ అంగరంగ వైభవంగా శంషాబాద్ అయ్యప్ప దేవాలయంలో శ్రీ మధు సుదన్ గురు స్వామి 18 వ మహా పడి పూజ శ్రీ మహేష్ గురు స్వామి మరియు సన్నిధానం స్వాముల ఆధ్వర్యంలో జరిగింది. దీనికి స్థానిక ప్రజాప్రతినిధి అయ్యప్ప సేవాసమితి అధ్యక్షుడు కాంగ్రెస్ నాయకులు R. గణేష్ గుప్త గురు స్వామి శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్షన్ శూస్మ మహేందర్ రెడ్డి వైస్ చైర్ పర్సన్ B. Gopal Yadav మరియు స్థానిక







కాన్సిలర్ లు గురుస్వాములు హాజరైనారు.వేద మంత్రాల నడుమ శ్రీ మధు గురు స్వామి 18 వ మహా పడి పూజ శంషాబాద్ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగింది మహా పడి పూజకు స్థానిక నాయకులు R. గణేష్ గుప్త గారు మరియు శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సెన్ సుష్మ మహేందర్ రెడ్డి గారు వైస్ చైర్మన్ బండి గోపాల్ గారు పి నాగేష్ యాదవ్ గారు పలువురు నాయకులు మరియు గురు స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలోఈ మహా పడిపూజ జరుపుకున్నారు.

## ఆర్థిక విధ్వంసంతో అభివృద్ధికి పాతర

మొదటిపేజీ తరువాయి..

మార్చారని అన్నారు. ఇప్పటికీ అభివృద్ధిని అడ్డుకుంటూ కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారని, వీరిని ఎలా ఆదర్శంగా తీసుకుని పాలించగలమని ప్రశ్నించారు. అప్పుల కారణంగా వడ్డీలకే సంపాదన సరిపోతోందని లెక్కలతో సహా వివరించారు. గత ఆర్థిక మంత్రి తప్పుడు లెక్కలతో ఆర్‌బిఐని కూడా మోసం చేశారని అన్నారు. అలాగే రైతుబంధు పేరుతో రాళ్లూ రప్పలు, ప్లాట్లు, రోడ్లకు నిధులు ఇచ్చారని అంటూ..ఇప్పుడూ అలాగే చేయాలనడం దుర్మార్గమని అన్నారు. రైతులను ఆదుకునేందుకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవడానికి కారణం.. బీఆర్ఎస్సేనని మండిపడ్డారు. తెలంగాణ అప్పు 7 లక్షల 22 వేల కోట్లు.. వాళ్ళు తెచ్చిన అప్పుకు 11.5 వేలకోట్లు వడ్డీ అని అన్నారు. వడ్డీ తగ్గించండి అని అడుక్కుంటాం.. వేరే దేశాల్లో ఐతే ఉరి తీసేవాళ్ళని ఆరోపించారు. ఢిల్లీకి నేను వెళు ంది.. ఆర్థిక శాఖ న్యాయ నిపుణుల కాళ్ళు పట్టుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. మరోవైపు.. హాస్టల్‌లకు మీరేం చేశారని బీఆర్ఎస్ ను సీఎం ప్రశ్నించారు. హాస్టల్ కట్టలేదు.. అమ్మాయిలకు టాయ్‌లెట్ కట్టలేదన్నారు. నాలుగు గంటల నుండి క్యూ కట్టాల్సిన పరిస్థితి.. పదేళ్ల పాలనలో బాత్‌రూం కూడా కట్టనందుకు క్షమాపణ చెప్పాలని ముఖ్యమంత్రి అన్నారు. అందుకే ఆయన సభకు రావడం లేదు.. వస్తే కడిగేద్దాం అని ఏడాది నుండి చూస్తున్నానని పరోక్షంగా కెసిఆర్ గురించి అన్నారు. మీరెంత.. మీ స్థాయి ఎంత.. నా నిబద్ధతను మీరా ప్రశ్నించేదని తీవ్ర స్థాయిలో సీఎం మండిపడ్డారు. పేపర్ దిద్దలేని మీరు.. టీఎస్పీఎస్సీ పరీక్ష పెట్టలేని మీరు.. నన్నా అడిగేదని దుయ్యబట్టారు. కేసీఆర్ దొంగ లెక్కలు చూపించలేదు.. ఆర్థికమంత్రిగా ఈటల రాజేందర్ కూడా దొంగ లెక్కలు చూపలేదు.. కానీ కేసీఆర్ తరవాత వచ్చిన హరీష్ దొంగ లెక్కలు రాశాడని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పెద్దమనిషి పని ఎట్లా ఉందంటే.. ప్రశ్నపత్రం నువ్వే రెడీ చేసి.. నువ్వే సమాధానం చెప్పి.. నువ్వే ఎక్కువ మార్కులు వేసుకుని ఇదే నా ఘనత అంటున్నాడని విమర్శించారు. అప్పులు ఎక్కడ ఉన్నాయో.. తప్పులు ఎక్కడ ఉన్నాయో చూడనివ్వండని అన్నారు. తమ చేతులు విరగొట్టాలని చూస్తున్నారని, పాలన చేయకుండా, అభివృద్ధి సాగకుండా చేయాలని చూస్తున్నారని బీఆర్ఎస్ పై సీఎం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇక లగచర్ల కేసుపై పరోక్షంగా మాట్లాడుతూ...పరిశ్రమలు రాకుండా అడ్డుపడుతూ అభివృద్ధికి మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. కొడంగల్ ప్రజలకు తాను ఎంత చేసినా తక్కువేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రజలు ఇచ్చిన దీవనతో సీఎం అయ్యానని తెలిపారు. కోట్ల రూపాయలతో లావాదేవీ పెట్టుకుని ఫార్మా పెట్టొచ్చు.. ఏమీ లేని తన ప్రాంతానికి మెడికల్ కాలేజీ పెడితే తప్పా అని అన్నారు. కాలేజీలు తీసుకున్నా తప్పే అంటారు.. కొడంగల్ 3 లక్షల ఎకరాల్లో 1300 ఎకరాలు తీసుకుని పరిశ్రమలు పెడదాం అనుకున్నా, తప్పేనని అంటున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967